# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారం, ఫిబ్రవరి 28, 2012

పదహారవ సమావేశము, సంపుటము I I, నంబరు. 10

ఖరనామ సం. ఫాల్గుణ శు. 6

**TUESDAY, THE 28TH FEBRUARY, 2012**

**SIXTEENTH SESSION, VOLUME I I, NO.10**

**9 PHALGUN, 1933 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ బి. చెంగల్‌రాయుడు<br>శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్శింహులు<br>శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ జి. వెంకటక్రిష్ణ<br>శ్రీ బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర్ రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ ఎమ్. విజయరాజు<br>శ్రీ హెచ్.ఎ. షఫీ<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |

| | | |
|---|---|---|
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## మంగళ వారం, ఫిబ్రవరి 28, 2012

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః

   విషయం : వాయిదా తీర్మానాల తిరస్కరణ.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

3. అర్జీలు.

4. ఎసిబి దాడులపై వ్యవసాయశాఖా మంత్రి ప్రకటన.

5. సాదారణ బడ్జెటుపై చర్చ.

* * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2012, ఫిబ్రవరి 28వ తేది, మంగళ వారం**

**పదహారవ సమావేశపు పదవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

MR. CHAIRMAN: The first adjournment motion notice given by Sri Jalli Wilson garu regarding the need to discuss about All India Labour strike today against the policy of the Government on outsourcing, contract and N.M.R. system and Welfare of workers in the State has been disallowed.

The second adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu garu regarding the need to discuss on the demands of the labour, employees, teachers and other working force in the State to resolve their problems has been disallowed.

The third and the last adjournment motion notice given by Sri M.V.S. Sarma garu & others regarding the need to discuss about one day strike by lakhs of workers and employees being observed today and the State bandh call by eleven left parties has also been disallowed.

MR. CHAIRMAN: I have disallowed all the adjournment motions. Discussion is sot allowed.

(ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ జల్లి విల్సన్, చేరుపల్లి సీతారాములు, ఎం.వి.ఎస్. శర్మ తమ, తమ స్థానాలలో నిలబడి తాము ఇచ్చిన వాయిదా తీర్మానం నోటీసులపై చర్చకు అనుమతించాలని కోరసాగారు)

---interruptions---

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, దేశంలో ఉన్న కార్మికులు, టీచర్లు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు, పబ్లిక్ సెక్టార్‌లో పని చేస్తున్న కార్మికులు , బ్యాంకు ఉద్యోగులందరూ కలిసి దాదాపు 15 కోట్ల మంది తమ విధులను బహిష్కరించి 10 ప్రధానమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి నోటీస్ ఇచ్చినప్పటికీ స్పందించ లేదు. దీనిలో భాగంగానే రాష్ట్రంలో ఉన్న పబ్లిక్ సెక్టార్ కంపెనీలకు ప్రభుత్వ భూములను ఇవ్వడం, సెజ్‌లను ఇవ్వడం జరుగుతుంది. ధరల పెరుగుదలను అరికట్టాలని, ప్రయివేటీకరణను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.10,000లు ఇవ్వాలని, కార్మికుల హక్కులను కాపాడాలని, ఈ.ఎస్.ఐ., పీ.ఎఫ్‌లపై పెట్టిన నిబంధనలను తొలగించడం వంటి 10 డిమాండ్ల మీద సార్వత్రిక సమ్మె చేస్తున్నారు. దీనికి ఆటో కార్మికులు, హమాలీలు కూడా తమ మద్దతును తెలియజేస్తూ వారు తమ విధులను బహిష్కరించారు. ఈ నేపథ్యంలో దీనిపై సభలో చర్చకు అనుమతించాలని కోరుతున్నాను.

శ్రీ జల్లి విల్సన్ ః అధ్యక్షా..

మిస్టర్ ఛైర్మన్ ః విల్సన్ గారూ.. yesterday also, this Motion was raised and I disallowed. రెండు నిమిషాల పాటు మాట్లాడిన తరువాత, the House will go on with the Question Hour.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతున్నది. సమస్యలనైనా పరిష్కరించమనండి లేదా చర్చకైనా అనుమతించమనండి. శాసన మండలిలో కూడా సమ్మె చేద్దాం సార్.

మిస్టర్ ఛైర్మన్ ః రెండు నిమిషాలు మాట్లాడతామంటే మాట్లాడమన్నాను. క్వశ్చన్ అవర్‌కు పోదామంటే, క్వశ్చన్ అవర్ వద్దు, చర్చ కావాలంటారు ఎలా?

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, అవుట్ సోర్సింగ్, కంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలనే ప్రధానమైన డిమాండ్‌తో ఈ రోజు సమ్మె చేస్తున్నారు.

MR. CHAIRMAN: You come under Rule 70, then I will post it tomorrow.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, కార్మిక వ్యతిరేక చర్యలు నశించాలి.

("కార్మిక వ్యతిరేక చర్యలు నశించాలి", "కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని" ప్రతిపక్ష సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర రావు, డా. కె. నాగేశ్వర్ తదితరులు నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

MR. CHAIRMAN : Chandrasekhar garu, I am not allowing.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, దేశంలో అన్ని కార్మిక సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి. INTUC కూడా మద్దతు నిస్తుంది.

MR. CHAIRMAN: (addressing Sri M. Maheedhar Reddy) Minister garu, what is the response from the Government for this General strike?

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ( కందుకూరు ) ః అధ్యక్షా, ఇది దేశ వ్యాప్తంగా జరుగుతున్న సమ్మె అని అందరికీ తెలిసిందే. దీనికి సంబంధించిన సమస్యలేమైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు.

పరిష్కారం లేని సమస్య అంటూ ఏదీ ఉండదు. దయజేసి, జరుగవలసిన బిజినెస్ కార్యక్రమాన్ని నడుపుకోవాలి. తరువాత మనకు ఉన్న అవకాశాన్ని బట్టి చర్చించుకుంటే బాగుంటుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, సమస్యలు పరిష్కారమైతే ఇక సమ్మె ఎందుకు?

మిస్టర్ ఛైర్మన్ ః అందుకే మహీధర్ రెడ్డి గారిని మాట్లాడమన్నాను.

శ్రీ మహ్మద్ జాని ( అసెంబ్లీ ) ః (శ్రీ చేరుపల్లి సీతారాములు గారిని ఉద్దేశించి) సమ్మె గురించి ఛైర్మన్ గారిని అడిగితే ఏమి లాభం? ఛైర్మన్ గారు రూలింగ్ ఇస్తే సమ్మె ఆగుతుందా?

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, మనం కూడా సభను వాయిదా వేసుకొని సమ్మెలో పాల్గొందాం. వాళ్లు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలియచేద్దాం.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ( శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ) ః అధ్యక్షా, ఏవో కొన్ని రాజకీయ కారణాల వల్లనో, అధికారుల సమస్య వల్లనో కాదు ఈ రోజు సమ్మె జరుగుతున్నది. దేశ వ్యాప్తంగా 30 సంవత్సరాల తరువాత జరుగుతున్న సమ్మె ఇది. దీనికి 8 నెలల క్రితమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీస్ ఇచ్చారు. గౌరవ మంత్రివర్యులు సమస్యలు ఏవైనా ఉంటే చర్చించుకుందామంటున్నారు. చర్చలు చేయకనే వారు ఈ సమ్మె చేయవలసి వస్తుంది. **Inaction on part of the Government is the sole cause of All India strike.** ఏమీ చేయకుండా మరల చర్చించుకుందామంటే ప్రభుత్వానికి వాళ్ల బాధల గురించి తెలిసినట్లు లేదు. నెలల తరబడి జీతాలు లేకుండా, ఉద్యోగ భద్రత లేకుండా, ఎటువంటి రక్షణ లేని కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఐఎన్‌టీయూసీ నాయకులు శ్రీ సంజీవ రెడ్డి గారి అధ్యక్షతన దేశ వ్యాప్తంగా ఈ సమ్మె జరుగుతుంది. దీనికి రాజకీయ అడ్డుగోడలు లేవు. కార్మికులందరూ రాజకీయ విభేదాలను అధిగమించి ఐక్యంగా చేస్తున్న సమ్మె కాబట్టి, మిగతా అజెండాను వాయిదా వేసి దీనిమీద చర్చ జరపాలని మేము కోరుతున్నాం. మేము ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఈ రోజు దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుంది. ప్రభుత్వం సమస్యలను పరిష్కారం చేయకపోవడం వల్లనే ఈ సమ్మె జరుగుతుంది. సమస్యలను పరిష్కారం చేస్తే సమ్మె చేయాల్సిన అవసరం లేదు. రాష్ట్రంలో వామపక్షాలు కూడా బంద్‌ను ప్రకటించాయి. మిగతా పార్టీలు మద్దతు తెలియజేశాయి. ఇష్యూ చాలా ప్రధానమైనది కాబట్టి దీనిమీద చర్చించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనిలో ఉన్న ప్రధాన డిమాండ్లు. 1) ధరల పెరుగుదలను నియంత్రించాలి. 2) ప్రజాపంపిణీ వ్యవస్థను సార్వత్రీకరించి పటిష్టంగా అమలు పరచాలి. 3) ప్రభుత్వ పెన్షన్‌ను రక్షించాలి. 4) అందరికీ పెన్షన్ గ్యారంటీ ఇవ్వాలి. 5) కనీస వేతనం పది వేల

రూపాయలుగా నిర్ణయించాలి. 6) ఉద్యోగ భద్రత కల్పించాలి. 7) కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలి. 8) సమ్మె హక్కును చట్టబద్ధం చేయాలి. 9) కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలి. 10) జీవో 177ను రద్దు చేయాలి. 11) అసంఘటిత కార్మికులందరికీ సామాజిక భద్రతను కల్పించాలి. 12) పీ.ఎఫ్‌పై ఇచ్చే వడ్డీ రేటును పెంచాలి. 13) ఆదాయ పన్ను పరిమితిని మూడు లక్షల రూపాయలకు పెంచాలి 14) ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహరణను విరమించుకోవాలి. 15) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించవద్దు. 16) ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. చర్చకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం.

శ్రీ దాడి వీరభద్రరావు ( స్థానికసంస్థలు ) : అధ్యక్షా, సభ్యులు ఇచ్చినటువంటి వాయిదా తీర్మానాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని మేము అభ్యర్థిస్తున్నాం. ఎందుచేతనంటే.. ఈ సమ్మె జాతీయ స్థాయిలో జరుగుతున్నటువంటిదే కాకుండా, రాష్ట్ర స్థాయిలో ఉన్న కార్మికుల, ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. దాదాపు ఐదున్నర లక్షల మంది ఆవుట్‌సోర్స్‌లో పని చేస్తున్న విధానం ఇప్పటికీ కొనసాగుతుంది. అందరికీ కాంట్రాక్ట్ పద్దతి అంటారు, అవుట్ సోర్సింగ్ అంటారు. కొన్ని సంస్థలలో అయితే వారికిష్టమొచ్చినట్లు ప్రభుత్వ అనుమతి లేకుండా శాశ్వత ప్రాతిపదికపై నియామకం చేసుకున్న పరిస్థితి ఉన్నా ఈ ప్రభుత్వం చూచి, చూడనట్లు ఊరుకుంటుంది. డిస్క్రిమినేషన్ ఎక్కువగా ఉంటుంది. దానిని చూస్తూ కూడా మాట్లాడరు. దాని మీద చర్యలు తీసుకోరు. కాని, మిగిలినటువంటి వారు సిస్టమాటిక్‌గా అనుమతులు లేవని క్యాజువల్ సిస్టంపై నియామకం చేసుకుంటే, వారిని రెగ్యులరైజ్ చేయరు. 15, 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారిని కూడా రెగ్యులరైజ్ చేయడం లేదు. మరొకప్రక్క ఉద్యోగాల కల్పన చేస్తామంటున్నారు. ఉన్న ఉద్యోగులకేమో భద్రత లేకుండా పోయింది. అవుట్‌సోర్సింగ్‌లో చేస్తున్న ఉద్యోగులను ఏమి చేయబోతున్నారు? నిన్ననే ముఖ్యమంత్రి గారు సభలో మాట్లాడుతూ, దీనిని తప్పనిసరిగా పరిశీలన చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఉన్న ఉద్యోగులను తొలగించకుండా చూస్తామని చెప్పడం జరిగింది. తొలగించకపోవడం కాదు కావలసింది.. ఇప్పటికే పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఉంది. తక్కువ వేతనాలకు ఎన్నాళ్లు బ్రతుకుతారు. లెక్చరర్ల దగ్గర నుండి అందరూ కూడా గాలిలో ఉన్నటువంటి పరిస్థితి ఈరోజు ఉంది. ఎవరు ఎన్నాళ్లు ఉద్యోగం చేస్తారో తెలియదు. ఎప్పుడు ఉద్యోగం ఊడిపోతుందో తెలియదు. అటువంటి పరిస్థితులలో వాళ్లు ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఏదో ఒక హామీని ఇవ్వాల్సిన అవసరం ఉంది. జాతీయస్థాయి సమస్యలను పరిగణనలోకి తీసుకోకుండా, ఇది రాష్ట్ర స్థాయిలో ఉన్నటువంటి సమస్య కాబట్టి దీనిని పరిశీలనలోకి తీసుకోవడానికి సభను వాయిదా వేసి దీని మీద చర్చ జరిపించాల్సిందిగా ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః అధ్యక్షా,..

MR. CHAIRMAN: Lakshman Rao garu, you have not given any notice. I have not received any notice from you. There is no motion from you. Out of the way, you want to go, how can you do it? Atleast, if you would have given the notice, I would have allow you. మీరు నోటీస్ ఇచ్చి ఉంటే మీకు మాట్లాడటానికి రైట్ ఉండేది.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః అధ్యక్షా, ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి. మీరు ఎప్పుడు కూర్చోమంటే అప్పుడే కూర్చుంటాను.

మిస్టర్ ఛైర్మన్ ః ఇప్పుడే కూర్చో.

(సభలో నవ్వులు)

శ్రీ నారదాసు లక్ష్మణరావు ( మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ) ః అధ్యక్షా, ఇన్ని రోజుల నుండి ఈ ప్రభుత్వానికి తెలంగాణ వ్యతిరేకత ఉందని, తెలంగాణ ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదనుకున్నాం కాని, ఈ రోజు పరిస్థితి చూస్తుంటే.. ఈ ప్రభుత్వానికి ఏ ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని అర్థమవుతుంది. ఈరోజు దేశ వ్యాప్తంగా ఉద్యోగులు, కార్మికులు సమ్మె చేస్తున్నారు. వాళ్లు కోరుతున్న కోర్కెలు గొంతెమ్మ కోర్కెలు ఏమీ కావు. బంజారాహిల్స్‌లో భవంతులను కట్టించమని కోరడం లేదు. తాజమహల్ నిర్మాణం చేయించి ఇవ్వమని కోరడం లేదు. బ్రతకడానికి అవసరమైన కనీస కోర్కెలు తీర్చమని కోరుతున్నారు. ఈ ప్రభుత్వం రాజీవ్ యువకిరణాల ద్వారా 1.10 లక్షల ఉద్యోగాలను ఇస్తామని చెబుతోంది. కాని, ఉన్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయమంటే, వారికి ఉద్యోగ భద్రత కల్పించడం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కారించాలని మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, ఇది దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె కాబట్టి అజెండాను వాయిదా వేసి ఈ అంశాన్ని చర్చకు పెట్టాలని రూలింగ్ ఇవ్వండి.

శ్రీ బి. మోహన్ రెడ్డి ( మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ) ః అధ్యక్షా, దేశ వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు సమ్మె చేస్తున్నారు. ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా ఒకరోజు సమ్మె చేయడానికి నిర్ణయించారు. రాష్ట్ర,, కేంద్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె నోటీసులను ఇవ్వడం జరుగుతోంది. అందులోని భాగంగానే, ఈ రోజు సమ్మె చేయడం జరుగుతోంది. రాష్ట్రంలో ఉపాధ్యాయుల అప్రెంటీస్ విధానం, కాంట్రాక్ట్ విధానం, కాంట్రాక్ట్ లెక్చరర్ల విధానం రద్దు చేసి వారికి పూర్తి వేతనం ఇవ్వవలసిన అవసరం ఉంది. జీ.పీ.ఎఫ్ ఖాతాలో ఉద్యోగస్థులు

దాచుకున్న డబ్బుపై గతంలో 9 శాతం నుండి 12 శాతం వరకు వడ్డీ ఇచ్చే వారు. ఇప్పుడు వడ్డీ రేటును తగ్గిస్తున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులందరూ తాము ఆదా చేసుకున్న డబ్బుకు కూడా వడ్డీ తగ్గిపోతుందని బాధ పడుతున్నారు. సమస్యలు అనేకంగా ఉన్నాయి కాబట్టి దేశ వ్యాప్తంగా సమ్మె జరుగుతున్న ఈ సందర్భంలో, ఈ సమస్యలపైన సభలో చర్చ జరిగితే బాగుంటుందని నా భావన. వాళ్లందరితో నేను ఏకీభవిస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, దీనిపైన చర్చ జరగాలి.

మిస్టర్ ఛైర్మన్ ః (శ్రీ చేరుపల్లి సీతారాములును ఉద్దేశించి) మంత్రి గారు కూడా చెప్పారు. చర్చకు సిద్దంగా ఉన్నామని మంత్రి గారు కూడా చెప్పారు. You come under Rule 70. I will admit. The Minister said that they are ready for discussions also. You come with motion under Rule 70, so that I can allocate the time. The Government is ready to discuss. I will post it tomorrow itself.

శ్రీ దాడి వీరభద్రరావు ః మంత్రి గారు రెడీగా ఉన్నారు కాబట్టి సభను వాయిదా వేసి చర్చ జరిపించండి.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, రూలుకు భిన్నంగా రాలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ఇది రాష్ట్ర స్థాయిలో జరుగుతున్నటువంటి ప్రధానమైన అంశం. మెజార్టీ ప్రజలకు సంబంధించిన అంశం. ప్రభుత్వం కూడా ఒక పాలసీని తీసుకురావడానికి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. కాబట్టి చర్చను ప్రారంభించాలనీ, దీనిపై తగినటువంటి పరిష్కారం చూపించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ప్రభుత్వం కూడా సిద్దంగా ఉంది కాబట్టి ప్రశ్నోత్తరాల సమయాన్ని వాయిదా వేసి దీనిని చర్చకు చేపట్టాలని కోరుతున్నాం.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి ( నామినేటెడ్ ) ః అధ్యక్షా, ప్రతిరోజూ క్వశ్చన్ అవర్‌ను వాయిదా వేయడం ఏమిటండి? క్వశ్చన్ అవర్ అయిన తరువాత చర్చకు పెట్టండి.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, ఐఎన్‌టీయూసీ చేస్తున్న సమ్మెను ప్రభుత్వం వ్యతిరేకిస్తుందా?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, సమ్మె గురించి 8 నెలల క్రితమే నోటీస్ ఇవ్వడం జరిగింది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఆందోళనను, వారు చేస్తున్న సమ్మెను గౌరవించాల్సిన బాధ్యతను గౌరవ సభ స్వీకరించి, దీని మీద చర్చ చేపట్టి పరిష్కారం చేసే దానికి మన యొక్క సంఘీభావాన్ని తెలియపర్చాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

(సమ్మెపై చర్చ జరపాలని కోరుతూ గౌరవ సభ్యులు సర్వశ్రీ ఎం.వి.ఎస్. శర్మ, డా. కె. నాగేశ్వర్, పి.జె. చంద్రశేఖర రావు, చేరుపల్లి సీతారాములు నినాదాలు చేయసాగారు)

---interruptions---

MR. CHAIRMAN: The House is adjourned for 10 Minutes

(The House then adjourned at 10.19 a.m. for 10 Minutes)

10.20am

(THE HOUSE REASSEMBLED AT 10.34 A.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Now, Question No.1. Naradasu Laxman Rao Garu. Please, put your question.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః (మైక్ లేదు) అధ్యక్షా, ఈ రాష్ట్రంలో బంద్ ప్రకటించారు. దానిపై చర్చకు అనుమతించండి.

MR. CHAIRMAN: Seetha Ramulu Garu, I am not giving mike. Please, take your seat or else I will postpone the entire agenda. You come with a Notice under Rule 70, I will admit. You are hijacking….

శ్రీ జల్లి విల్సన్ ః సభలో దీనిపై చర్చించనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ పార్టీ సభ్యులు శ్రీ జల్లి విల్సన్ సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ చేరుపల్లి సీతారాములు ః మాట్లాడడానికి అవకాశమివ్వండి సార్. మైక్ ఇవ్వండి. ఈ ప్రభుత్వం ఇంతపెద్ద విషయమై చర్చిండానికి ముందుకు రానందుకు మా అసమ్మతిని వ్యక్తం చేస్తూ సభనుండి వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ (ఎమ్)పార్టీ సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు సభనుండి వాకౌట్ చేశారు.)

# నిజాం షుగర్స్‌పై సభా సంఘం నివేదిక

ప్రశ్న నెం. 6001 (71)

శ్రీ నారదాసు లక్ష్మణరావు,

ఎమ్ఎల్‌సి

గౌరవ ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములను తెలిపెదరా:

అ) నిజాం షుగర్స్‌పై వేసిన సభా సంఘం ఇచ్చిన నివేదికపై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి:

ఆ) ఆ సంఘం చేసిన సిఫారసులను ఎప్పటిలోగా అమలు చేస్తారు?

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారి తరపున (భారీ పరిశ్రమల శాఖామాత్యులు) ః డా. జె.గీతారెడ్డి

అ) ప్రభుత్వం సభా సంఘం నివేదికను, గౌరవ అడ్వకేటు జనరలు ఇచ్చిన సలహాను పరిశీలించి, నిజాం షుగర్స్ లిమిటెడు, డెల్టా పేపర్ మిల్లుల మధ్య జాయింట్ వెంచర్ ఒప్పందపు నిబంధనలు, షరతుల విషయంలో తిరిగి సంప్రదింపులు జరపడానికి 15-7-2008 తేదీగల ప్రభుత్వ రంగ సంస్థలు (1) శాఖ జి.ఓ.ఎంఎస్. నెం .3 ద్వారా ఒక అధికారుల కమిటీని నియమించింది.

ఆ)ఈ విషయాన్ని కమిటీ పరిశీలిస్తున్నది. తిరిగి సంప్రదింపులు జరిపే ప్రక్రియ చురుకుగా జరుగుతున్నది.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః అధ్యక్షా, అకౌంటెంట్ జనరల్‌గారు ఈ నిజాం షుగర్స్ ఒప్పందం షరతుల ప్రకారం జరగలేదని, మెషినరీకి తక్కువ వాల్యుయేషన్ నిర్ణయించి, డెల్టా పేపర్ మిల్స్‌కు ఇచ్చారని, ఈ ఒప్పందంలో అవకతవకలు ఉన్నాయనీ, టెండరు సిస్టమ్ సరిగ్గా అనుసరించలేదని, మెషినరీ వాల్యూ తగ్గించిందని అభిప్రాయపడ్డారు. అంతేకాక, డెల్టా పేపర్ మిల్స్ వారికి మితిమీరిన ఫేవరిజమ్ చూపించినట్లు కూడా వారు అభిప్రాయపడ్డారు. వాయిదాల ప్రకారం చెల్లించవలసినటువంటి సొమ్మును డెల్టా పేపర్‌మిల్స్‌వారు చెల్లించడంలేదు. రెండు సంవత్సరాలనుండి వడ్డీ కూడా ఇవ్వనందున ఇప్పటివరకూ రూ.4కోట్లు డీఫాల్ట్ అయింది. దీనిని ప్రభుత్వ వాటాగా మార్చాలి. ఇప్పటికే 51 శాతం

ప్రైవేటు 49శాతం ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా ఉన్నది. దీని మీద ప్రభుత్వం సమాధానం చెప్పాలని మీ ద్వారా అడుగుతున్నాను.

డా. జె. గీతారెడ్డి ( జహీరాబాద్ ) ః ఏ.జి.వారు చెప్పారని కొన్ని విషయాలు కోట్ చేశారు. అడ్వకేటు జనరల్‌గారు అన్ని విషయాలను కూలంకషంగా పరిశీలించారు. I have the opinion of Advocate General, he stated that on consideration of the entire material which are placed before him. I am of the opinion that it is open to the Government to analyze the transaction through legislation, paying reasonable compensation to takeover NDSF. However, in view of the past experience, when NSL had become practically a sick Government Company with severe adverse consequences, it would be advisable to renegotiate the terms of the Joint Venture and agree upon the terms which are fair and mutually advantageous to both of the Parties in the long run. Reserving the option to enact suitable legislature for taking NDSF as a last resort అంటే ఇద్దరినీ కలిసి రీనెగోషియేట్ చేయమని వారు చెప్పడం జరిగింది. That is the main gist what you have said. ఎందుకంటే అల్రెడీ ఒక సిక్ యూనిట్‌ని మనం ప్రైవేటైజ్ చేస్తున్నప్పుడు మళ్లీ దానిని తీసుకోవాలంటే లెజిస్లేషన్ చేయవలసి వస్తుంది. It’s a very major laborious process, not only that there is another opinion of Additional Solicitor General of India. ఇవన్నీ ఆలోచించిన తరువాతనే 2008 లో అధికారులతో ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ ఇప్పటికి దాదాపు 9 సార్లు సమావేశమవడం జరిగింది. రిపోర్టులో ఉన్నటువంటి సూచనలను వారు అధ్యయనం చేస్తున్నారు. ఈ రోజు మధ్యాహ్నం కూడా ఆ కమిటీ సమావేశం ఉన్నది.

ఉ. 10.40

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారూ, ఈ ఇష్యూ వచ్చి మూడు సంవత్సరాలు పైననే అయింది.

DR J. GEETHA REDDY: Sir, we have met nine times, they have to come to some agreement. ముఖ్యంగా ఈ విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి నష్టం కాకుండా చూసుకోవాలనే పద్ధతిలో ఇది నడుస్తూ ఉంది. సభ్యులు ఈ విషయంలో ఏమైనా సూచనలు చేస్తే మేము తప్పకుండా కన్సిడర్ చేస్తాము.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి ( అసెంబ్లీ ) : అధ్యక్షా, ఈ విషయంలో నిర్ణయం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జరిగింది. కాంగ్రెసు పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ విషయం మీద వీరోచిత పోరాటం చేసి దానిని అడ్డుకుని కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక సభా సంఘాన్ని నియమించింది. ఆ సభా సంఘం యిచ్చిన రిపోర్టు వచ్చి కూడా నాలుగు సంవత్సరాలు దాటిపోయింది. 2008 వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ అధికారల సంఘం వాళ్లతోటి సంప్రదింపులు జరుపుతున్నారని చెబుతున్నారు. ఈ విషయంలో నాలుగు సంవత్సరాల సమయం

తీసుకుంటారా సర్? ఈ రోజు ఏదో మీటింగ్ నిర్వహిస్తునారని మంత్రిగారు చెబుతున్నారు. కాబట్టి, ఈ మీటింగ్‌లోనే పూర్తిగా నిర్ణయం తీసుకుని వెంటనే దానిని తిరిగి టేకోవర్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికుందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి. రాజేశ్వర్రావు గారు ( నామినేటెడ్ ) : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు శ్రీ చంద్రబాబు నాయుడుగారు ఒక రకంగా గవర్నమెంటు ఎంప్లాయిమెంటు యివ్వాలనే ఆలోచనలో ఉన్నప్పుడు, కొన్ని వేల ఎకరాల స్థలాన్ని మామూలు రేటుకు ఇవ్వడం జరిగింది. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక సభా సంఘాన్ని నియమించడం జరిగింది. దానిని వెంటనే విత్‌డ్రా చేసుకుని తిరిగి దానిని ప్రభుత్వం టేకప్ చేస్తే అటు రైతులు ఇటు పరిశ్రమల రంగంలోని శ్రామికులు కూడా బాగుపడుతారనే ఉద్దే శ్యంతో తిరిగి ప్రభుత్వం టేకోవర్ చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీని తీసివేయడం వల్ల నిజామాబాదు జిల్లాలో గాయత్రీ సుగర్ ఫ్యాక్టరీ వచ్చి ఫుల్‌గా నడుస్తుంది. గవర్నమెంటు ఆధ్వర్యంలో ఉన్న సుగర్ ఫాక్టరీని తీసివేసి, ప్రయివేటు ఫాక్టరీలను ప్రోత్సహిస్తే రైతులకు చాలా నష్టం జరుగుతూ ఉంది. తిరిగి నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తే రైతులకు లాభసాటిగా ఉంటుంది. అసలే వ్యవసాయంలో రైతులు నష్టపోతున్నారు. ఇంతకు ముందు ఈ షుగర్ ఫ్యాక్టరీ చాలా బ్రహ్మాండంగా నడుస్తూ ఉండేది. ఈ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభిస్తున్నామని రైతులకు ముందుగానే తెలియచేస్తే రైతులు చెరుకు ఉత్పత్తికోసం తగిన చర్యలు తీసుకుంటారు. త్వరగా నిజాం షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

جناب سید امین الحسن جعفری (Sri Syed Aminul Hasan Jafri): صاحب! نظام کے دور حکومت میں یہ نظام شوگر فیکٹری 1942ء میں قائم کی گئی تھی۔ اپنے قیام کے بعد وہ ٹھیک طور پر چل رہی تھی۔ اس کو جان بوجھ کر sick کیا گیا، اور اس کے بعد میں تلگو دیشم کے دور حکومت میں اس کو privatize کیا گیا۔ 2004ء الیکشن سے پہلے کانگریس نے وعدہ کیا تھا کہ اس کو take over کر کے واپس لیا جائے گا۔ اس کے بعد ہاؤز کمیٹی کی سفارش یہی تھی کہ اس فیکٹری کو take over کیا جائے، اور اس کے تحت جو 15,000 ایکر زمین جو کمپنی کو دی گئی تھی، اس زمین کو بھی واپس لیا جانا چاہئے تھا۔ اس نظام کے دور کی اچھی کمپنی کو sick کر کے اس کو privatize کیا گیا تھا، ہاؤز کمیٹی نے واضح طور پر اس کے خلاف سفارش کی۔ اس کے باوجود یہ کانگریس گورنمٹ خود اس کو واپس نہیں لینا چاہ رہی ہے۔ اس کی کیا وجوہات ہیں، یہ آپ کو بتانا چاہئے۔

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కొన్ని పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌ను డిస్పోజ్ చేసేటటువంటి విధానంలో భాగంగా, టెండర్లు పిలిచి దీనిని అమ్మి వేయడం జరిగింది. దీనిని తిరిగి తీసుకోడానికి ప్రభుత్వం నిర్ణయించి, ప్రొసీజర్ ప్రకారం, చట్ట ప్రకారం తీసుకోవాలనుకుంటే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అయితే ఒక విషయం సర్, తెలుగుదేశం ప్రభుత్వంలో ఆరోజు సేల్‌ను చేసిన తరువాత ప్రభుత్వం మారిపోయింది. కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తరువాత 24.5.2004 వ తేదీన సేల్ డీడ్, రిజిస్ట్రేషన్ జరిగింది. సేల్ డీడ్, రిజిస్ట్రేషన్ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరగలేదు. తరువాత దీనిపై నాలుగు రిట్ పిటిషన్స్ హైకోర్టులో వేయడం జరిగింది. నాలుగు రిట్ పిటిషన్స్‌లోనూ కూడా 2005 వ సంవత్సరంలో కాంగ్రెసు ప్రభుత్వం గవర్నమెంటు తరపున కౌంటరు దాఖలు చేసింది. ప్రభుత్వం తరపున దాఖలు చేసిన ఈ కౌంటరులో జరిగిన సేల్ అంతా సక్రమంగా జరిగింది, మంచి ధర కూడా వచ్చింది, ఇందులో ఎటువంటి అవకతవకలు జరుగలేదని సర్టిఫై చేసి ప్రభుత్వం తరపున ఒక కౌంటరు కుడా హైకోర్టులో ఫైల్ చేయడం జరిగింది. ఆ నాలుగు రిట్ పిటిషన్స్ డిస్మిస్ చేయడం జరిగింది. ఇన్ని జరిగిన తరువాత కూడా హౌస్ కమిటీ రావడం జరిగింది. హౌస్ కమిటీ వాళ్లు ఏదో రికమెండేషన్ చేయడం జరిగింది. గతంలో శ్రీ వై.యస్. రాజశేఖరరెడ్డిగారికి కూడా ఈ విషయంలో ఆయన హౌస్‌లో ఉన్నప్పుడు నేను ప్రత్యక్షంగానే ఆయనకు చెప్పడం జరిగింది. మీ ప్రభుత్వం వచ్చిందికదా, మా ప్రభుత్వంలో ఈ విషయంలో ఏవైనా అక్రమాలు జరిగాయని, రాష్ట్రానికి ఏదైనా నష్టం జరిగిందనుకుంటే టేకిట్ ఓవర్, మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మీరెందుకు వెనుకంజ వేస్తున్నారు? అని ఈ రోజు కూడా ప్రభుత్వాన్ని నేను అదే డిమాండు చేస్తున్నాను.

శ్రీ ఎం.రంగారెడ్డి ( అసెంబ్లీ ): అధ్యక్షా, గీతారెడ్డిగారు జహీరాబాదుకు చెందిన ఎమ్.ఎల్.ఏ. శ్రీ బాగారెడ్డి గారు నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించే ముప్పై, నలభై సంవత్సరాల పాటు మాట్లాడుతూ ఉండేవారు. గతంలో తెలుగు దేశం ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సెక్టార్లను సిక్ చేసింది. ఆ రోజు నిజాం షుగర్ ఫ్యాక్టరీని అమ్మి నిరుద్యోగం పెంచడం జరిగింది. నేను మంచి ఉద్దేశ్యంతోనే చెబుతున్నాను. తిరిగి షుగర్ ఫ్యాక్టరీని తీసుకుంటే ఫర్వాలేదని ఇంతకు ముందే లీడర్ ఆఫ్ అపోజిషన్ చెప్పారు. ఈనాడు పరిశ్రమల మంత్రిగా గీతారెడ్డిగారు ఉన్నారు కాబట్టి ఇప్పటికైనా నిజాం ఫాక్టరీని తిరిగి ప్రభుత్వం తీసుకుని, పబ్లిక్ సెక్టార్‌ను తప్పకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికుందని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ కె. ఆర్. ఆమోస్ ( అసెంబ్లీ ) : అధ్యక్షా, కామారెడ్డిలో ఒక డిస్టిలరీ కూడా ఉండేది. ఆ డిస్టిలరీ లాభాలలో నడుస్తూ ఉండేది. సిక్ యూనిట్ అనే పాయింట్‌లో దానిని కూడా మూసివేయడం జరిగింది. ఆ కాలంలో చాలా అవకతవకలు జరిగినాయి. దాని తరువాత ఒక హౌజ్ కమిటీని వేశారు. హౌజ్ కమిటీ

నిర్ణయాలకు అనుగుణంగా తెలంగాణ జిల్లాల్లోని ఉన్న ఈ డిస్టిలరీని కూడా రివైవ్ చేయడానికి ఇప్పటికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా లేదా అనేది మాకు అస్యూరెన్సు కావాలి.

శ్రీ అరికెల నర్సారెడ్డి ( స్థానికసంస్థలు ) : అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం ఆ ఫ్యాక్టరీని అమ్ముదామని అనుకున్నప్పుడు కాంగ్రెసు పార్టీ వారు అధికారంలోకి వచ్చారు. రిజిస్ట్రేషన్ చేసింది కూడా కాంగ్రెసు ప్రభుత్వమే. ఎందుకు రిజిస్ట్రేషను చేశారు? సభా సంఘం వేసిన తర్వాత గత ఎనిమిది సంవత్సరాలనుంచి ఎందుకు నిర్ణయం తీసుకోలేదు? పాడిన పాటే ఎనిమిది సంవత్సరాలనుంచి పాడుతున్నారు.

ఉ10.50

శ్రీమతి జె.గీతారెడ్డి ః సార్, సభ్యులు లక్ష్మణరావుగారితో సహా సర్వశ్రీ యాదవరెడ్డిగారు, రాజేశ్వరరావుగారు, మోహన్ రెడ్డిగారు, యం.ఐ.యం నుండి రజ్వీ గారు, దాడి వీరభద్రరావుగారు, రంగారెడ్డిగారు, శ్రీ ఆమోస్‌గారు అందరూ కూడా ఒకేమాట 'టేక్ ఇట్ బ్యాక్' అన్నారు. ఎలాగైతే హౌజ్ కమిటీ సజెషన్స్, రికమండేషన్స్ ఉన్నాయో అదే విధంగా టేకిట్ బ్యాక్ అన్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ఇందులో అక్రమాలు ఉన్నాయని మీ ప్రభుత్వం భావిస్తే మీరు టేక్ బ్యాక్ చేసుకోండి మాకేమీ అభ్యంతరం లేదని అంటున్నాము. మేము ఏమీ డిమాండ్ చేయడం లేదు. అలా భావిస్తే తీసుకోమని అంటున్నాము.

(అంతరాయం)

శ్రీమతి జె.గీతారెడ్డి ః మమూజీపల్లి డిస్టిలరీ గురించి కూడా ఆమోస్ గారు అడిగారు. దానికి టెండర్స్ వచ్చినా కూడా వాళ్ళు బ్యాక్ ఆఫ్ అయిపోయారు. Distillery is almost nearing to the closing stage. ఇక్కడ కొంతమంది సభ్యులు చెప్పినట్లుగా 2001 నుండి 2003 వరకు చాలా వరకు కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌ను ప్రైవేటేజేషన్ చేయడం జరిగింది. ఒక మూడు అవుట్ రైట్స్ సేల్‌లో వెళ్ళిపోయాయి. ఒక ఫైవ్ యూనిట్స్‌లో 3 డిస్టిలరీలు, 3 షుగర్ ఫ్యాక్టరీలు గురించి వచ్చింది. ఎన్.ఎస్.ఎల్ తరపున ఫస్ట్ బిడ్ కాల్ చేసినపుడు దానికి ఎలాంటి రెస్పాన్స్ రాలేదు. బిడ్ టైమ్ అయిపోయిన తర్వాత గోల్డ్‌స్టోన్ అనే కంపెనీ మేము 5 యూనిట్స్‌ను తీసుకుంటామని చెప్పి వాళ్ళకై వాళ్ళు ఒక ఆఫర్ తీసుకువచ్చారు. బిడ్ పిలవకుండా వచ్చిన దానిని అన్ సాలిసిటెడ్ బిడ్ అంటాము. ఒక అన్ ప్రిపేర్డ్, అన్ సాలిసిటెడ్ బిడ్‌కు మనం ఇవ్వలేమని అప్పటి ప్రభుత్వం ఆలోచించింది కాబట్టి దానిని ఒక బెంచ్ మార్క్‌గా తీసుకుంటూ మనం మళ్ళీ బిడ్స్ కాల్‌ఫర్ చేసినపుడు డెల్టా పేపర్ మిల్స్ వారు వెరీ హై బిడ్ వేశారు కాబట్టి వారికివ్వాల్సి వచ్చింది. గోల్డ్ స్టోన్ వారు కోర్టుకు వెళ్ళినా అది నిలవలేదు. Though,

the Gold Stone Company approached the Hon’ble Court, the Hon’ble Court issued favorable orders in favour of Delta Papers Mills, because it has acquired high bid and also there were certain deviations వాళ్ళ ఒప్పందంలో 2002 మంది ఉద్యోగులు రివర్ట్ అయినపుడు, మొత్తం 835 ఉద్యోగులను తీసుకోవాల్సి ఉన్నా 402 మందిని మాత్రమే తీసుకున్నారు. మిగిలిన వాళ్ళకు ప్రభుత్వం వి.ఆర్.ఎస్ ఇచ్చింది. ఆ వి.ఆర్. ఎస్ కూడా ఇప్పుడు రీ యంబర్స్ చేయండి అని అంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్ ః జాయింట్ వెంచర్ కింద డిసైడ్ చేశారన్నారు. ఆ చర్య త్వరగా కావాలి కదా. డిలే అవుతోంది.

శ్రీమతి జె.గీతారెడ్డి ః సార్. జాయింట్ వెంచర్ 49 శాతం, 51 శాతంగా నడిచింది.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి ః ఓపన్ టెండర్ పిలవలేదు. స్విస్ ఛాలెంజ్ పద్ధతిలో పిలిచారు. ఆ నిర్ణయం ఎందుకు తీసుకున్నారని మంత్రిగారిని అడుగుతున్నాము.

శ్రీమతి జె.గీతారెడ్డి ః గోల్డ్ స్టోన్‌ను బెంచ్‌మార్క్‌గా తీసుకుంటూ స్విస్ ఛాలెంజ్‌గా అప్పుడు వెళ్ళింది. This was happened in the year 2000. 2002 లో జరిగిపోయింది.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి ః దానిని మీరు మార్చవచ్చు కదా. ఓపెన్ టెండర్‌ను ఎందుకు పిలవలేదు.

DR J. GEETHA REDDY: By the time we came, it was existing and the process was already taken place. As per the directions of Hon’ble Court, డెల్టా పేపర్‌మిల్స్‌కు ఇవ్వడంలో తప్పేమీ లేదని కోర్టే తీర్పు ఇచ్చింది. 2004 సంవత్సరంలో మనం వచ్చిన తర్వాత హౌజ్ కమిటీ వేశాము. We came into power in May, 2004 and in August, 2004, this question was raised in the Legislative Assembly and then we have accepted for House Committee when Dr. Y.S. Rajasekhar Reddy was the Chief Minister and when I was the Minister for Sugar Industries. ఆగష్టు నుండి 2006 ఆగష్టు వరకు రెండు సంవత్సరాలు హౌజ్ కమిటీ ఉంది. ఆ తర్వాత కొంతమంది ఉద్యోగులు కోర్టుకి వెళ్ళారు then we have asked the opinion of the Advocate General and Additional Solicitor General. ఇవన్నీ జరుగుతున్న ప్రక్రియలో 2008లో ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో జరిగిన మీటింగ్‌లో, వీటన్నింటినీ స్టడీ చేయడం కొరకు ఒక అఫీషియల్స్ కమిటీ వేయాలని నిర్ణయించి కమిటీ వేశారు. The process is still going on and today there is another meeting. మీరందరూ కూడా ఈరోజు అనుకోకుండా

కలవడం, ఈ రోజే ఆ మీటింగ్ ఉండడం కో ఇన్సిడెంటల్‌గా జరిగింది. మీరు తెలియజేసిన సూచనలన్నీ కూడా ఆ మీటింగ్‌లో పెడ్తాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః ఈ ప్రక్రియ ఎప్పటివరకు అవుతుంది?

శ్రీమతి జె.గీతారెడ్డి ః ఈరోజు మీటింగ్ ఉంది కదండీ. ఒక కమిటీ స్టడీ చేసేటపుడు అవుట్‌కం ఏమి ఉంటుందో చూసుకోవాలి.

శ్రీ దాడి వీరభద్రరావు ః హైకోర్టు నిర్ణయం మీద ప్రభుత్వం వారు సుప్రీంకోర్టుకి అప్పీల్‌కు వెళ్ళారా?

శ్రీమతి జె.గీతారెడ్డి ః నాకున్న ఇన్‌ఫర్మేషన్ ప్రకారం వెళ్ళలేదు సార్.

శ్రీ ఎ.నర్సారెడ్డి ః సారంగపూర్ కో- ఆపరేటివ్ షుగర్ ఇండస్ట్రీ రాబోయే సంవత్సరం నడిపిస్తామని నిర్ణయం తీసుకున్నారు. నడిపిస్తారా?

మిస్టర్ ఛైర్మన్ ః నెక్స్ట్ క్వశ్చన్.

## నెల్లూరు జిల్లాలో ఎ.పి.ఐ.ఐ.సి.చే భూ సేకరణ

**ప్రశ్న నెం.5980 (72)**

శ్రీ కె. ఆర్. ఆమోస్, ఎం. ఎల్.సి.,

గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2006-07 సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయటానికి మోనకూరు, ముబట్ట, చింతవరం, కృష్ణపట్నం రైతుల నుండి ఎపిఐఐసి 40,000 ఎకరాల విస్తీర్ణం గల భూమిని సేకరించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఇప్పటి వరకు ఎన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసారు, వీటిలో ఎంతమంది స్థానిక ప్రజలకు, భూమిని కోల్పోయిన ఆయా వ్యక్తులకు ఉపాధిని కల్పించారు?

**సమాధానం**

**గౌరవనీయులుభారీ పరిశ్రమల శాఖ మంత్రి**

**(శ్రీమతి జె.గీతారెడ్డి)**

అ) లేదండీ.

2006-07 సంవత్సరంలో ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లాలోని మేనకూరు, మంబట్టు, చింతవరం గ్రామాలలోని 3661.99 ఎకరాలను మాత్రమే ఎపిఐఐసి సేకరించింది. అందులో పట్టాభూమి 1597.69 ఎకరాలు. మిగిలిన 2064.30 ఎకరాలు ప్రభుత్వ భూమి. 2006-07 సంవత్సరంలో కృష్ణపట్నం గ్రామంలో ఎటువంటి భూమిని సేకరించలేదు.

ఆ) నాయుడుపేట (మేనకూరు), మంబట్టు, చింతవరం, కృష్ణపట్నంల వద్ద 4 పారిశ్రామిక పార్కులలో 47 కంపెనీలకు కేటాయింపులు చేయడం జరిగింది. ఈ 47 కేటాయింపులలో

> 13 కంపెనీలు వాటి యూనిట్లను ఏర్పాటు చేసాయి.

> 10 యూనిట్లు నిర్మాణ దశలో వున్నాయి.

> 24 యూనిట్లు ఇంకా సివిల్ పనులను చేపట్టాల్సి వుంది.

యూనిట్లను ఏర్పాటు చేసిన 13 కంపెనీలు 8300 మంది వ్యక్తులకు ఉపాధిని కల్పించాయి. వీరిలో 7290 మంది స్థానికులు, భూమిని కోల్పోయిన వారు. 1010 మంది ఇతర వ్యక్తులు వున్నారు.

శ్రీ ఎ.ఆర్.ఆమోస్ :అధ్యక్షా, నిజానికి 2006 సంవత్సరంలో ఎస్.ఇ.జడ్స్ స్టార్ట్ చేసినపుడు 47 మేజర్ ఇండస్ట్రీస్ 76,000 కోట్ల రూపాయలతో ఇన్‌వెస్ట్ చేస్తారనే పద్ధతిలో చేశారు. దానిలో నలభై వేల ఉద్యోగాలు కూడా క్రియేట్ చేస్తామన్నారు. ఇప్పుడు చూస్తే ఇన్ని సంవత్సరాల తర్వాత ఎనిమిది వేల మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయన్నారు. తక్కిన భూమి అంతా ఏమైంది? ఎవరు యూజ్ చేస్తారనే విషయానికి వస్తే ఆ భూమిలో రైతులు ఇచ్చిన భూమి గానీ, ప్రభుత్వం ఇచ్చిన భూమిగానీ సరియైన పద్ధతిలో యుటిలైజ్ చేయలేదు. పరిశ్రమలు వస్తాయన్నారు రాలేదు. పెట్టుబడి వస్తుందన్నారు రాలేదు అందుకే అది అలాగే ఉండిపోయింది. నా ప్రశ్న ఏమంటే ఈ కాంపన్సేట్ పేమెంట్‌లో కూడా ఇప్పటి వరకు కొందరికి పేమెంట్ చేయలేదు. ఇందులో కొత్తపాలెం గ్రామానికి చెందిన సుబ్బరామయ్య 6 ఎకరాలు, 1.20 లక్షల కాంపన్సేట్ పే చేశారు ఇంకా చేయాలి. చింతవరం గ్రామానికి చెందిన సుందర రామరాజుకు, మోనకూరుకు చెందిన లద్దారి మనోహర్‌కుకాంపన్సేట్ పే చేయలేదు.

ఉ. 11.00

శ్రీ లద్దారి మనోహర్, మేనకూరు లాండ్ acquired. But, no industry has come. అంటే ఇందులో నాకు తెలిసిన సంఘటనలకు సంబంధించి రెండు, మూడు పేర్లను చెప్పడం జరిగింది. ఇంకా ఇందులో చాలామంది ఉండవచ్చు. ఆ భూమిని కనుక ప్రభుత్వం ఉపయోగించకుండా, తిరిగి దానిని వెనక్కి ఇచ్చినట్లయితే, మిగిలిన వారన్నా సేద్యం చేసుకుంటారు. కావున దానిని ఎందుకు నిరుపయోగంగా పెడుతున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

డా. జె. గీతారెడ్డి : సార్, కాంపన్సేషన్ ఎందుకు పే చేయలేదని గౌరవ సభ్యులు ఇచ్చిన సమాచారంపై నేను కూడా ఇన్‌స్పెక్షన్ చేయిస్తాను. అవి తప్పకుండా అమలు జరిగేలా తగు చర్యలు తీసుకుంటాము. దీనికి సంబంధించి ఎక్కడ జాప్యం జరిగిందో తెలుసుకుని ఆ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తప్పకుండా ఎంక్వైరీ చేయిస్తాము. I am very happy that he has brought to my notice. గౌరవ సభ్యులు స్పెసిఫిక్ ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. నేను ఇంతకు ముందు ఇచ్చిన సమాధానంలోనే ఎన్ని యూనిట్లు నడుస్తున్నాయి, ఎన్ని అండర్ కన్‌స్ట్రక్షన్‌లో ఉన్నాయి, ఎన్ని యూనిట్లు ఇంకా ప్రారంభం కాలేదు, వాటికి సంబంధించిన కారణాలను కూడా సభ్యులకు క్లారిటీతో చెప్పదలచుకున్నాను. ఎందుకంటే, ఒక్కొక్కసారి వారికి రెండు, మూడు సంవత్సరాలు కూడా మేము టైం ఇవ్వడం జరుగుతుంది. ఇప్పుడు మొత్తం 47 యూనిట్లలో 24 యూనిట్లు ఇంకా ప్రారంభం కాలేదు. ఇంకా ప్రారంభం కాని వాటికి సంబంధించిన రీజన్లను కూడా మీ ద్వారా సభ్యులకు చెప్పదలచుకున్నాను. నాలుగింటిలో సేల్ అగ్రిమెంట్ ఇంకా కన్‌క్లూడ్ కాలేదు, కాబట్టి వారు ఆ యూనిట్లను ఇంకా ప్రారంభించలేదు. మరొక నాలుగింటిలో బిల్డింగ్ ప్లాన్స్ వారికి ఇంకా అండర్ ప్రాసెస్‌లోనే ఉన్నాయి. ఇంకొక నాలుగు యూనిట్లకు సంబంధించి ఎన్విరాన్‌మెంటల్ ఇష్యూస్ మీద పబ్లిక్ హియరింగ్ ఉంటుంది. ఆ యూనిట్లలో ఇంకా పబ్లిక్ హియరింగ్ నడుస్తున్నది. Because, they require environmental clearances. మరొక 7 యూనిట్లకు సంబంధించి వారు లాండ్ కాస్ట్ చెల్లించడానికి మరొక మూడు నెలలు సమయం ఉంది. కాబట్టి ఆ లాండ్ కాస్ట్‌ను ఏపిఐఐసికి చెల్లించిన తరువాత వారు ప్రారంభించడం మొదలు పెడతారు. మరొక ఐదు యూనిట్లకు సంబంధించి మేము నోటీసులు ఇచ్చి, లాండ్‌ను రెజ్యూమ్ చేయడం కూడా జరిగింది. We are also monitoring very seriously and carefully. ఇటువంటి జాప్యాలు ఎక్కడైతే జరుగుతున్నాయో, వాటిని తీసివేసుకుని, రీ-అలాట్ చేయడం కూడా జరిగింది. ఇప్పటికే ప్రారంభమైన కంపెనీలు సుమారుగా 8,300 వరకూ ఉన్నాయి. We hope that we will fulfill the employment generation. అని మేము ఆశిస్తున్నాము.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : కంపెన్సేషన్ విషయమ్మై మంత్రిగారి దృష్టికి ఒక అంశాన్ని తీసుకువస్తాను. రైల్వే కంటైనర్ కార్పొరేషన్ వారు రూ.60 లక్షల పే చేసి, సుమారు 14 ఎకరాలను అక్వైర్ చేసుకున్నారు. దాని ప్రక్కన మరొక 65 ఎకరాలకు సంబంధించి రైతులకు నోటీసు ఇచ్చారు. వాళ్ళకు కంపెన్సేషన్ మూడున్నర లక్షలు, మూడు లక్షలు ఇస్తామని మాత్రమే చెబుతున్నారు. ప్రభుత్వమేమో రూ.60 లక్షల రూపాయలు తీసుకుంటోంది, దాని ప్రక్కన ఉన్న స్థలానికి మూడు, నాలుగు లక్షలు ఇస్తామంటున్నారు, ఇదెక్కడి న్యాయం. దీనిమీద తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాము.

శ్రీ కె.ఆర్. అమోస్ : అధ్యక్షా, మనం చాలా యాంబిషస్‌గా ఎన్నో వేల ఎకరాల భూమిని ఇచ్చాము. అయితే, ఇవన్నీ సక్రమంగా ఉపయోగపడుతున్నాయా, లేవా అనే దానిపై ఒక ఏజన్సీని ఏర్పాటు చేయడం, దీనిపై ప్రభుత్వం మళ్ళీ ఒకసారి రెవ్యూ చేసి, దాని తరువాత అవి సక్రమంగానడుస్తున్నాయా, లేదా అనేది పరిశీలించాలి కానీ, వాటిని వదిలేసి క్రొత్త క్రొత్త కంపెనీలకు అగ్రిమెంట్లు చేసుకుని అవి చేయలేకపోతే కష్టమవుతుంది, కావున అటువంటి చర్యలు ఏమైనా తీసుకోవడానికి అవకాశం ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, ఇది కాంపన్‌సేషన్ విషయమ్మై సభ్యులు శ్రీ యాదవ రెడ్డి గారు తీసుకొని వచ్చిన విషయంపై మేము తప్పకుండా కలెక్టర్ ద్వారా తెలుసుకుని తగిన చర్యలు తీసుకుంటాము. అలాగే సభ్యులు శ్రీ అమోస్ గారు మంచి సూచన చేశారు. ఆయన సూచించినట్లుగా పకడ్బందీగా మానిటరింగ్ చేసేలా తగిన చర్యలు తీసుకుంటాము. అంతేగాకుండా అన్ని పార్టీల సభ్యులతో న్యూ లాండ్ పాలసీ రావడంతో, ఇటువంటివి ఏమీ జరగకుండా చేసే ప్రయత్నంలో ప్రభుత్వం ఉంది.

## మచిలీపట్నం ఓడరేవు నిర్మాణం

ప్రశ్న నెం. 6211 (73)

సర్వశ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్, చిగురుపాటి వరప్రసాద్,
శ్రీమతి నన్నపనేని రాజకుమారి, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) మచిలీపట్నం ఓడరేవు నిర్మాణాన్ని ప్రారంభించలేదన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అందుకు సంబంధించిన కారణాలేమిటి;

ఇ) షెడ్యూలు ప్రకారం ఓడరేవు నిర్మాణాన్ని పూర్తి చేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఓడరేవులు, విమానాశ్రయాలు, సహజ వాయువుల శాఖ మంత్రి ః (శ్రీ గంటా శ్రీనివాసరావు )

అ) అవునండీ.

ఆ) మచిలీపట్నం ఓడరేవు పనిని ప్రారంభించడానికి అవసరమైన భూమి ఇంకా రాయితీదారు స్వాధీనంలో లేదు.

ఇ) ప్రభుత్వం, 412.57 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదికపై ఓడరేవుల శాఖ డైరెక్టరు ద్వారా రాయితీదారుకు ఇప్పటికే సమకూర్చింది. అంతేకాకుండా, ఓడరేవును పూర్తిగా అభివృద్ధి చేయడం కోసం ఒక స్వతంత్ర కన్సల్టెంటు ద్వారా భూమి ఆవశ్యకతను మదింపు చేయించడమయింది. ఓడరేవుల డైరెక్టరుకు అవసరమైన భూమిని సమకూర్చడానికి ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది. ఆ మేరకు వారు అవసరమైన మిగిలిన భూమిని రాయితీదారు అయిన మెస్సర్స్ మచిలీపట్నం ఓడరేవు లిమిటెడుకు లీజుకు ఇవ్వడమవుతుంది.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ( స్థానికసంస్థలు ) : అధ్యక్షా, ఆకుకు అందకుండా, పోకకు పొందకుండా అన్న సామెతగా మంత్రిగారి సమాధానం ఉంది. ఈ మచిలీపట్నం పోర్టు అనేది మొత్తం మన రాష్ట్రంలోనే ప్రప్రధమ పోర్టు. దానిని ప్రారంభించమని మచిలీపట్నం ప్రజలు సుమారు 420 రోజుల నుండి నిరాహార దీక్షలు చేస్తున్నారు. దీనికి సంబంధించి అక్కడ బంద్‌లు కూడా జరిగాయి. ఈ పోర్టుకు సంబంధించి 2008, ఏప్రియల్ 23న శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం జరిగి కూడా దాదాపు ఐదు సంవత్సరాలు అయింది. ఇప్పటివరకూ ప్రారంభించకుండా, దానికి సంబంధించిన సమస్య ఏమిటని అడిగితే కూడా చురుకుగా పరిశీలిస్తున్నామని అన్నారు. స్వతంత్ర్య ఏజన్సీ చేత పరిశీలన చేయించామని మంత్రిగారు చెప్పారు. అన్ని పరిశీలనలు అయిపోయిన తరువాత ఈ భూమిని అప్పచెబుతామని అన్నారు.

మిస్టర్ ఛైర్మన్ : సప్లిమెంటరీ చెప్పండి...

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, అసలు మంత్రిగారు ఇచ్చిన జవాబు వింటేనే దిమ్మతిరిగిపోయేలా ఉంది. అసలు ఏ వైపు నుంచి మొదలు పెట్టాలో అర్ధం కావడం లేదు. ముఖ్యమంత్రిగారు మా జిల్లాకు వచ్చి జవాబు చెప్పింది ఒకటి, ఇప్పుడు మంత్రిగారు చెప్పిన జవాబు మరొకటి. ముఖ్యమంత్రి గారు పరిశ్రమలకు కానీ, ఓడరేవులకు గానీ, సెజ్‌లకు గానీ, ఒక లాండ్ పాలసీని డిసైడ్ చేసి మేము నిర్ణయిస్తామని అన్నారు. ఇప్పుడు మంత్రిగారు ఒక స్వతంత్ర్య సంస్థ చేత ఎంక్వైరీ చేయించామనీ, చురుకుగా పరిశీలించి ఎప్పుడో నిర్ణయం తీసుకుని, ఎప్పుడో పరిశీలిస్తామని, ఎప్పుడో లాండ్ ఇస్తాము, ఎప్పుడో మొదలుపెడతామని చెబుతున్నారు. మేము అడిగేదేమంటే, మంత్రిగారు ...

శ్రీమతి గల్లా అరుణ కుమారి : ప్రాసెస్ జరుగుతోందని చెప్పారు ....

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : అమ్మా, అది చెప్పి కూడా దాదాపు ఐదు సంవత్సరాలు అయిపోయింది. అధ్యక్షా, నిజాం షుగర్స్ ప్రాసెస్‌లాగానే 2014 తరువాత అయినా అవుతుందో, లేదో అనేది అనుమానం. నేను అడిగేదేమిటంటే, అసలు మీరు ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకునేటప్పుడు ఎంత భూమిని ఇస్తామని ఆ ఒప్పందంలో పేర్కొన్నారు. ఇప్పుడు మరల మీరు ఎంత భూమి ఇస్తామంటున్నారు? మీరు ఎంక్వైరీ చేయించినటు వంటి కన్సల్టెన్సీ ఏజన్సీ రిపోర్టు ఎన్ని ఎకరాల భూమిని ఇవ్వాలని రికమెండ్ చేసింది? ముఖ్యమంత్రిగారు వేసినటువంటి ఆ కమిటీ లాండ్ పాలసీ డిసైడ్ చేసే కమిటీ ఎంత భూమిని ఇవ్వమని చెప్పింది? మీరు ఓడరేవుల డైరెక్టరుకు ఆ భూమిని ఎప్పుడు అప్పచెబుతారు? స్పష్టంగా ఈ ఓడరేవును ఎప్పుడు ప్రారంభిస్తారో తేదీ చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

*ఉ.11.10/*maa

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ( అసెంబ్లీ ): అధ్యక్షా! కొత్త మంత్రిగారు – పాత సమస్య. ఈ సమస్య కొన్ని సంవత్సరాల నుంచి పెండింగులో ఉంది. కాంగ్రెసు ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది కానీ పని జరగడం లేదు. ఇప్పుడు ఉన్న మంత్రిగారికి క్రొత్త అయినా కూడా వారు కూడా విశాఖపట్నం నుంచి వచ్చారు. విశాఖపట్నంలో కానీ, తూర్పుగోదావరి జిల్లా కానీ, కృష్ణా జిల్లా కానీ, గుంటూరు జిల్లా బాపట్ల కానీ, నెల్లూరు కానీ కోస్తా, ఆంధ్రాలలో ఎక్కడైనా కూడా సముద్ర తీర ప్రాంతం ఉంది. ఆ ప్రాంతాలలో ఏవిధమైన అభివృద్ధి జరగడం లేదు. నిజంగా చెప్పాలంటే ఈ ప్రాంతాలలో అభివృద్ధి చేస్తే ఎంతో మందికి ఉపాధి కలిగి వారి జీవనం సాఫీగా సాగే అవకాశం ఉంటుంది. మంత్రిగారు విశాఖపట్నం జిల్లానుంచి వచ్చిన వారు, ఒంగోలులో మీరు అల్లుడుగా ఉన్నారు. రెండు మూడు జిల్లాలతో మీకు చుట్టరికాలు బాగా ఉన్నాయి. ఇది ఎప్పటినుంచో ఉన్న సమస్య కాబట్టి భూమిని సేకరించి ఈ సమస్యని త్వరితగతిన పరిష్కరించవలసిందిగా కోరుతున్నాము.

శ్రీ గంటా శీనివాస రావు ( అనకాపల్లి ): అధ్యక్షా! సభులు శ్రీ రాజేంద్రప్రసాద్ గారు అడిగిన ప్రశ్నకు సమాధానం స్టైట్‌గా ఇచ్చాము. తరువాత వారు సప్లిమెంటరీ ఇచ్చారు. దానికి సంబంధించిన వివరాలు కూడా ఉన్నాయి. ఇది దాదాపు రూ. 5000 కోట్ల ఇన్వెస్టు చేసే ఒక పెద్ద ప్రాజెక్టు. కొన్ని వేల ఎకరాల ల్యాండు తీసుకోవాలి. ప్రాజెక్టు ఎప్పుడు చేస్తారు, ఏ రోజు చేస్తారో తేదీ చెప్పండి అంటే చెప్పలేము. కాకపోతే సభ్యులు అడిగిన ప్రశ్నకు, దాదాపు 6,262 ఎకరాలు ఇచ్చేట్లుగా కన్సెషన్ అగ్రిమెంటులో ఉంది. తరువాత డైరెక్టర్ ఆఫ్ పోర్ట్స్ వారు 5,324 ఎకరాలు రికమెండ్ చేశారు. ఇది కాకుండా ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ (ఐ.పి.ఎ) వారు దీనికి ఇంత అవసరంలేదు 4,800 ఎకరాలు సరిపోతుందని రికమెండ్ చేశారు. మచిలీపట్నం పోర్టు కన్‌స్ట్రక్షన్ కి 4,800 ఎకరాలు కాదు 4,900 ఎకరాలు ఇవ్వండి అని ఒక లెటర్ ఇచ్చారు. ఫైనల్‌గా మాత్రం ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ వారు చెప్పిన ప్రకారం 4,800 ఎకరాలే ఇవ్వబోతున్నాము. గవర్నమెంటు ల్యాండు పాలసీ ఎలా ఉందో అలానే అన్నీ ఫాలో అవుతున్నాము. ముఖ్యమంత్రిగారు కూడా తొందరగా మొదలుపెట్టండి అన్నారు. దీనికి అన్నీ పొలిటికల్ పార్టీలు సపోర్టు చేస్తున్నాయి. ఖచ్చితంగా అతి త్వరలోనే పోర్టుని ప్రారంభిస్తాము.

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్: ఎప్పుడు ప్రారంభిస్తారో తేది చెప్పండి.

MR CHAIRMAN: Next Question i.e. 6353 (74) postponed. Now, Question No. 6204 (75).

## నగర పాలక సంస్థల పరిధులలో విగ్రహాలను ఏర్పాటు చేయుట –

ప్రశ్న నెం.6204(75)

సర్వశ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, అంగర రామమోహన్, దాడి వీరభద్రరావు, ఎం.ఎల్.సిలు

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

ఎ. నగర పాలక సంస్థలలో ప్రభుత్వ అనుమతులతోను, ప్రభుత్వ అనుమతులు లేకుండాను, గత మూడు సంవత్సరాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాల వివరాలేమి ;

బి. గత మూడు సంవత్సరాలలో జిల్లా కలెక్టరు అందుకున్న దరఖాస్తులు ఎన్ని; ప్రభుత్వానికి కలెక్టరు సిఫారసు చేసిన దరఖాస్తులు ఎన్ని; కలెక్టరు వద్ద పెండింగులో ఉన్న దరఖాస్తులు ఎన్ని; ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన, పెండింగులో ఉన్న దరఖాస్తులు ఎన్ని;

సి. విగ్రహాలను ఏర్పాటు చేయుటను అనుమతించుటకు గల మార్గదర్శకా లేమి?

సమాధానం

**గౌరవనీయ మునిసిపలు పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి**
**(శ్రీ ఎం. మహీధర్ రెడ్డి)**

ఎ. వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

బి. జిల్లా కలెక్టర్లకు 131 దరఖాస్తులను దాఖలు చేయడమయింది. అందులో జిల్లా కలెక్టర్లు 19 ఆమోదించింది, 8 ప్రభుత్వానికి సిఫారుసు చేయడమయింది. కలెక్టర్ల వద్ద 104 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. ఒక విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించింది. ప్రభుత్వం వద్ద 7 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి.

సి. రవాణా, రోడ్లు & భవనాలు (ఆర్ 1) శాఖ, 8-4-2003 తేదీ గల జి.ఓ.ఎం.ఎస్.నెం.55 ద్వారా, విగ్రహాల ఏర్పాటుకు సవివరమయిన మార్గ దర్శకాలను జారీ చేయడమయింది.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు ( అసెంబ్లీ ) : అధ్యక్షా! ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ప్రధానంగా విగ్రహాలు ఎక్కడ వెలుస్తున్నాయో తెలియడం లేదు. అసలు ప్రభుత్వం నిద్రపోతుందా అని నేను అడుగుతున్నాను. లిస్టు ఇచ్చారని మంత్రిగారు సమాధానంలో చెపుతున్నారు కానీ లిస్టులో నెల్లూరు, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లలకు సంబంధించిన సమాచారం లేదు. ప్రశ్న వేసి 15 రోజులు అవుతుంది. అయినప్పటికీ సమాధానం ఇవ్వడానికి తీరిక లేకుండా ఉన్నారు. సమాచారం ఇవ్వనటువంటి పరిస్థితులు ఉన్నప్పుడు ప్రశ్న వేయడం ఎందుకు? ఎవరైనా డా బి.ఆర్ అంబేద్కర్‌దో లేకపోతే శ్రీ బాబూ జగ్జీవన్‌రావ్ దో విగ్రహాలు పెడతామని పర్మిషన్ అడిగితే సంవత్సరాల తరబడి పర్మిషన్

ఇవ్వడంలేదు. పర్మిషన్ అడిగి రెండు సంవత్సరాలు కావస్తున్నా పర్మిషన్ ఇచ్చిన దాఖలాలే లేవు. కానీ ఈ రోజున ఎవ్వరు బడితే వారు ఎక్కడ పడితే అక్కడ ఎవరెవరివో వేలాది, లక్షలాది విగ్రహాలు పెట్టిసూవున్నారు. విగ్రహాలకు విలువలేకుండా పోతూవున్నది. క్రిమినల్ కేసుల్లో ఉన్న వారి విగ్రహాలు కూడా పెడుతుంటే ఈ ప్రభుత్వం ఏమి చేస్తుంది. హైదరాబాదు మహా నగర మునిసిపల్ కార్పోరేషన్ లో కూడా 69 విగ్రహాలకు పర్మిషన్ పెడితే 66 విగ్రహాలకు పర్మిషనే రావడం లేదు. ఎందుకింత నిర్లక్షం. మంత్రులు, ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సిలు అందరూ హైదరాబాదులోనే ఉంటారు. అయినా కూడా ఇంత ఇర్రెగ్యులర్ గా ఈ రోజు విగ్రహాలు పెడతావుంటే ప్రభుత్వం ఏమి చేస్తుంది. దీనివల్ల ఎన్నో యాక్సిడెంట్లు అవుతున్నాయి. యాక్సిడెంట్ల సంఖ్య చూడండి విపరీతంగా పెరిగిపోతూవున్నాయి. ఎక్కడపడితే అక్కడ విగ్రహాలు ఉన్నాయి. డా బి.ఆర్. అంబేద్కర్, శ్రీ జగ్జీవన్‌రావ్ లాంటి వారి విగ్రహాలు పెట్టడానికి పర్మిషన్ అడిగితే పర్మిషన్ ఇవ్వరు కానీ ఇక్కడ విపరీతంగా వేలాది విగ్రహాలు పెడుతుంటే ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం దగ్గర ఏమైనా సమాధానం ఉన్నదా. విగ్రహాలను ఏర్పాటుచేసుకోవడం కోసం దరఖాస్తు చేయకుండా పోతే మీకు ఇంకా బాగా ఉన్నట్టు అనిపిస్తుంది. దరఖాస్తు చేసుకోని వారి పని న్యాయంగా ఉన్నది.

శ్రీ అంగర రామ మోహన్: అధ్యక్షా! విగ్రహాల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించక పోవడం వల్ల ప్రతి జాతీయ నాయకుని పక్కన కూడా (మహాత్మాగాంధీ, అంబేద్కర్) నేరచరిత్ర కలిగిన వారి విగ్రహాలు పెడుతున్నారు. రేపటిరోజున భావితరాల వారికి జాతీయ నాయకులెవరో తెలియక వారి ప్రాముఖ్యత మరిచిపోయే పరిస్థితి వస్తుంది. మా ప్రాంతంలో ఇటీవల ఒక రెండు కోట్ల విలువగల ఆస్తికి ఎదురుగుండా, ఆ ఆస్తి విలువ పడిపోవాలనే ఉద్దేశ్యంతో ఒక విగ్రహం పెట్టారు. ఒక పది మంది ఏకమైతే ఏ విగ్రహమైనా పెట్టేటువంటి పరిస్థితులు వస్తున్నాయి. విగ్రహాల ఏర్పాటు విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలి. విగ్రహం పెట్టాక తీయడమనేది సాధ్యమయ్యే పనికాదు. అందుచేత ఒక స్పష్టమైన ఆదేశాలతో విగ్రహాలను ఏర్పాటు చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ( అసెంబ్లీ ) : అధ్యక్షా! మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో దాదాపు 90% పైన విగ్రహాలకు పర్మిషన్ లేదు. పర్మిషన్ లేని విగ్రహాలను ప్రతిష్టించిన చోట ఏమి చర్యలు తీసుకుంటారు. ప్రభుత్వం ఉందా, లేదా? 90% పైన విగ్రహాలను పర్మిషను లేకుండా ఏర్పాటు చేస్తుంటే, ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో తెలియచేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి.మోహన్‌రెడ్డి: అధ్యక్షా! పర్మిషన్ ఇవ్వాలంటే ఆయా కార్పోరేషన్లలో, మునిసిపాలిటీలలో విగ్రహాలకు సంబంధించిన తీర్మానం చేశారా? తీర్మానం చేసిన తరువాతనే పర్మిషన్ ఇవ్వాలనేది ఒక రూలు ఉందని మాకు తెలుసు. మరి ఎన్ని విగ్రహాలను తీర్మానం చేసి ప్రతిష్టింపచేశారో మంత్రిగారి దగ్గర సమాధానం ఉందా. నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన సమాచారం ఎందుకు లేదు. నిజామాబాద్ జిల్లాలో ఒక నాయకురాలి విగ్రహాన్ని ప్రతిష్టించడానికి మునిసిపాలిటీలో తీర్మానం చేసి, అనుమతి ఇవ్వమని చెప్పి నిజామాబాద్ నుంచి హైదరాబాద్‌కు ఒక తీర్మానం వచ్చినప్పటికీ దానికి అనుమతి రావడం లేదు. దానికి కారణం ఏమిటి. విగ్రహాలను ప్రతిష్టించడానికి ఒక పాలసీ అనేది ఏమీ లేదా. ఎవరిదంటే వారిది ప్రతిష్టించ వచ్చా. విగ్రహాల ఏర్పాటులో ఏ విధమైన నియమ నిబంధనలను పాటిస్తున్నారు తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): صاحب! Urban areas میں، خصوصاً حیدرآباد میں، منسٹر صاحب نے اپنے جواب میں کہا کہ تقریباً نوے فیصد statues بغیر اجازت کے لگائے گئے ہیں۔ صاحب! جب حیدرآباد میں ٹرافک کا اتنا بڑا مسئلہ ہے، statues زیادہ تر چوراہوں پر لگائے جاتے ہیں، اور وہاں ان سڑکوں پر چند فیٹ کا فاصلہ بھی کم ہونے سے ٹرافک کا مسئلہ پیدا ہو جاتا ہے، تو میں منسٹر صاحب سے پوچھنا چاہوں گا کہ جہاں junction کے improvement کی ضرورت ہوتی ہے، جہاں پر statues پہلے سے لگے ہوئے ہیں، اگر اجازت لے کر بھی لگائے گئے ہیں، تو منسٹر صاحب کو ان کو relocate کرنا چاہئے۔ میں منسٹر صاحب سے پوچھنا چاہوں گا کہ کیا اس طرح کا کوئی proposal ہے۔

శ్రీ నారదాసు లక్షణ రావు: అధ్యక్షా! విగ్రహాల ప్రతిష్టాపన కరీంనగర్ జిల్లాలో చాలా విచిత్రంగా జరుగుతుంది. గత మూడు సంవత్సరాల కాలంలో ఏర్పాటు చేసిన విగ్రహాల సంఖ్య యొక్క సమాచారం అందుబాటులో లేదు. రాష్ట్రానికి, జిల్లాలకు, ప్రాంతాలకు ఏమీ చేయనటువంటి వారి అనేక వందల విగ్రహాలు పుట్టగొడుగుల్లాగా పెట్టడం జరిగింది. మొన్న మాదాపూర్ కాటారం మండలం, యానంపల్లి గ్రామంలో కొమరం భీం విగ్రహాన్ని పెట్టడానికి ఎనిమిది నెలల క్రితం పర్మిషన్ తీసుకొని గద్దె కట్టి విగ్రహం పెట్టి ఆవిష్కరించే సందర్భంలో, తెలంగాణా జాగృతి నాయకులను అరెస్టు చేసి, విగ్రహావిష్కరణను అడ్డుకొని దాని తరువాత తెల్లవారే అధికారులను పురమాయించి తెలంగాణా తల్లి విగ్రహాన్ని, కొమరం భీం విగ్రహాన్ని పోలీసు స్టేషన్‌లో పెట్టారు. మంథని ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టే స్థానంలో శ్రీపాద రావు గారి విగ్రహం పెట్టి అంబేత్కర్ విగ్రహం పెట్టకుండా అడ్డుకున్నారు. కొమరం భీం విగ్రహాన్ని పెట్టాలని ఐ.టి.డి.ఏ వారు నిర్ణయిస్తే దాన్ని పెట్టకుండా చేశారు. ఇవాళ తెలంగాణా విగ్రహాలను

పెట్టకుండా ఈ ప్రభుత్వం అడ్డుకుంటుంది. తెలంగాణా తల్లి విగ్రహాన్ని, కొమరం భీం విగ్రహాన్ని ఈ రోజు పోలీసు స్టేషన్ లో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో మంత్రిగారు సమాధానం చెప్పాలి.

11.20am

శ్రీ సింగం బసవ పున్నయ్య ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, విగ్రహాల ప్రతిష్ఠాపన అంశం వచ్చింది కాబట్టి నాదొక చిన్న ఆలోచన. ప్రజల హృదయాల్లో పవిత్రమైనటువంటి స్థానం ఉన్నటువంటి మహానుభావుల విగ్రహాలు పెట్టుకుంటున్నాం. అలాంటి విగ్రహాల్ని బజార్లో పెట్టినప్పుడు మాత్రమే కొబ్బరి కాయలు కొడుతున్నాము, కాని తరువాత తిరిగి విగ్రహాల వైపు చూసే వారు ఎవరూ లేరు. మామూలుగా విగ్రహాల మీద వర్షం పడుతుంది, కాకులు రెట్టలు వేస్తున్నాయి. విగ్రహానికి పర్మిషన్ ఇచ్చినప్పుడు ఒక విధమైన స్టాండర్డ్ డిజైన్ చేసి, ఈ డిజైన్ పైన రూపు, చుట్టూ కవరేజి, గొడుగు గాని ఉన్నప్పుడే విగ్రహాల పర్మిషన్ ఇవ్వలనేదే నా ఆలోచన. దానిని ప్రభుత్వం తప్పనిసరిగా అమలుజరిపితే విగ్రహాలకు పవిత్రత ఉంటుందని నా ఆలోచన.

శ్రీ ఫారూక్ హుస్సేన్ ( నామినేటెడ్ ) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు లక్ష్మణ రావు గారు చెప్పినట్టు దుబ్బాక నియోజక వర్గంలో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మహాత్మ గాంధీ గారి విగ్రహాల్ని టి.ఆర్.ఎస్. వారు ధ్వంసం చేసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టారు. తెలంగాణ తల్లికి చరిత్ర ఉన్నదా? ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మహాత్మ గాంధీ గారి విగ్రహాలకి చరిత్ర ఉన్నదా? అని మీ ద్వారా గౌరవ సభ్యుల వారిని అడుగుతున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః అధ్యక్షా, టి.ఆర్.ఎస్. పార్టీ ఎవ్వరి విగ్రహాలను కూల్చలేదు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మహాత్మ గాంధీ గారి విగ్రహాల మీద మాకు చాలా గౌరవం ఉంది. విగ్రహాలను కూలగొట్టే చరిత్ర మీ పార్టీ వారికే ఉన్నది. అనవసరమైన ఆరోపణలు చెయ్యొద్దండి, మా పార్టీకి భేదాభిప్రాయాలు ఏమి లేవు, మా టి.ఆర్.ఎస్. వారు ధ్వంసం చేసినారు అనే మాటను విత్‌డ్రా చేసుకోవాలి.

MR. CHAIRMAN ( అసెంబ్లీ ) : The whole House is agitating on this issue. It is a very important and sensitive issue. Try to understand.

శ్రీ యం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, హౌజ్ మూడ్‌ను అర్థం చేసుకున్నాను, తదనుగుణంగానే సమాధానం చె ప్పడం జరుగుతుంది. గత కొన్ని దశాబ్దాల కాలంగా ఈ విగ్రహాల ఆవిష్కరణ జరుగుతుంది. గతంలో రోడ్డు, భవనాల శాఖ వారు ఈ విగ్రహాల ఆవిష్కరణకు సంబంధించి సరియైన మార్గదర్శకాలు సంపూర్ణంగా లేవనే ఉద్దేశంతో ఒక జీ.వో. ను విడుదల చేసింది. విగ్రహాల ప్రతిస్టాపనకు సంబంధించి ఆ జీ.వో. ను ప్రామాణికంగా తీసుకొని ఈ రోజు వరకు కూడా అన్ని శాఖల వారు ఫాలో అవుతున్నారు. దీంట్లో స్థానికంగా ఉన్న జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన, అలాగే దానికి సంబంధించిన శాఖాధికారులు మరియు కొంత మంది ఇంజనీర్లను సభ్యులుగా పెట్టి దానిని ఫైనలైజ్ చేయమని చెప్పడం జరిగింది. జిల్లాల నుండి ఏ విగ్రహాలకి అనుమతి తీసుకోవాలనేది నిర్ధారించిన తరువాత దానిని ప్రభుత్వానికి రెకమెండ్ చేసి పంపిస్థారు, దానికి ప్రభుత్వంలో అనుమతి తీసుకోవలసిన ఆవశ్యకత ఉంది. ప్రభుత్వం అనుమతి పొందిన తరువాత మున్సిపాల్ శాఖకు సంబంధించిన స్థలాలు అయితే, ఖచ్చితంగా కన్‌సర్న్ లోకల్ బాడీస్ దగ్గర కూడా అనుమతిని తీసుకోవాలని ఆ జీ.వో.లో పొందుపరచడం జరిగింది. గత కొన్ని దశాబ్దాల కాలంగా ఈ విగ్రహాల ఆవిష్కరణ విషయంలో మార్గదర్శక సూత్రాలు సక్రమంగా అమలు జరగటం లేదు కాబట్టి. ఈ మార్గదర్శక సూత్రాలను స్ట్రీమ్‌లైన్ చేయకపోతే ఇరుకుగా ఉన్న జంక్షన్లలో విగ్రహాల ఏర్పాటు వలన గాని, ట్రాఫిక్ అవాంతరాల వలన కానివ్వండి, రోడ్డు వైడెనింగ్ జరిగే కార్యక్రమాల ఇబ్బందుల వల్ల కానివ్వండి. ఈ విగ్రహాలకు సంబంధించిన పూర్వాపరాలని మరియు ఎక్కడ అంటే అక్కడ పెట్టకుండా ఉండే దానికి, అలాగే విగ్రహాలు పెట్టేదానికి ఏ విధమైన మార్గదర్శక సూత్రాలు ఉండాలనేది. దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వారు ఇటీవల గౌరవ మంత్రి వర్యులు వట్టి వసంత కుమార్ గారి అధక్షతన ఒక క్యాబినెట్ సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. విగ్రహాలు ఎవరైతే పెట్టేదానికి ముందుకు వస్తారో, వారి విగ్రహాలకి డ్యామేజ్, ఎద్దైనా ఇతరత్రా జరిగినప్పుడు, వారే వెనువెంటనే సరిదిద్దాలని, కొంత ధనాన్ని కూడా ముందుగా డిపాజిట్ చేయాలని మరియు విగ్రహాల మెయింటెనెన్స్‌ని కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని చెప్పి కూడా ఇలాంటి మార్గదర్శకాలన్ని గతంలో 2003లోనె టి.ఆర్. అండ్ బి. శాఖ వారు జీ.వో. నెం.55 ద్వారా ఇవ్వటం జరిగింది. మున్సిపల్ శాఖకు సంబంధించి పర్మిషన్ ఇచ్చే వాటిలో మా పాత్ర ఏమీ లేదు. విగ్రహాలు అనుమతితో పెడుతున్నారా? విగ్రహాలు అనుమతి లేకుండా జెంక్షన్ పాయింట్‌లో పెట్టడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయా? అని అడిగారు. గతంలో చెప్పిన విధంగా చాలా విగ్రహాలు రావడం జరిగింది, అలాగే హైదరాబాద్ పట్టణంలో కూడా దాదాపు 69 విగ్రహాలకి కేవలం 3 విగ్రహాలు మాత్రమే అనుమతి పొందాయి, మిగతా 66 విగ్రహాలు అనుమతి పొందలేక పోయాయి. అయితే ప్రతిష్టించిన విగ్రహాల వల్ల కూడా ఏమైన ఇబ్బందులుంటే, ఇబ్బందులు లేనటువంటి వేరే చోటికి తరలించే దానికి కూడా ఈ సబ్ కమిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. అలాగే, నెల్లూరు, వరంగల్, కరీంనగర్, నిజమాబాద్ వంటి ఈ నాలుగు ప్రదేశాల నుండి ఎందుకు జవాబు తెప్పించుకోలేదు అనే దానికి అక్కడి సంబంధిత కమీషనర్లు సమాచారాన్ని అర్థం చేసుకోవటంలో కొద్దిపాటి పొరపాటు జరిగింది. ముందు అనుమతి చేసుకున్న

విగ్రహాలు ఎన్ని? వాటికి సంబంధించి మనము ఎన్నింటికి పర్మిమిషన్ ఇచ్చాము? ఎన్నింటిని రిజెక్షన్ చేశామనేది గౌరవ సభ్యుల భావన. అయితే ఆయా జిల్లాలనుండి అలాంటి అనుమతి తీసుకున్న విగ్రహాలు లేవు అనే భావనతో సమాచారం పంపించడం కరెక్ట్ కాదు. అనుమతి ఉన్నా, లేకపోయిన ఎన్ని విగ్రహాలు పెట్టారనేది అక్కడ వారడిగిన ప్రశ్న, కాబట్టి దానిని రెక్టిఫై చేసి వెనువెంటనే పంపించమని చెప్పడం జరిగింది. కాబట్టి, సమాచారం రావటంతోటి గౌరవ సభ్యులకి ఆ సమాచారాన్ని తమరి ద్వారా అందజేస్తామని చెప్పడం జరుతుంది.

మిష్టర్ ఛైర్మన్ ః ప్రభుత్వ అనుమతులతో, ప్రభుత్వ అనుమతులు లేకుండా గత మూడు సంవత్సరాల కాలంలో, మునిసిపలు కార్పొరేషన్ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన విగ్రహాల వివరాలు ఏమిటి? the question is very clear.

శ్రీ యం. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, అనుమతులిచ్చే కార్యక్రమము అనేది మా శాఖకు సంబంధించింది కాదు. ఇది మున్సిపల్ కార్పొరేషన్ కేవలం ఆ విగ్రహాల స్థల పరిశీలన, విగ్రహాలు పెట్టేదానికి పెట్టిన అప్లికేషన్స్‌ని పరిశీలించి, వాటిని ప్రభుత్వానికి రెకమెండ్ మాత్రమే చేస్తుంది.

మిష్టర్ ఛైర్మన్ ః అనుమతిచ్చేది ఏవరు?

శ్రీ యం. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, ప్రభుత్వం నుండి అనుమతి లభించాలి.

మిష్టర్ ఛైర్మన్ ః ప్రభుత్వం అంటే మీరే కదా?

శ్రీ యం. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, అవి కార్పోరేషన్ పరిదిలోనియా? లేక కార్పోరేషన్ పరిధి కాకపోయినా, సంబంధిత జిల్లా కలెక్టర్ల ద్వారా ఇవి ప్రభుత్వానికి పోవాల్సిన ఆవశ్యకత ఉంది, అక్కడ ప్రభుత్వంలో ఉన్న వారు తగిన చర్యలు తీసుకొని పంపించాలి.

మిష్టర్ ఛైర్మన్ ః ఈ గైడ్‌లైన్స్ మీద ఏదైన జీ.వో. వచ్చిందా?

శ్రీ యం. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, గతంలో 2003లోనె టి.ఆర్. అండ్ బి. శాఖ వారు ఇచ్చినటువంటి జీ.వో. ఎం.ఎస్. నెం.55 లో పొందుపరిచిన మార్గదర్శక సూత్రాల్ని అమలుపరచడానికి ప్రయత్నం చేస్తున్నాం, వేరే రకమైనటువంటి మార్గదర్శక సూత్రాలు ఏమీ లేవు. అందుగురించే ప్రభుత్వం దీనిలో ఉన్న లొసుగుల్ని చూసుకొని, ఇప్పుడు దీనిని పకడ్‌బందీగా, చట్టపరంగా చేస్తూ, గతంలో జరిగిన వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం వీటన్నింటిని కూడా సవరణ చేస్తూ, ఏవిధమైన చట్టాలు

తేవాలి, విగ్రహాల ప్రతిష్ఠాపనలో ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ఉండాలనే దానిమీద ప్రభుత్వం క్షుణ్ణంగా అధ్యయనం చేస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతున్నది.

11.30a.m.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, ఇది రాష్ట్ర స్థాయిలో సమాచారం సేకరించవలసిన విషయం . మొత్తం జిల్లాల స్థాయి నుంచి సమాచారం అడుగుదామనుకున్నాను. కానీ ఇది unveil అయిపోతుందనే ఉద్దేశ్యంతో కార్పోరేషన్స్‌కు మాత్రమే పరిమితం చేయడం జరిగింది. ప్రధాన నిర్ణయం చేస్తే సరిపో తుందనే ఉద్దేశ్యంతో ఆ విధంగా అడిగాం . మాకు సంబంధం లేదని మంత్రిగారు కార్పోరేషన్ల విషయం గురించి చెప్పారు. సంబంధం వుంది. ఎందుకంటే జిల్లా కలెక్టర్‌గారు ఒక కమిటీకి హెడ్. జిల్లా కలెక్టర్ దగ్గరకు ఎప్పుడు వస్తుందంటే – మున్సిపాలిటీ, ఎలక్ట్రిసిటీ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, పోలీస్, నేష నల్ హై వే అథారిటీ, వీళ్లందరూ కూడా క్లియరెన్స్ ఇచ్చిన తర్వాతే ఆ కమిటీకి రావడం జరుగుతుంది. అప్పుడు ఆ కమిటీ అప్రూవ్ చేయడం జరుగుతుంది. అందులో మున్సిపాలిటీ తాలూకు పర్మిషన్ కూడా అవసరం. మున్సిపాలిటీ అనుమతి లేకుండా, మున్సిపాలిటీ అప్రూవల్ లేకుండా జిల్లా కలెక్టర్‌కు ప్రతిపా దన వచ్చే ప్రసక్తే లేదు. అది బాగుందనుకుంటే జిల్లా కలెక్టర్ నివేదికను ఆర్ అండ్ బికి, గవర్నమెంటుకు పంపిస్తారు, గవర్నమెంటు అప్రూవ్ చేస్తుంది. అప్పుడు విగ్రహం పెట్టుకోవాలి. విగ్రహం పెట్టేటప్పుడు మున్సిపాలిటీ తాలూకు బాధ్యత కూడా వుంది కదా! విగ్రహం పెడుతున్నపుడు ఈ విగ్రహానికి అనుమతి వుందా లేదా అని అడిగి, అనుమతి పత్రం చూసి ఎలౌ చేయాలి. అనుమతి పత్రం చూడకుండా ఎలా ఎలౌ చేస్తారు? మున్సిపాలిటీ ప్రాంతంలో మున్సిపాలిటీ బాధ్యత వుంది, పంచాయతీ ప్రాంతాలలో పంచా యతీ రాజ్ శాఖ బాధ్యత వుంది. అలాగే విగ్రహాలు పెట్టేటపుడు పోలీసు తాలూకు అభిప్రాయాలు తీసు కుని, వారి తాలూకు సహాయం తీసుకుని చేయవలసిన అవసరం వుంది. కానీ ఇప్పుడు అవన్నీ ఏమీ జర గలేదు. టోటల్‌గా ఫెయిల్ కావడం జరిగింది. ఈ సిస్టం కూడా కరెక్టుగా లేదు.

మిస్టర్ ఛైర్మన్ః To the knowledge of the Minister... నా అనుభవం ఏమంటే – గత డిసెంబర్ 24 వ తేదీన వైజాగ్ నుంచి లోకల్ ఎమ్మెల్యేలు వచ్చి, కొప్పరపు కవుల విగ్రహావిష్కరణకు రావాలని నన్ను అడిగారు. ఎమ్మెల్యేలు అడిగారు కదా అని నేను అక్కడికి వెళ్లాను. నేను కొద్దిగా జాగ్ర త్తగా వుంటాను కాబట్టి, కమిషనర్ వచ్చి నన్ను కలిసినప్పుడు అడిగాను. ఈరోజు ఈవెనింగ్ ఆర్.కె.బీ చ్‌లో కొప్పరపు కవుల విగ్రహావిష్కరణ వుంది, వాటికి అనుమతి వుందా అని అడిగాను. ఆయన నన్ను ప్రక్కకు పిలిచి – సార్, గవర్నమెంటు నుంచి ఇంకా పర్మిషన్ రాలేదని చెప్పారు. పర్మిషన్ లేనపుడు లోకల్ ఎమ్మెల్యేలు నన్నెందుకు పిలిచారన్నాను. పెద్దలు మీరొచ్చారు కదా, ఈ కొప్పరపు కవులు విమర్శ లకు అతీతులు, అందరూ వారిని గౌరవించే వాళ్లే కాబట్టి వారి విగ్రహాలను ఆర్.కె. బీచ్‌లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు. అప్పుడు నేను – కార్పోరేషన్ తీర్మానం చేసిందా అని అడిగాను. కార్పోరేషన్

కూడా ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు. అప్పుడు with the consent of the local Corporators, నేను ఆరోజు బీచ్‌కు వెళ్లి ఆ విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. మీరు చెబుతుంటే అది నాకు గుర్తొచ్చింది. నా ఛేంబర్‌లో ఏదో జరిగిందని వెంకటేశ్వర్లుగారు చెప్పారు. తిరుపతిలో బాబూ జగ్జీవన్‌రామ్ మరియు దామోదరం సంజీవయ్య గార్ల విగ్రహాలకు రెండు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. విగ్రహాలు రెడీగా వున్నాయని చెప్పారు. ఇంతవరకు వాటికి పర్మిషన్ రాలేదని నాకు రెప్రజెంటేషన్ ఇచ్చారు. దాని గురించి ఏమైందని వెంకటేశ్వర్లు గారు కూడా గుర్తు చేశారు. నా అనుభవంలో ఉన్నది చెబుతున్నాను. మీరు(మున్సిపల్ శాఖామాత్యులు) కొంత పకడ్బందీగా సిస్టంను స్ట్రీమ్‌లైన్ చేయండి. మీరు చాలా ఉత్సాహవంతులు, మీకు దీంట్లో అనుభవం వుంది. మీరు చొరవ తీసుకుని సక్రమమైన నివేదిక తీసుకొచ్చి చర్యలు తీసుకోండి. The whole House is agitating and my submission to the House is that it should be sorted out above party lines and above politics.. ఎందుకంటే తెలుగుతల్లి పేరు వచ్చింది, పొట్టి శ్రీరాములు పేరు వచ్చింది, మహాత్మాగాంధీ పేరు వచ్చింది, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ గార్ల పేర్లు వచ్చాయి . మీరు కూడా అంటున్నారు, traffic congested areasలో విగ్రహాలు పెడుతున్నారు. ఎలా పెడతారు? Not only the House, everybody in the State is concerned and they are also agitating.. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని have a meeting with the floor leaders in your Chamber, talk to them and have a good feedback from them, talk to the Chief Minister and everybody ఎందుకంటే లాస్ట్ మినిట్‌లో, పదిహేను రోజుల్లో ఇవ్వాలంటే సమాచారం కూడా రాదు. You come with a comprehensive report before the end of this Session. That is my suggestion.

శ్రీ దాడి వీరభద్రరావుః ఈ సిస్టంను కూడా మార్పు చేయవలసిన అవసరం వుంది. జిల్లా కలెక్టర్ల స్థాయిలో కావలసిన దాన్ని ఇక్కడ గవర్నమెంటు వరకు రావలసిన అవసరం లేదు. ఒక పర్మిషన్ కోసం గవర్నమెంటు దాకా రావాలంటే ఎంత టైము పడుతుందండీ? గవర్నమెంటు నుంచి ఒక దానికో లేక రెండింటికో పర్మిషన్ ఇచ్చే పరిస్థితి వుంది. పోనీ గవర్నమెంటు రెజెక్ట్ చేస్తుందా? అంటే చేయరు. అవుననరు, కాదనరు. అలాగే దగ్గర పెట్టుకుని కూర్చుంటారు. దాని వల్ల ఇబ్బంది వచ్చే పరిస్థితి వుంది. Genuine గా దరఖాస్తు పెట్టి మాకు అనుమతి ఇవ్వండంటే అటువంటి వారికి పర్మిషన్ ఇవ్వరు. అందుకని ఏమి చేస్తున్నారు, పర్మిషన్ లేదు ఏమీ లేదని ధైర్యంగా విగ్రహాలను పెడుతున్న వారిని ఎవరూ ఏమీ చేయలేకపోతున్నారు. ఉదాహరణకు తమరు చెప్పినట్లుగా నేను తిరుపతికి వెళ్లడం జరిగింది. బాబూ జగ్జీవన్‌రామ్, దామోదరం సంజీవయ్య గార్ల విగ్రహాలు ఏర్పాటు చేయడానికి అనుమతి అడిగితే జిల్లా కలెక్టర్‌గారు రెవ్యూ చేసి ఈరోజు వరకు రికమెండేషన్ చేయలేదు. రెండు సంవత్సరాలైంది, ఏమి చేస్తున్నారు జిల్లా కలెక్టర్? జిల్లా కలెక్టర్‌కు ఉన్న పనేమిటి? ఇది కూడా ఆయన చేయలేని పరిస్థితి వస్తే ఎలా? అడగకుండా విగ్రహాలు పెడుతుంటే ఆ వినోదాన్ని ఇంకా చూస్తూ కూర్చున్నారా జిల్లా కలెక్టర్లు? పర్మిషన్ గురించి అడిగితే – నేను ఇంకా చూడలేదంటున్నారు. విఐపిలు కూడా అడిగారు . విగ్రహాలు

రెడీ అయిపోయాయి, విగ్రహావిష్కరణ చేసే ముఖ్య అతిథులు నిర్ణయమైపోయారు. దాన్ని ఆవిష్కరించడానికి జిల్లా కలెక్టర్ తాలూకు అభ్యంతరం ! నేను ఇంకా ఫైలు చూడలేదు, అది చూడలేదని సమాధానం చెప్పే పరిస్థితి వుంది. ఈ ప్రత్యేకమైన విషయంలో జిల్లా కలెక్టర్ నుంచి ఎక్స్‌ప్లనేషన్ కాల్ ఫర్ చేయాలని కోరుతున్నాను.

విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి సంబంధించిన దరఖాస్తు కలెక్టర్ దగ్గరకు వస్తుంది. తర్వాత కలెక్టర్ నుంచి గవర్నమెంటుకు వస్తుంది. గవర్నమెంటు రెజెక్ట్ చేస్తారు. Then who will be the appellate authority? ఏదైనా ఒక డెసిషన్ తీసుకున్నపుడు ఒక అప్పిలేట్ అథారిటీ వుండాలి కదా! అప్పిలేట్ అథారిటీ ఎవరు? కోర్టుకు వెళ్లాలన్న మాట ! గవర్నమెంటే పర్మిటింగ్ అథారిటీ అయినప్పుడు అప్పిలేట్ అథారిటీ ఎవరుండాలి? మధ్యస్తంగా దానికి ఎవరో ఒకరుండాలి కాబట్టి మీడియం స్టేజీలో ఒకరుండాలి. లేదా జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా వుండే కమిటీనిఆథరైజ్ చేయండి, అక్కడే డిస్పోజ్ చేయమనండి. నేషనల్ హైవేస్ వస్తే ఎలాగూ రీస్ట్రిక్షన్స్ వున్నాయి, దాంట్లో ఎలాగూ పెట్టడానికి వీలు లేదు. సబ్ కమిటీ వేశారు కాబట్టి ఆ సబ్ కమిటీ ఏవైనా నిర్ణయాలు చేసి వుంటే ఆ నిర్ణయాలు చెబుతారా? ఉన్నటువంటి దరఖాస్తులను ఎప్పటిలోగా డిస్పోజ్ చేస్తారు? Unauthorised గా ఏర్పాటు చేసిన విగ్రహాల విషయంలో ఏవిధమైన చర్యలు తీసుకుంటారు?

శ్రీ యం . సుధాకర్ బాబు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. నేను గతంలో కర్నూలులో విగ్రహాలు పెట్టడం జరిగింది. వీటన్నింటికీ ఒక్క కలెక్టర్ కరెక్టుగా వుంటే ఇంత గొడవకు కారణమయ్యేది కాదు. కర్నూల్‌లో బాబూ జగ్జీవన్‌రామ్, దామోదరం సంజీవయ్య గార్ల విగ్రహాలను పెట్టాలనుకున్నపుడు కలెక్టర్‌గారి పర్మిషన్ లేకుండా చేయడానికి వీలు లేదంటే, వెంటనే మున్సిపల్ కార్పోరేషన్‌లో పర్మిషన్ తీసుకుని కలెక్టర్‌కు ఇవ్వడం జరిగింది. కలెక్టర్‌గారు అన్ని డిపార్టుమెంట్లను పిలిపించి రెవ్యూ మీటింగు పెట్టి, కమిటీకి ఆయనే ఛైర్మన్, ఆయన పర్మిషన్ ఇస్తూ గవర్నమెంటుకు పంపించారు, గవర్నమెంటు నుంచి జీఓ వస్తుంది. కానీ ఈ మధ్య కాలంలో ఎక్కడ పడితే అక్కడ పర్మిషన్ లేకుండా విగ్రహాలు పెడుతుంటే గవర్నమెంటు ఒక సబ్ కమిటీని వేయడం జరిగింది. సబ్ కమిటీని వేసిన తర్వాత కొన్ని వేల విగ్రహాలను పెట్టారు. దాని మీద ఎలాంటి చర్యలు లేవు. కానీ జాతీయ నాయకుల విగ్రహాలను పెట్టాలనుకునే వారిని మాత్రం ఖచ్చితంగా ఇబ్బంది పెడుతున్నారు. పెద్దలు దాడి వీరభద్రరావుగారు చెప్పినట్లుగా కలెక్టర్ empowered కాబట్టి, కలెక్టరుకే అధికారాలుంటే గవర్నమెంటు వరకు రావలసిన అవసరం లేదు. ఆయనే పర్మిషన్ ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లుః అధ్యక్షా, మంత్రిగారు ఏమన్నారంటే – సరైన డిపార్టుమెంటును క్వశ్చన్ అడిగినట్లుగా లేదన్నారు. ప్రధానంగా నేను అడిగింది కార్పోరేషన్స్ గురించి. కార్పోరేషన్స్ అన్నీ కూడా మున్సిపల్ శాఖకు సంబంధించినవే కాబట్టి ఆవిధంగా నేను ప్రశ్న వేయడం జరిగింది. ఇప్పటి వరకు unauthorized గా ఏవైతే విగ్రహాలున్నాయో వాటిని తీస్తారా లేదా? దానికి సూటిగా సమాధానం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. అక్రమంగా ఏర్పాటు చేసిన వాటి విషయంలో మీరు తీసుకుంటున్న చర్యలేమిటి? లేకపోతే ఎవరికి ఇష్టమొచ్చినట్లు వాళ్లు పెట్టుకునే అవకాశాలున్నాయి. దానికి నిదర్శనమే – మీరిచ్చిన జవాబులో వున్న విగ్రహాల సంఖ్య. ఈరోజు ఈ విగ్రహాలను ఎవరు ఆవిష్కరిస్తున్నారు? మంత్రులే. మంత్రులే unauthorized గా, పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేసిన విగ్రహాలను ఆవిష్కరించడం జరుగుతోంది. Unauthorized గా ఏర్పాటు చేసిన వాటిని తొలగిస్తారా లేదా? మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

ఉ.11.40

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు ( తాడికొండ ) ః అధ్యక్షా ఈ మధ్య అమలాపురంలో డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాలు ధ్వసం అయినప్పుడు నేను అక్కడకు వెళ్లడం జరిగింది. అక్కడ ప్రజల ఆవేదనను, అక్కడున్న పరిస్థితులను నేను ప్రత్యక్షంగా చూడడం జరిగింది. Sir, for general discussion I am putting before you.. నా సూచనేమంటే ఏదైనా విగ్రహం పెట్టాలనుకున్నప్పుడు కొన్ని ప్రమాణాలు ఉండాలి. ఎవరి విగ్రహం మనం పెడుతున్నామో, ఆయన ఆదర్శాలు ఆ గ్రామానికిగానీ, ఆ ప్రాంతానికి గానీ, ఆ జిల్లాకి గానీ, లేదా దేశానికి గానీ వారి జీవన విధానం ఆదర్శమా కాదా అనేది నిర్ణయించుకోవాలి. అంతేగానీ, చనిపోయిన వారం రోజులకే, లేదా దినవారాలు పూర్తయ్యేలోపే లేదా 21రోజులలోపే వారి విగ్రహాలను పెట్టడం జరుగుతోంది. మా ప్రాంతంలో చాలాచోట్ల మర్డర్ కేసులు ఉన్నటువంటి ముద్దాయిలు, క్రిమినల్స్, లేదా ఫ్యాక్షనిస్టుల విగ్రహాలను పెట్టడం జరుగుతోంది. రేపు భవిష్యత్తులో ఎవరైనా ఆవిగ్రహం ఎవరిది బాబు అని ఎవరినైనా అడిగితే, ఈయన మంచి ఫ్యాక్షనిస్ట్, ఈ ఊర్లో ఎక్కువ మర్డర్లు చేశారు, అందుకని ఈయన విగ్రహం పెట్టడం జరిగిందని చెప్పుకునే పరిస్థితి వస్తుంది. అందుకని ఎవరైనా చనిపోయిన 25 సంవత్సరాల తరువాత, అప్పటికీ ఆయన ఆదర్శాలు, ఆయన జీవన విధానం ఆ ప్రాంతంలో అవసరమని భావించినప్పుడు , అటువంటి వారి విగ్రహాలను పెట్టడం బాగుంటుంది. ఈ విషయంలో గౌరవ సభ్యులు, సమాజం ఆలోచిస్తే బాగుంటుందని నా మనవి అని తెలియచేస్తున్నాను.

SRI JUPUDI PRABHAKAR RAO: I do not know, why this House is afraid of Dr Y.S. Raja Sekhara Reddy?

--interruption—

MR. CHAIRMAN: it is not like that. …Please take your seat… It is your own apprehension.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : అక్రమంగా పెట్టిన విగ్రహాల గురించి మేము మాట్లాడుతున్నాము గానీ, ఎవరి పేరును మేము ప్రస్తావించలేదు.

(అంతరాయం)

మిస్టర్ చైర్మన్ : మీరు అనవసరంగా ఇష్యూని తీసుకువస్తున్నారు. I called the Minister.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : సార్, వారు మాట్లాడే ప్రతిమాట వై.యస్. రాజశేఖరరెడ్డి గారి గురించే ....

(ఈ దశలో సభ్యులు సర్వశ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్, అంగర రామమోహన్, బి. వెంకటేశ్వర్లు, పోట్ల నాగేశ్వరరావు, వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి తదితరులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR. CHAIRMAN: (addressing Sri Venkata Satish Kumar Reddy Singa Reddy) I have not given mike to you.... I have called the Minister.

SRI JUPUDI PRABHAKAR RAO: Sir, this House is not being maintained in a proper way. It is being maintained in partial way.

--interruptions-

MR. CHAIRMAN: Nothing will go on record. Please take your seat…This is nothing, but misleading the House. Prabhakar garu, you please take your seat.

--interruptions-

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (ఆత్మకూరు ) : అధ్యక్షా, ఈ ప్రశ్న రాష్ట్రంలో ప్రస్తుతం ఆవిష్కరింపబడుతున్న అనేక విగ్రహాలకు సంబంధించినటువంటిది. ఏ ఒక్కరిదో లేక ఒక ప్రాంతానికో, ఒక పార్టీకో సంబంధించింది కాదు. ప్రశ్న మొదటిలోనే ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, దీని పరిధి లిమిటెడ్‌గా ఉండాలనే ఉద్దేశముతో మేము మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు కన్‌ఫైన్ చేశాము అన్నారు. అధ్యక్షా, ఇవాళ రాష్ట్రంలో ఇది కేవలం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి మాత్రమే కాదు, పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో కూడా జరుగుతున్నది. అనేక చోట్ల జాతీయ స్థాయి నాయకుల దగ్గర నుండి స్థానిక గ్రామ నాయకుల విగ్రహాలను ఆయా ప్రాంతాలలో పెట్టడం జరుగుతున్నది. స్థానికంగా

ఆయా ప్రాంతంలో ఉండే సెంటిమెంట్ల ఆధారంగా లేక ఆయా వ్యక్తులపై ఉండే గౌరవంతో విగ్రహాలను పెట్టడం జరుగుతున్నది. ప్రభుత్వపరంగా ట్రాన్స్‌పోర్టు, రోడ్లు మరియు భవనాల శాఖనుండి గతంలో ఒక జి.వో. విడుదల చేయడం జరిగింది. దశాబ్దాలుగా ఈ జీవో అమలులో ఉన్నది. అప్పుడప్పుడూ మాడిఫై చేస్తున్నారు. అయితే, ఈ జి.వో. పూర్తి స్థాయిలో పనిచేయడం లేదని మరియు మునిసిపల్ లిమిట్స్‌లో, పంచాయతీరాజ్ స్థాయిలో , నేషనల్ హైవేలలో, ఆర్ అండ్ బి స్థాయిలో ఎక్కడపడితే అక్కడ ఈ విగ్రహాలు పెడుతున్నారనే ఉద్దేశంతో, నాకు గుర్తున్నంతవరకూ గత రెండు మాసాల క్రితమే ప్రభుత్వం ఒక ఆలోచన చేసి గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ తో ఒక కమిటీని గౌరవ ముఖ్యమంత్రిగారు కానిస్టిట్యూట్ చేయడం జరిగింది. వారు మిగతా శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవడం జరుగుతుంది. అవసరమైతే అన్ని పక్షాల నాయకుల యొక్క సలహాలు తీసుకుని, త్వరలోనే దీనికి ఒక పూర్తి స్థాయి విధానాన్ని రూపకల్పన చేసి చెప్పడం జరుగుతుంది. ఇంతకుముందు మునిపల్ శాఖామాత్యులు చెప్పిన విషయం కూడా వాస్తవమే. మునిసిపాలిటీలలో పెట్టాలన్నప్పుడు మునిసిపల్ కౌన్సిల్ యొక్క తీర్మానం అడుగుతున్నారు. అలాగే, అర్ అండ్ బి, పంచాయతీరాజ్ తదితర శాఖల పరిధిలో ఆ విగ్రహాలను పెట్టాలనుకుంటే ఆయా శాఖల తీర్మానం ఉండాలి. దానిని జిల్లా కమిటీ ఆమోదించిన తరువాత ఇక్కడ టి.ఆర్.అండ్‌బి శాఖ జి.వో. విడుదల చేసే విధానమున్నది. అయితే, ఈ విధానంలో కొన్ని లోపాలున్నాయి.

మిస్టర్ ఛైర్మన్ ః మునిసిపాలిటీ ఉంటే వారు ఇస్తారు లేదా Government will come with the Revenue Department.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ః అవును సార్, మునిసిపల్‌వారు కూడా తీర్మానం చేసి కలెక్టరుకు పంపాలి.

MR. CHAIRMAN: Municipal Corporation or the Municipalities.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః అధ్యక్షా, నాదొక చిన్న సబ్మిషన్. మునిసిపల్ శాఖకు సంబంధించి ఎక్కడైనా ఒక విగ్రహం పెట్టాలంటే – ఎవరైనా వ్యక్తులు గానీ, లేదా ఏదైనా సంస్థ గానీ విగ్రహం పెట్టాలి అని మునిసిపల్ కౌన్సిల్‌ను అడిగితే, వారు దానిపై ఆమోదం తెలుపుతారు.

మిస్టర్ ఛైర్మన్ ః కార్పొరేషన్ గానీ, మునిసిపాలిటీ గానీ వాళ్ల టర్మ్ ఉండి, వర్కింగ్‌లో ఉంటే పర్మిషన్ ఇస్తారు సరే. In the absence of Municipal bodies, the Revenue Officials will enquire into the matter and recommend to the Collector and the Collector in turn, takes the decision and send it to the Government.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ః మునిసిపల్ కౌన్సిల్ ఎగ్జిస్టెన్స్‌లో లేనప్పుడు స్పెషల్ ఆఫీసర్‌కు పంపుతారు. ఎగ్జిస్టెన్స్‌లో ఉన్నప్పుడు కూడా కౌన్సిల్ యొక్క తీర్మానం జిల్లా కలెక్టరుకు

పంపాలి. కలెక్టరునుండి రాష్ట్రప్రభుత్వానికి రావాలి. అప్పుడే జీ.వో. విడుదల చేయడమవుతుంది. కానీ, ఇక్కడ రాష్ట్రంలో పరిస్థితులు అందరికీ తెలిసినవే. తీర్మానాలు పెట్టడంకానీ, అనేక శాఖలనుండి ప్రతిపాదనలు కలెక్టరుకు రావడం, మళ్లీ ప్రభుత్వం నుండి జి.వో.లు తీసుకోవడమనేది కొంత సమయం పడుతుంది. అయితే, అందరికీ తెలిసిన వాస్తవమే అయినప్పటికీ, నేను కూడా ఇవాళ మీ ముందు చెప్పేదేమంటే 90శాతం విగ్రహాలకు ఈ రాష్ట్రంలో పర్మిషన్లు లేవు.

ఉ. 11.50

ఎక్కడికక్కడ ఆయా ప్రాంతాలలో ఉన్నటువంటి సెంటిమెంట్ల ఆధారంగా, ఆ ప్రాంతాలలోని వ్యక్తుల యొక్క గౌరవం, ప్రతిష్టల ఆధారంగా జనం విగ్రహాలు పెడుతున్నారు. నేడు పూర్తి స్థాయిలో దీనిని అధ్యయనం చేసి రాష్ట్ర స్థాయిలో ఒక విధానాన్ని ప్రకటించాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రిగారు మంత్రులతో కూడిన ఒక ఉపసంఘాన్ని నియమించడం జరిగింది. త్వరలోనే దానికి విధాన రూపకల్పన చేసిన తరువాత సంబంధించిన విధానాలను ప్రభుత్వం ద్వారా విడుదల చేయడం జరుగుతుంది. ఈ విషయంలో మునిసిపల్ శాఖా మంత్రిగారు చెప్పినటువంటి జవాబుకు కొంచెం అదనంగా తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, ఇంతవరకూ ఏర్పాటు చేసిన విగ్రహాలకు సంబంధించి లేదా ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్న విగ్రహాలకు సంబంధించి గానీ జిల్లా కలెక్టర్ల దగ్గర పెండింగ్‌లో ఉన్న విగ్రహాలకు సంబంధించి గానీ, ఉన్న విగ్రహాల వల్ల కలుగుతున్న ఇబ్బందులు, ఆటంకాల గురించి గానీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. నేడు సభ్యులు యిచ్చిన సూచనలన్నీ కూడా ఉపసంఘంలో చర్చించడం జరుగుతుంది.

అధ్యక్షా, గౌరవ మంత్రి శ్రీ రామనారాయణరెడ్డిగారు మాట్లాడుతున్న సమయంలో తమరు ఒక ప్రశ్న అడిగినారు. విగ్రహాలు పెట్టుకోడానికి పర్మిషన్‌కు సంబంధించి సంబంధిత కార్పోరేషన్ యొక్క అనుమతులతోనే ప్రభుత్వానికి వెళ్లాలి కదా అని అడిగినారు.

MR. CHAIRMAN: When the body is there…

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, బాడీ ఉన్నా లేకపోయినా సర్. Clause No. 10 of G.O. Ms. No.55, reads thus- After the approval from the Government is obtained, the sponsoring organizations of the Department must also obtain clearance from the Municipal Corporation or the Municipality or the Urban Development Authority or Panchayat or the R & B Department. ఆ జి.వో. ప్రకారం, ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన తర్వాత ఎవరైతే ఆ విగ్రహాలను పెట్ట దలచుకున్నారో వారు మునిసిపల్ కార్పోరేషన్ లేక మునిసిపాలిటీ లేక అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ లేక పంచాయితీ లేక రోడ్లు మరియు భవనాల శాఖ నుంచి లోకల్ క్లియరెన్సు

కూడా ఎక్కడైతే విగ్రహాలను పెడుతున్నారో అక్కడ వారి దగ్గర నుంచి కూడా తీసుకోవాలి. కానీ, గౌరవ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిగారు చెప్పినట్లుగా, గత కొన్ని దశాబ్దాల కాలంగా ఏ మేరకు అనుమతులున్నాయో, ఏ మేరకు అనుమతులు లేవో, అందరికీ తెలిసిన నగ్న సత్యాలే. విగ్రహాల సంఖ్య అపరిమితంగా పెరుగిపోతున్న కారణంగానే ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే పట్టణ ప్రాంతాలలో ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని, ప్రభుత్వం ఒక మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించడం జరిగింది. అందరి యొక్క భావాలు తీసుకుని, ఖచ్చితంగా దీనిపై నిర్దుష్టమైన కార్యాచరణను ప్రభుత్వం ప్రకటించడం జరుగుతుంది. ఇబ్బందిగా ఉన్న ఇదివరకే పెట్టిన విగ్రహాలపై కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఎల్.ఓ. పి. గారూ, విగ్రహాలకు సంబంధించి యిక్కడ సభ్యులు యిచ్చిన సూచనలు ఏమైతే ఉన్నాయో వాటన్నింటినీ మంత్రివర్గ ఉపసంఘంతో చర్చించి, సమగ్రంగా విచారించి సభకు ఒక రిపోర్టు యిస్తామని మంత్రి చెప్పారు. అంతవరకూ మనం మాట్లాడేది ఏముంది?

బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చెప్పింది బాగానే ఉంది కానీ, చనిపోయిన వారి విషయంలో ఇలా ఉంది, బ్రతికి ఉన్న నాయకుల విగ్రహాలు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవలసిందిగా కమిటీకి చెప్పమని తమ ద్వారా మంత్రిగారికి తెలియ చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రిగారి చెప్పినట్లు ఆ గవర్నమెంటు ఆర్డర్ చాలా అసమగ్రంగా ఉంది. సంబంధిత మునిసిపాలిటీ అభిప్రాయం లేకుండా ప్రభుత్వం విగ్రహాలు పెట్టుకోడానికి ఎలా పర్మిషన్ యిస్తుంది? రాజకీయ కారణాల వల్ల కొంతమందికి పర్మిషన్ యివ్వవచ్చు, కొంతమందికి యివ్వకపోవచ్చు. లోకల్ బాడీ తన అభిప్రాయం చెప్పిన తరువాతనే విగ్రహాలు పెట్టుకోడానికి అనుమతి కోసం ప్రపోజల్ ప్రభుత్వానికి వెళ్లాలనే మార్పులు ఈ గవర్నమెంటు ఆర్డర్‌లో తీసుకురావలసి ఉంది. జి.వొ. కంటెంట్స్ అప్రాప్రియేట్‌గా లేవు. సబ్ కమిటీ గవర్నమెంటు ఆర్డర్‌లో మార్పుల విషయంలో నెల రెండు రోజుల్లో క్లారిటీ తీసుకురావలసిన అవసరం ఉంది. మరో విషయం, గత మూడు సంవత్సరాలలో వచ్చిన అన్ ఆథరైజ్‌డ్ విగ్రహాల మీద ఎందుకు చర్యలు తీసుకోలేదని సంబంధిత జిల్లా కలెక్టర్ల నుంచి ఎక్స్‌ప్లనేషన్ కాల్ ఫర్ చేస్తారా ? ఎందుకంటే they are in-charge of the Districts.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, పెద్దలు వీరభద్రరావుగారు చెప్పిన సూచనలు, వారు చెప్పినమాట కూడా వాస్తవమే. నేను మొదట్లోనే చెప్పాను. వారు దానిని గ్రహించారు. జి.వో.ఎమ్.ఎస్.నెం.55 అనేది టి.ఆర్. & బి. కు సంబంధించి వాళ్లు విడుదల చేసిన జి.వో. దాంట్లో పూర్తి స్థాయిలో విగ్రహాలను ప్రతిష్టించటం నియంత్రించే విధానంగానీ, సరియైన దిశను కూడా పూర్తి స్థాయిలో దానిలో చూపించడం జరుగలేదు. అందుకనే ప్రభుత్వం పెరుగుతున్న విగ్రహ ప్రతిష్టలను, వాటివల్ల

కలుగుతున్న ఇబ్బందులను కూడా దృష్టిలో పెట్టుకొని, ఒక నియంత్రణ ఉండాలి. గతంలో జరిగిన వాటి మీదకూడా ఏ రకంగా మనము వాటిని నియంత్రించుకోగలుగుతాము, దానిపై వీటన్నింటికీ సంబంధించి మంత్రి వర్గ ఉప సంఘాన్ని నియమించడం జరిగింది. దీనికి అనుగుణంగానే అతి త్వరలోనే ఇక్కడ సభ్యులు చేసిన సూచనలు, వారు వ్యక్తపరచిన భావనలన్నిటినీ కుడా దానిలో పొందుపరచే విధంగా ఉప సంఘానికి తెలియజేయడం జరుగుతుంది. ఈ ప్రక్రియ అంతా త్వరిగతిననే పూర్తి చేయడం జరుగుతుంది. సభ్యులు రెండు, మూడు నెలల లోగా పూర్తి చేయాలని చెప్పారు. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తిచేయడం జరుగుతుంది. పర్మిషన్ తీసుకోకుండా విగ్రహాలను ప్రతిష్టించిన వారిపై కలెక్టర్లు ఏ రకమైన చర్యలు తీసుకున్నారో వారి నుంచి వివరణ అడుగుతాము. ఖచ్చితంగా సభలో జరిగిన విషయాలను, సభ్యులయొక్క ఉద్దేశ్యాన్ని, భావాలను ఉపసంఘం దృష్టికి తెలియపరుస్తాము.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారూ, ఈ బడ్జెటు సమావేశాలు పూర్తయ్యేలోగానే పూర్తి చేయండి.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ః క్యాబినెట్ సబ్ కమిటీ మొట్టమొదటి సమావేశములో కూడా విగ్రహాలను పెట్టడం నియంత్రిస్తే బాగుండేది, ఎందుకు నియంత్రించలేకపోయారు మొదలైన వివరాలతో సంపూర్ణంగా అన్ని జిల్లాలనుంచి సమాచారాన్ని తీసుకొని రెండవ సమావేశానికి రావాలని ఆదేశించడం జరిగింది. ప్రభుత్వంకూడా దీనిపట్ల కఠినంగా వ్యవహరించాలనే నిర్ణయానికి వచ్చింది. భవిష్యత్తులో కూడా ఎవరూ విగ్రహాలను పర్మిషన్ లేకుండా పెట్టకుండా తగిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని తమ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

మ 12.00

శ్రీ నారదాసు లక్ష్మణ రావు ః విగ్రహాలను పెట్టుకోనివ్వండి. విగ్రహాలను మేము గౌరవిస్తా మంటున్నాము.

మిస్టర్ ఛైర్మన్ ః ఇప్పుడు చెప్పింది మొదట్లో రికార్డులో వచ్చింది. It is their on record.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః సమాధానం చెప్పలేదు కదా అధ్యక్షా,

మిస్టర్ ఛైర్మన్ ః ఏమి సమాధానం చెప్పాలి? రిపోర్టు ఇస్తామన్నారు కదా. అన్నీ విచారించి సమాధానం చెప్తామన్నారు. ప్లీజ్ టేక్ యువర్ సీట్.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః విగ్రహాలు పోలీసు స్టేషన్‌లో ఉన్నాయా? లేవా? ఇవాళ నమస్తే తెలంగాణా పేపర్లో వచ్చింది.

MR. CHAIRMAN: Laxman Rao Garu. Please, take your seat. Please, take your seat. Otherwise I have to suspend……. that's all.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః తెలంగాణా విగ్రహాలను ఖైదు చేస్తున్నారు. అక్కడ ఏ విగ్రహాన్ని పెట్టుకోనివ్వడంలేరు. దేశానికి, రాష్ట్రానికి, మా ప్రాంతానికి ఏమీ చేయని విగ్రహాలు బోలెడు ఉన్నాయక్కడ. ఎందుకు? తెలంగాణా తల్లికి చరిత్ర లేదా? ఎవరి చరిత్ర వాళ్ళకు ఉన్నది. ఏమీ చేయని ఇందిరాగాంధీకి ఉన్నది. రాజీవ్ గాంధీకి ఉన్నది. అందరికీ ఉన్నది.

MR CHAIRMAN: Please, take your seat. Nothing will go on record. Don't try hijack the House. Don't try to hijack on summoning's...............

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః హైజాక్ ఎక్కడిది సార్.

మిస్టర్ ఛైర్మన్ ః చదువుకున్న వాళ్ళు గ్రాడ్యుయేట్స్ కానిస్టిట్యుయెన్సీ నుండి ఎన్నికైన వాళ్ళు I never expect this.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః సమాధానం చెప్పాలి మీరు.

మిస్టర్ ఛైర్మన్ ః ప్రొద్దున అడ్జర్న్‌మెంట్ మోషన్ డిసెలౌ చేసిన తరువాత కూడా I allowed you to speak. ఆ తరువాత ఫస్ట్ వ్యూలో చెప్పారు. దాని గురించి మంత్రి సమాధానం చెప్తానన్నారు. I am not allowing, you are trying to hijack the House.

(అంతరాయం)

MR. CHAIRMAN: I will take a serious view and go through the records. I will initiate the action against you. What is this? ప్రభుత్వం తెలుగు తల్లి గురించి గానీ, కొమురం భీం గురించిగానీ మిగతా ఏ విగ్రహాలు గురించి గానీ సమగ్రంగా ఉప సంఘం ముందు కూడా పెట్టి, సమాచారం వచ్చిన తర్వాత before this session closing day, I will come to this House అది లేకుండా విలువలైన సభా సమయాన్ని వృధా చేస్తున్నారు.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః నేను ఎప్పుడూ కూడా సభా సమయాన్ని వృధా చేయలేదు.

MR. CHAIRMAN: Laxman Rao Garu. Please, take your seat. You are testing my patience and also wasting precious time of the House. ఈ రోజు అయితే చేశావు. నా లిబర్టీని, నా లీనియన్స్‌ను వేస్ట్ చేశారు. మంత్రిగారు సమాధానం చెప్పినా ఇంకా చెప్పాలట. కొమురం భీం,

తెలుగుతల్లి గురించి వచ్చింది. ఎల్‌కేజీ చదువుతున్నావా? యూకేజీ చదువుతున్నావా? ఏం నేర్చుకున్నావు? తెలుగు తల్లి అంటే నీకన్నా మాకు ఎక్కువ గౌరవముంది.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః తెలుగుతల్లి కాదు సార్. తెలంగాణా తల్లి అదే నా బాధ.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః అందరి తల్లుల్ని గౌరవిస్తాము. గౌరవించలేదా? You are wasting precious time of the House.

## ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలో ఇనుప ఖనిజ త్రవ్వకం

**ప్రశ్న నెం.5874 (76)**

శ్రీ జూపూడి ప్రభాకర రావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, మర్లపాడు గ్రామంలో ఇనుప ఖనిజాన్ని త్రవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా ;

ఆ) గత ప్రభుత్వం ఈ విషయంలో చర్యలను ప్రారంభించిన విషయం వాస్తవమేనా ;

ఇ) అయితే, వాటి వివరాలేమిటి ?

**సమాధానం**

**గౌరవనీయులు గనులు, భూగర్భ శాఖ మంత్రి**

**(శ్రీమతి గల్లా అరుణ కుమారి)**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం కొణిజేడు గ్రామంలోని 769 సర్వే నంబరు, మర్లపాడులోని 388/సి, కందులూరులోని 420 సర్వే నెంబర్లు గల గ్రామాలు, ఒంగోలు మండలం సర్విరెడ్డి పాలెంలోని 208 సర్వే నెంబరు, ఎర్రజర్ల గ్రామంలోని 418 సర్వే నెంబరులో గల 1248.26 ఎకరాలు పైగా విస్తీర్ణాన్ని 27-04-2009 తేది గల పరిశ్రమలు, వాణిజ్యం (ఎం.II) శాఖ జిఓఎంఎస్ నెం: 95 ద్వారా ఇనుప ఖనిజం త్రవ్వకానికి మెస్సర్స్, ఆంధ్రప్రదేశ్ ఖనిజ అభివృద్ధి కార్పోరేషన్ లిమిటెడ్‌కు గనుల త్రవ్వకం లీజును మంజూరు చేయడమయింది. సదరు లీజును కొన్ని షరతులకు లోబడి, 13-05-2009 తేది గల, పరిశ్రమలు, వాణిజ్యం (ఎంII) శాఖ జిఓఎంఎస్ నెం: 101 ద్వారా మెస్సర్స్ ఒంగోల్ ఐరన్ ఓర్ మైనింగ్ కంపెనీ లిమిటెడ్‌కు ఉపలీజుకు ఇవ్వడమయింది. కేంద్ర ప్రభుత్వం పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ ఆమోదించి, పర్యావరణ సంబంధమైన అనుమతి జారీ చేసి, గ్రామ పంచాయతీతో సహా సంబంధితులందరి నుండి అనుమతి లభించిన అనంతరం ప్రాజెక్టు కార్యకలాపాలు ప్రారంభించడమవుతుంది.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ( నామినేటెడ్ ) ః ప్రకాశం జిల్లా మర్లపాడు గ్రామంలో ఇనుప ఖనిజం ఉన్నదనే సమాచారం ఆధారంగా జిల్లా కలెక్టరు గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులు ఈ గ్రామానికి వెళ్ళినపుడు ఆ గ్రామంలో ఉన్న ప్రజలందరూ కూడా తిరగబడి మొత్తం నాలుగైదు గ్రామాలలో, ఆ గ్రామాల పేర్లు మేడం గారు చదివారు కాబట్టి నేను సమయాన్ని వృధా చేయదలచుకోలేదు. ''మరిగిన మర్లపాడు, ఉక్కుపోతను సహించబోమన్న ప్రజలు, పోలీసుల సహాయంతో తప్పించుకున్న కలెక్టరు, డి.ఎస్.పి, అధికారుల దిగ్బంధం'' అనే విషయాలను ప్రధానంగా మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

'ఒంగోలు ఐరన్ స్పాంజ్' అనే ప్రైవేటు కంపెనీకి సబ్ లీజ్‌కు ఇవ్వడం జరిగింది. సింటెక్స్ అనే ఇంకొక కంపెనీ కూడా రావడం జరిగింది. మేము ఈ గనులు ప్రారంభిస్తామని అంటున్నారు. ప్రాజెక్టు మొదలైందని మంత్రిగారు అంటున్నారు. కానీ పర్యావరణ అటవీశాఖ, కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండానే ప్రారంభించారా? స్పాంజ్ ఐరన్‌ను మీరు ఎవరికి, ఎప్పుడు ఇచ్చారు? ఇచ్చిన తరువాత మీరు

చేయాల్సిన పద్ధతులేమిటి? ఇవన్నీ లేకుండా దొంగచాటుగా ఈ ప్రభుత్వంగానీ, గత ప్రభుత్వంగానీ ఎవరో ఒకరికి కట్టబెట్టడం జరిగింది. మిడిల్‌మ్యాన్‌ను తీసుకొని ఆ గ్రామంలోకి ఒక దండయాత్ర చేసినట్లుగా చేసి కలెక్టరుగారిని తరిమి కొడితే ఆయన దొంగదార్లో వేరే కారెక్కి వెళ్ళిపోవడం జరిగింది. ఒక మహిళ స్పృహ తప్పి పడిపోయింది. ఒక హోంగార్డు చనిపోయాడని పుకార్లు వస్తే గ్రామమంతా పరిగెడితే కలెక్టరుగారు అడ్రస్ లేకుండా పారిపోయారు. ఈ పరిస్థితులలో నాలుగైదు గ్రామాలలోని ప్రజలను భయభ్రాంతులను చేసి ఇనుప ఖనిజాన్ని వెలికి తీయదలచుకున్నారా? నా ప్రశ్నకు ఎక్కడా సమాధానం రాలేదు సార్. పేపర్ కటింగ్‌లు చాలా ఉన్నాయి. ఈ సంఘటనలన్నీ మీ దృష్టికి పంపుతున్నాను. లోకల్ బాడీ క్లియరెన్స్ లేకుండా how the Collector has initiated the activity? Government has given reply stating that the project will be started. But, the activity has already started. Who knows what is happening?

శ్రీమతి గల్లా అరుణ కుమారి (చంద్రగిరి ) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రారంభిస్తామని మంత్రిగారు చెప్పారన్నారు. కానీ ప్రారంభిస్తామని చెప్పలేదు. పర్యావరణ అనుమతి కొరకు పబ్లిక్ హియరింగ్ చేపట్టడం జరిగిందనీ, పర్యావరణ అనుమతి రాకపోతే మైనింగ్ ప్రారంభించబడదు అని చెప్పడం జరుతోంది.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః అధ్యక్షా, సమాధానమే రాలేదు. దాదాపు పదమూడు వేల ఎకరాలు. పర్యావరణ క్లియరెన్స్ ప్రజలను అడిగి తీసుకుంటారా? అక్కడ ఒక డిపార్టుమెంట్ ఉంది. Department should acquire all the answers. అటవీశాఖ క్లియరెన్స్, సెంట్రల్ గవర్నమెంట్ క్లియరెన్స్ వచ్చిందా? లేదు? ఇవన్నీ లేకుండా ఒంగోలు ఐరన్ వాళ్ళకి ఈ ప్రాజెక్టు అప్పగించారు. వాళ్ళు ఇంకొకరికి సబ్ లీజ్‌కు ఇచ్చారు.

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః అధ్యక్షా, ఇంతవరకూ ఎవరికీ అనుమతి ఇవ్వలేదు. ఇంతకుముందు కూడా నేను అదే క్లియర్‌గా చెప్పడం జరిగింది. వాతావరణ కాలుష్యం, భూగర్భ జలాలు అడుగంటుతాయని, పశువులకు మేతకు ఇబ్బంది, వాహనాలు తిరగడం వల్ల గ్రామంలో సమస్యలు వస్తాయని కలెక్టరుగారు, ఇతర అధికారులు వెళ్ళినపుడు గ్రామస్తులందరూ వ్యతిరేకించడం జరిగింది. మైనింగ్ ప్రాజెక్టులో ఉన్న కాలుష్యాన్ని నివారించడానికి కంట్రోల్ బ్లాస్టింగ్‌తోపాటు, వాటర్ స్ప్రింక్లర్స్ ద్వారా దుమ్ము, ధూళిని నివారించడం, 30 మీటర్ల వరకు గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేసి చెట్లన్నీ నాటిస్తామని వాళ్ళు చెప్పడం జరిగింది. మైనింగ్‌కు అవసరమైన నీటిని పైప్‌లైన్ల ద్వారా గుండ్లకమ్మ రిజర్వాయర్ నుండి తీసుకువస్తామని, దీనివల్ల భూగర్భ జలాలు అడుగంటవని వాళ్ళు విశదీకరించడం జరిగింది. అదేవిధంగా ఆ గ్రామాలలోని విద్యా, వైద్య సౌకర్యాలన్నీ కూడా సంవత్సరానికి యాభై లక్షల రూపాయల నుండి ఒక కోటి రూపాయల వరకు వెచ్చిస్తామని చెప్పడం జరిగింది. కానీ ఖనిజ రవాణాకు రోడ్లు పాడైపోతాయని గ్రామస్తులు చెబుతున్నారని ఇందాక న్యూస్‌లో కూడా చదవడం జరిగింది. అక్కడ బైపాస్

రోడ్డు నిర్మించడంతోబాటు, ఖనిజ రవాణా వాహనాలకు స్ప్రింకల్లర్స్ అమర్చి తీసుకెళ్ళాలని నిర్ణయించడం జరిగింది. అయితే ఇంతవరకూ ఏ అనుమతి రాలేదు కాబట్టి ఎవరికీ, ఏ అనుమతి ఇవ్వడం జరగలేదు. అలాగే అటవీ భూములు కూడా అక్కడ ఏమీలేవు.

LCQ No. 77 (6070) SRI B. MOHAN REDDY, MLC

Will the Chief Minister be pleased to state:

a) Whether it is a fact that the Power is not being supplied continuously for 7 hours to the farmers in the state;

b) If so, the steps taken to over come this and see that the power is supplied continuously to farmers?

MINISTER FOR ENERGY (SRI PONNALA LAKSHMAIAH)
DEPUTIZING FOR THE CHIEF MINISTER:

a) Power is being supplied continuously for 7 hours to the farmers in the State to around 4000 Nos. 11KV feeders, out of the total of 9235 Nos. 11 KV agriculture feeders in the State.

b) Seven hours free power supply is being made in two groups as notified by the APDISCOMs. One group is given continuous power supply for 7 hours and the other group is given in two spells i.e., 4 hours and 3 hours. The groups are rotated every fortnight/week, so that each group gets continuous supply for 7 hours in 14 days in a month. Continuous supply for 7 hours to all the farmers in the State simultaneously is not technically feasible at present in the State due to grid contingency and power demand supply gap.

మ. 12.10

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, 7 గంటలు నిరంతరాయంగా రైతులకు విద్యుత్తు సరఫరా రావడం లేదు. మంత్రిగారు రెండు గ్రూపులుగా చేసి, 7 గంటలు ఒక గ్రూపుకు, మూడు గంటలు, నాలుగు గంటల చొప్పున మరొక గ్రూపుగా చేసి టోటల్‌గా 7 గంటలు ఇస్తామంటున్నారు. వాస్తవానికి వ్యవసాయానికి నిరంతరాయం నీటి సరఫరా అవసరం అవుతుంది. కానీ వేసవి కాలంలో వేడి వలన నీరు తొందరగా అట్టడుగుకు వెళ్ళిపోయే పరిస్థితి ఉంటుంది కాబట్టి రెండు గ్రూపులకు కూడా వరుసగా 7 గంటలు విద్యుత్తును ఇవ్వడం ద్వారా వారికి ఉపయోగంగా ఉంటుంది. అంతేకాదు, 9 గంటలు ఇస్తామని గతంలో ప్రకటన చేశారు. వాస్తవంగా ఉచిత విద్యుత్‌తోనే రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందనే విషయాన్ని మీ ద్వారా మంత్రిగారికి గుర్తు చేస్తున్నాను. కాబట్టి వ్యవసాయం చేసే రైతులకు విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అంతేగాకుండా, ఈ

7 గంటలు కూడా వరుసగా రావడం లేదు, ఈ విషయం మంత్రిగారికి కూడా తెలుసు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక రైతులు అయోమయంలో పడుతున్నారు. అంతేగాకుండా, లో ఓల్టేజ్ ఉండడం వలన మోటార్లు కూడా కాలిపోవడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది కాబట్టి విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ( జనగాం ) : అధ్యక్షా, నేను ఇచ్చిన సమాధానంలోనే చాలా స్పష్టంగా చెప్పాను. Grid Contingency and Power Demand కారణాల వల్ల రాష్ట్రం అంతటా ఉన్న వ్యవసాయ ఫీడర్లు అన్నింటికీ నిరంతరాయం విద్యుత్ ఇవ్వడానికి వీలు కాదని, సుమారు 4,000 ఫీడర్లలో 7 గంటలు ఇస్తూ, మిగతా 5,000 ఫీడర్లలో రెండు దఫాలుగా ఇచ్చే అవకాశాన్ని పరిశీలించి, తద్వారా దీనిని మానిటర్ చేయడం జరుగుతోంది. ఉదాహరణకు నిన్నటి రోజున 4,421 ఫీడర్లలో నిరంతరాయంగా 7 గంటలు ఇవ్వడం జరిగింది. అదే నాలుగు గంటలు, మూడు గంటల చొప్పున రెండు విడతలుగా 4,712 ఫీడర్లలో ఇవ్వడం జరిగింది. సాంకేతిక కారణాల వల్ల 9,235 ఫీడర్లలో 55 వాటికి మాత్రమే రెండు దఫాలకంటే రెండు, మూడుసార్లు ఇచ్చే పరిస్థితి నెలకొంది. ఎక్కడైతే 7 గంటలకన్నా తక్కువ విద్యుత్‌ను ఇస్తున్నారో, వాటిని మరుసటి రోజు దానిని పూర్తి చేసేవిధంగా ప్రయత్నం చేస్తున్నాము. దీనిని కంప్యూటర్ ద్వారా మానిటరింగ్ చేస్తున్నాము. వీటికి సంబంధించి రాష్ట్రం అంతా ఈ కార్యక్రమం సక్రమంగా జరుగుతున్నదా లేదా అని తెలుసుకోవడానికి విజిలెన్స్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. 7 గంటల విద్యుత్ సరఫరా ఏ ప్రాంతాలలో అయితే రాలేదో, వాటికి సంబంధించిన వివరాలను కనుక గౌరవ సభ్యులు ఇచ్చినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ప్రభుత్వం తప్పనిసరిగా 7 గంటలు విద్యుత్‌ను ఇవ్వడానికి చేసే ప్రయత్నంలో అన్ని రకాలుగా సాంకేతికంగా కూడా దీనిని పర్యవేక్షించడం జరుగుతోంది. ఉదాహరణకు విజిలెన్స్ స్క్వాడ్‌ల ద్వారా 28-08-2011 నుండి 12.02-2012 వరకు మొత్తం 9,235 ఫీడర్లలో, 2,442 ఫీడర్లకు ఆకస్మిక తనిఖీలు జరిపి ఈ 35 రోజుల సరఫరాలో ఏ మేరకు లోటుపాట్లు జరిగాయనే దానిపై కూడా సర్వే చేయడం జరిగింది. ఎట్టి పరిస్థితులలోనూ, ప్రభుత్వం 7 గంటలు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. సాంకేతిక కారణాల వలన ఏమైనా ఇబ్బందులు ఎదురైతే దానిని తరువాత పూర్తి చేయడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

**జి.హెచ్.ఎమ్.సి.లో చెట్లు నాటుటకు నిధులు**

ప్రశ్న నెం. 6224 (78)

శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) హైదరాబాదు మహానగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెట్లు నాటే కార్యక్రమంలో గత కొద్ది సంవత్సరాలుగా కోట్లాది రూపాయలు దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా;

ఆ) ఏరియల్ సర్వే సందర్భంగా, అటవీ శాఖ అధికారులు ఈ విషయాన్ని నిర్ధారించిన విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ః (శ్రీ ఎం. మహీధర్ రెడ్డి)

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాదును స్థాపించాక సుమారు 10 లక్షల మొక్కలు నాటి దివంగత నేత ముఖ్యమంత్రి డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు, ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు దీనిని అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ మొక్కలను పాఠశాలల్లో కానీ, రోడ్ల ప్రక్కన గానీ, పార్కులలో కానీ నాటితే, ఎక్కడ నాటారు, ఎన్ని నాటారు? ఈ మొక్కలకు ట్రీ గార్డ్స్ అనేవి పెట్టాలి. అవి పెట్టారా? పెడితే ఎన్ని పెట్టారు? పెట్టకపోతే ఎందుకు పెట్టలేదు. అటవీ శాఖ వారు ఏరియల్ సర్వే చేయలేదని అంటున్నారు, ఎందుకు చేయలేదు?

మెట్రో రైలు వలన, విద్యుత్ లైన్లకు సంబంధించి సుమారు 4,000 పెద్ద పెద్ద వృక్షాలను నరికివేశారు. ఈ నరికివేతకు సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఉదాహరణకు జూబ్లీ బస్ స్టేషన్ ప్రాంతంలో కొన్ని చెట్లను నాటి, తిరిగి వాటిని నరికివేయడం జరిగింది. దానివలన ఎంతో నష్టం జరుగుతున్నది. కావున ఈ అంశాలకు సంబంధించి మంత్రిగారు సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, గత ఐదు సంవత్సరాల కాలంలో 7,41,145 మొక్కలను సుమారుగా రూ. 6 కోట్ల 67 లక్షలు ఖర్చు పెట్టి నాటడం జరిగింది. టెండర్ల ద్వారా 'ఇ-ప్రొక్యూర్‌మెంట్ సిస్టంలో 'ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. బాగా ఎదిగిన మొక్కలన్నింటిని

జిహెచ్ఎంసీ వారి ఆధీనంలో వివిధ జోన్లలో ఉన్న 11 నర్సరీల ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఇందులో థర్డ్ పార్టీలన్నీ వీటిపై వెరిఫికేషన్ చేయుటకు హార్టీకల్చర్ కమీషన్ గారు దీనికి గౌరవ ఎక్స్ అఫీషియో కన్వీనర్‌గా ఉన్నారు. ఇందులో రిటైర్డ్ అగ్రికల్చర్ మరియు హార్టీ కల్చర్ అధికారులు ఎటువంటి లాభాదాయం లేకుండా వారందరూ ఇందులో పనిచేయడం జరుగుతోంది. వారు ఇచ్చిన నివేదికల ప్రకారంగా యావరేజ్‌గా 87 శాతం పై చిలుకు ఈ మొక్కలన్నీ బ్రతికి ఉన్నాయి.

అలాగే, వీటికి సంబంధించి జిహెచ్ఎంసి 90 శాతం సర్వే ఉండేటట్లుగా ఈ టెండరుదారులందరినీ మొదటి నుండీ ఇన్‌సిస్ట్ చేయడం జరుగుతోంది. ఏదైనా కారణాల చేత మొక్కలు చనిపోయినట్లయితే, వాటికి సంబంధించి మొక్కలు రీ ప్లేస్ చేసే కార్యక్రమం కానీ, సంబంధిత కాంట్రాక్ట్ చేపట్టి వాటిని సంరక్షించవలసిన బాధ్యత వారి మీద ఉంది. దీనికి గాను, మనకు థర్డ్ పార్టీ రిపోర్టు వచ్చేంతవరకూ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ వారు కూడా రాండమ్ సర్వే నిర్వహిస్తున్నారు. ఈ రిపోర్టులన్నీ మనకు అందిన తరువాతనే వారందరికీ పూర్తి పేమెంట్ ఇవ్వడం జరుగుతోంది. దీనికి సంబంధించి అటవీ శాఖ ఏరియల్ సర్వేకి సంబంధించి మా దగ్గర ఎటువంటి సమాచారం లేదు. అది అటవీ శాఖ వద్ద ఏమైనా సమాచారం ఉండవచ్చేమోనని గౌరవ సభ్యులు గమనించాలని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, అనధికారికంగా ఎవరైతే చెట్లను నరుకుతున్నారో, దానికి సంబంధించి నష్టం జరుగుతున్నది కాబట్టి వీటికి సంబంధించి కూడా రైడ్స్ జరుపుతున్నాము. వీటికి సంబంధించి ఇంతవరకూ ఫైన్ల రూపంలో సుమారు 1,79,000లను ఇంపోజ్ చేయడం జరిగింది. దీనికి సంబంధించి ఎంత ఫైన్ వేయాలనే దానిపై అటవీ శాఖ సూచనలను కూడా తీసుకుని జరిమానా వేయడం జరుగుతోంది.

గౌరవ సభ్యులు కోట్లాది రూపాయలు దుర్వినియోగం అన్నారు, ఇందులో పెట్టిన ఖర్చే సుమారు రూ.6 కోట్ల 67 లక్షలు. ఇందులో కోట్లాది రూపాయలు అనే ప్రశ్నకు తావు లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, మెట్రో రైలు వలన అనేక వృక్షాల నరికివేస్తున్నారు. వాటి స్థానంలో వేరే చెట్లను నాటుతున్నారా, లేదా? మంత్రిగారు కోట్లాది అంటే, ఒక కోటి దాటితేనే కోట్లాది అవుతుంది కదా. అందుకే ఆ ప్రశ్న వేశాము.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, ట్రీ గార్డ్స్‌కు సంబంధించి గత మూడు సంవత్సరాల నుంచి ఎటువంటి ట్రీ గార్డ్స్‌ను మనం పర్‌చేజ్ చేయలేదు. కానీ, 2007-08లో రూ.18కోట్ల 23 లక్షల రూపాయలతో సుమారు 3 లక్షల ట్రీ గార్డ్స్‌ను కొనుగోలు చేయడం జరిగింది. అటు తరువాత ఎటువంటి

ట్రీ గార్డ్స్‌ను పర్‌చేజ్ చేయడం జరగలేదు.  అలాగే బెటర్ ట్రాన్స్‌పోర్ట్ కోసం మెట్రో రైలు ప్రాజెక్టు వారు చెట్లను తీసివేస్తుంటే, ఆ ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి మొక్కలను రీ లొకేట్ చేసే విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.  వీటికి సంబంధించి గతంలో కోర్టు ఆదేశాలు కూడా ఉన్నాయి.  ఆ విధంగా పెకలించి, వాటిని భద్రపరచి ఆ మొక్కలను వేరే చోట నాటడం జరుగుతోంది.

MR. CHAIRMAN: LCQ No. 6087 (79) is postponed at the request of the Members.

***మ.12.20***

MR CHAIRMAN:  Now, Question No. 6281 (80).

**<u>వెనకబడిన జిల్లల్లో మానవ వనరుల అభివృద్ధి –</u>**

ప్రశ్న నెం.6281(80)

శ్రీ యెల్లారెడ్డిగారి శివరామి రెడ్డి,  ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఇందిర క్రాంతి పథం, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

అ. రాష్ట్రం లోని వెనుకబడిన జిల్లాలలో మానవ వనరుల అభివృద్ధి కోసం యువతకు ఏదైన ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా ;

ఆ. అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

<u>సమాధానం</u>

**గౌరవనీయ ఇందిర క్రాంతి పథం, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ మంత్రి**

**(శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి)**

అ. అవునండీ

ఆ. 1. నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి, ప్రయివేటు రంగంలోని ఉద్యోగాలలో వారిని నియమించే ఉద్ధేశ్యంతో ప్రభుత్వం 'రాజీవ్ యువ కిరణాలు' కార్యక్రమాన్ని ప్రకటించింది.

2. 2014 నాటికి ప్రయివేటు ఉద్యోగాలలో 15 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించాలని ప్రతిపాదించడమయింది.

3. దీనిని అమలు పరిచే నిమిత్తం ప్రభుత్వం, 9 మంది క్యాబినేట్ మంత్రులు, ముఖ్య కార్యదర్శులు, 10 మంది పరిశ్రమ, విద్యారంగం ప్రతినిధులతో గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన రీక్వాప్ (ఆంధ్రప్రదేశ్ రాజీవ్ విద్యా, ఉపాధి కల్పన మండలి) ను ఏర్పాటు చేసింది. రీక్వాప్ విధాన పరమయిన మార్గ దర్శకత్వాన్ని సమకూరుస్తుంది.

4. మిషన్ తరహాలో 'రాజీవ్ యువ కిరణాల' ను అమలు పర్చేలా చూడటానికి ఒక ప్రత్యేక రాష్ట్ర స్థాయి సొసైటీ రీమ్యాప్ (ఆంధ్రప్రదేశ్ రాజీవ్ విద్యా, ఉపాధి కల్పన మిషన్) ను ఏర్పాటు చేయడమయింది.

5. అన్ని వర్గాల ప్రజల అవసరాలను తీర్చడానికి మురికి వాడలలో నివసిస్తున్న గ్రామీణ, పట్టణ యువతకు, నిరుద్యోగులయిన ఐటిఐ, సాంకేతిక, ఇతర పట్ట భద్రులకు, మైనారిటీలకు చెందిన యువతకు, వికలాంగులకు సర్వీసులను సమకూర్చడానికి 'రీమ్యాప్' క్రింద 7 సబ్-మిషన్లను ఏర్పాటు చేయడమయింది.

6. సబ్-మిషన్లు అన్నింటికి నిధుల సమీకరణ లోటును తీర్చటానికి నైపుణ్య అభివృద్ధి నిధిని ఏర్పాటు చేయడమయింది.

7. జిల్లా స్థాయిలో, కలెక్టరు చైర్మన్‌గా జిల్లా ఆర్‌వైకె కమిటీని ఏర్పాటు చేయడమయింది.

8. యువతకు కౌన్సిలింగ్ చేసి / మార్గదర్శకంగా వుండటానికి, కార్యక్రమ అంశాలన్నింటిపై వారికి సమాచారాన్ని సమకూర్చడానికి ప్రతి జిల్లా ప్రధాన కార్య స్థానంలో ఆర్‌వైకె సదుపాయ కల్ప న కేంద్రాలను ప్రారంభించడమయింది.

శ్రీ యెల్లారెడ్డిగారి శివరామి రెడ్డి ( స్థానికసంస్థలు ) : అధ్యక్షా! రీమ్యాప్ అనే దానిమీద 7 సబ్‌మిషన్‌లను ఏర్పాటు చేశాము అని చెపుతున్నారు. రాజీవ్ యువ కిరణాలు పెట్టడం చాలా సంతోషం. కాకపోతే శిక్షణ మాత్రం జిల్లా హెడ్ క్వార్టర్లలోనే ఇస్తున్నట్టున్నారు. కాన్‌స్టంట్ హెడ్ క్వార్టర్లలో కూడా ఇవి ఏర్పాటు చేసే అవకాశం ఏమైనా ఉన్నదా. అలాగే బాలికలు కూడా చాలామంది (10 వ తరగతి డిస్కంటిన్యూ అయిన వాళ్ళు కానీ ఆ పైన కానీ) ఉన్నారు. ఈ టైలరింగ్ శిక్షణను మండల హెడ్‌క్వార్టర్లలో కూడా ఏర్పాటు చేస్తే లోకల్ ప్రాంతాలలో ఉపాధి కల్పించే అవకాశం ఉంటుంది కాబట్టి ఇక్కడ బాలికలకు మండల హెడ్ క్వార్టర్ల లోనో, పెద్ద పెద్ద గ్రామాలలోనో టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి, వారికి ఉపాధి కల్పించే అవకాశం ఏదైనా ఉందా? అలాగే యువకులకు కూడా ప్రతి కానిస్ట్యుయెన్సీ హెడ్ క్వార్టర్లలో కానీ, మండల హెడ్ క్వార్టర్ల లో కానీ ట్రైనింగ్ సెంటర్లు పెట్టి వారికి అక్కడే ఉపాధి కల్పించే అవకాశాలు ఏమైనా ఉన్నాయా. ఇతర ప్రాంతాలకు పోవడానికి చాల మంది ఇష్ట పడటం లేదు. లోకల్‌గానే ట్రైనింగ్ సెంటర్లు పెట్టే ఏర్పాటు చేయండి.

శ్రీమతి వి.సునీత లక్ష్మారెడ్డి ( నర్సాపూర్ ) : అధ్యక్షా! గౌరవ సభ్యులు అడిగిన దానికి 7 సబ్‌మిషన్ల ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగులైన యువకులకు స్కిల్ డెవపప్‌మెంట్ కోర్సెస్ క్రింద శిక్షణ ఇచ్చి డిమాండుకు తగ్గట్టుగా వారికి ఇండస్ట్రీలలోకానీ లేకపోతే ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ఉద్యోగాలు ఇప్పించే విధంగా మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ గారి నాయకత్వంలో ఆగస్టు, 2011వ సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. 2014-15 సంవత్సరం నాటికి దాదాపు 15 లక్షల మంది నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ కిరణాలు ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. యువకులు ముందుగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవడం జరుగుతుంది. రిజిస్టరు చేసుకున్న వారిని గమనించి 10 వతరగతి, ఇంటర్, డిగ్రీ కి సంబంధించిన వారిపైనే ప్రధానంగా దృష్టి ని కేంద్రీకరించి, డైరెక్టు ప్లేస్‌మెంటు వున్న వారికి, డైరెక్టుగా అవకాశాన్ని కల్పించడం లేకపోతే ఏదైనా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సెస్ అవసరం ఉంటే, ఆ కోర్సెస్ ట్రైనింగ్ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని చెప్పి తెలియచేస్తున్నాను. దీని కోసం మన రాష్ట్రంలో 1108 ట్రైనింగు సెంటర్లను గుర్తించి ఇప్పటి వరకు దాదాపు 43,05,15 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. కేవలం జిల్లా హెడ్ క్వార్టర్లలో మాత్రమే ట్రైనింగ్ సెంటర్లు నడుస్తున్నాయని చెపుతున్నారు. కానీ ట్రైనింగ్ పార్టనర్లను గుర్తించి, వారు నియోజకవర్గ స్థాయిలో ఈ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. మండల హెడ్ క్వార్టర్లలో ముఖ్యంగా బాలికల కోసం టైలరింగ్ సెంటర్లను ఏర్పాటు చేయమని కోరుతున్నారు. వాటి కోసం తప్పకుండా ప్రయత్నం చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ యెల్లారెడ్డిగారి శివరామి రెడ్డి: అధ్యక్షా! ఉరవకొండ సెంటర్ పెట్టడానికి చాలా సార్లు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు ఉరవకొండ కానిస్టిట్యుయన్సీలో ఎటువంటి ట్రైనింగ్ సెంటరు కూడా ప్రారంభించిందిలేదు. దానికి ఏమయినా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉందా.

శ్రీమతి వి.సునీత లక్ష్మారెడ్డి: అధ్యక్షా! రిజిస్టరు చేసుకున్న వారికి కాటగిరీ వైజ్‌గా, డిపార్టుమెంటు వైజ్ గా గుర్తించి, ట్రైనింగ్ పార్టనర్స్ క్రింద వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఉరవకొండ కు సంబంధించి ఏదైనా అవకాశం ఉంటే తప్పకుండా చేయడం జరుగుతుంది. లేదంటే ఉమన్ & చైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా కూడా వారిని చేర్చు కోవడానికి అవకాశం ఉంటుందని గౌరవ ఎం.ఎల్.సి సభ్యులకు తెలియచేయడం జరుగుతుంది.

MR CHAIRMAN: Now, we will go for Tea Break.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! మినిస్టరు గారి చేత స్టేట్ మెంట్ ఇప్పిస్తే, దాని మీద చర్చ ఉంటుంది కాబట్టి, రేపుగానీ ఎల్లుండి గానీ పోస్టు చేయాల్సి ఉంటుంది. మళ్ళీ మనకు సెలవులు వచ్చేస్తాయి. బడ్జెట్ మీద పోట్ల నాగేశ్వర్ రావు గారు మాట్లాడతారు. బడ్జెట్ మీద ఇవాళ ఇనీషియేట్ చెయ్యండి. అది కంప్లీట్ చేయండి.

MR CHAIRMAN: That is what I am saying. After Tea Break we will again reassemble then the Minister will give the Statement. The Minister is ready to give his statement.

Now, the House is adjourned for 10 minutes Tea break.
(Then the House adjourned at 12.28 noon).

12.50pm

**(AFTER TEA BREAK, THE HOUSE REASSEMBLED AT 12.54 P.M.)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

---

MR. CHAIRMAN: Now presentation of Petitions. Seetha Ramulugaru.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, నల్గొండ పట్టణంలోని పాత బస్తీలో సిమెంటు రోడ్డులో ఉన్నటువంటి స్వర్ణకారులకు పాత కలెక్టరేట్ స్థలాన్ని కేటాయించమని అప్పటి ముఖ్యమంత్రి అయిన గౌరవ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు జీ.వో. నెం.324 రెవెన్యూ, (అసైన్‌మెంటు 4) తేదిః26.02.2009న ఆదేశాలివ్వడం జరిగింది. ఇట్టి స్థలాన్ని కేటాయింపులు చేసేటప్పుడు అనేక అక్రమాలు జరిగాయంటూ, ధనవంతులకే మరియు షాపులున్న వారికే కేటాయించారని పేద స్వర్ణకారులు జిల్లా కలెక్టర్ దృష్టికి

తీసుకురావడం జరిగింది. కలెక్టర్ గారు నల్గొండ ఆర్.డి.వో. గారిని విచారణకు ఆదేశించి ఉన్నారు. ఆర్.డి.వో. గారు నేటికి విచారణ చేపట్టలేదంటు తేదిః 30.08.2011న స్వర్ణకారులు తిరిగి కలెక్టర్ గారిని కలవడం జరిగింది. ఇప్పటి వరకు కూడా ఆర్.డి.వో. గారు ఎలాంటి విచారణ జరిపించలేదు, స్వర్ణకారులకు ఎలాంటి న్యాయం చేయలేదు. కావున అర్హులైన పేద స్వర్ణకారులకు పాత కలెక్టరేట్ స్థలంలో షాపుల కొరకు స్థలాలు కేటాయించేలా, తగిన ఆదేశాలు జారీ చేయగలరని కోరుతూ ఈ మెమోరాండంని నేను పాదయాత్ర చేస్తున్నటువంటి సందర్భంలో నల్గొండ పట్టణంలోని పాత బస్తీ వారు ఇచ్చినటువంటిదని తెలియజేసుకుంటున్నాను.

(పిటిషన్‌ను అందజేశారు.)

MR. CHAIRMAN: Now Statement to be made by the Minister for Agriculture on ACB Raids.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా,

మద్యం సిండికేట్ కేసులపై ఎసిబి నిర్వహించిన ఆకస్మిక తనిఖీలపై గౌరవ ముఖ్యమంత్రిగారి తరఫున రాష్ట్ర శాసన పరిషత్తులో గౌరవనీయులైన వ్యవసాయ, వ్యవసాయ సాంకేతిక మిషన్ శాఖ మంత్రిగారు చేయు వివరణ.

# మద్యం సిండికేట్ కేసులపై నివేదిక

1. 13-12-2011నాడు, ఏ.సి.బి వారు, నమ్మదగిన సమాచారం మేరకు, కరీంనగర్‌లో ఎక్సైజ్ శాఖకు చెందిన టాటా విక్టా వాహనమును ఆపి రూ.3,62,640/- నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ స్వాధీనం చేసుకున్న నగదుకు సరైన లెక్కలు సంతృప్తికరంగా చెప్పని కారణంగా ఈ నగదును ఎక్సైజ్ శాఖ వారు మద్యం షాపుల యజమానుల అనుకూల ప్రయోజనాలకు వారి నుండి వసూలు చేసిన దానిని లంచంగా అనుమానించడమైనది. ఈ మేరకు ఏ.సి.బి వారు 14-12-2011న క్రైమ్.నెం. 15/ఆర్.సి.ఓ-ఏ.సి.బి-కె.ఎన్.ఆర్/2011 అండర్ సెక్షన్ 13(1) (ఎ) మరియు (డి) ఆఫ్ పి.సి యాక్ట్, 1988 సెక్షన్.34, 120బి ఐ.పి.సి మరియు సెక్షన్ 41(1) (ఎ) మరియు 102 ఆఫ్ సి.ఆర్.పి.సి క్రింద కేసులు నమోదు చేశారు.

2. రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్స్‌కు చెందిన అధికారులు అక్రమంగా ఈ నగదును వసూలు చేసినట్లుగా విచారణలో కనుగొనడమైనది. కరీంనగర్ జిల్లాకు చెందిన కొందరు మద్యం షాపు యజమానులు ఒక సిండికేట్‌గా ఏర్పడి వారు ఎక్సైజ్ చట్టంలోని నిబంధనలు ఉల్లంఘించినప్పటికీ ఎక్సైజ్ అధికారులు వారిపై ఎటువంటి చర్య తీసుకోకుండా ఉండేందుకు ఈ నగదు చెల్లించినట్లుగా విచారణలో వెల్లడైనది.

3. ఈ రకమైన అక్రమ వసూళ్ళు ఇతర ప్రాంతాలలో కూడా జరిగినట్లు విచారణలో వెల్లడైనది. అందుచే, లభించిన సమాచారం మేరకు 13-12-2011 నుండి 17-12-2011 వరకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్ సిటీలలో గల 34 సిండికేట్స్ కార్యాలయాలలో ఏ.సి.బి వారు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనేక డాక్యుమెంట్లు, రికార్డులు స్వాధీనపరచుకోవడమైనది.

4. ఈ సోదాలకు సంబంధించిన, స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్లు/రికార్డులు ఏ.సి.బి కోర్టుకు సమర్పించగా ఏ.సి.బి కోర్టు వారు విచారణ నిమిత్తం ఏ.సి.బి వారికి తిరిగి ఇచ్చివేశారు. ఖాతా పుస్తకాలలో ఉన్న పద్దులను విశ్లేషించి, నివేదికలు తయారు చేసి, ఏ.సి.బి స్పెషల్ కోర్టు వారికి సమర్పించడమైనది.

5. స్వాధీనపరచుకున్న రికార్డులను పరిశీలించగా, మద్యం షాపులు/బార్ యజమానులు మద్యం సిండికేట్లను ఏర్పరచుకొని వ్యాపారం చేస్తున్నారు. ఈ సిండికేట్ల ప్రధాన ఉద్దేశం ఎం.ఆర్.పి. కన్నా ఎక్కువ రేట్లకు మద్యం అమ్మటం ద్వారా అధిక లాభాలు ఆర్జించడమే.

6. సిండికేట్‌లోని ముఖ్య నాయకుడు, మిగతా సభ్యుల నుంచి నగదు వసూలు చేసి, ఆ నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీస్‌కు సంబంధించిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు, ఇతరులకు పంపిణీ చేయడం జరిగిందని ప్రాథమిక పరిశీలనలో తెలిసింది.

7. రాష్ట్రంలో గల 6596 మద్యం షాపులలో కేవలం 350 షాపులకు సంబంధించిన సిండికేట్ కార్యాలయాలలో ఏ.సి.బి సోదాలు నిర్వహించింది. రికార్డులను విశ్లేషించిన అనంతరం, ఏ.సి.బి 23 కేసులను సెక్షన్ 7, 8, 12, 13 (1) (ఎ) (డి) ఆర్/డబ్ల్యూ 13(2) ఆఫ్ పి.సి యాక్ట్ 1988 మరియు సెక్షన్ 120బి, 34 మరియు 109 ఐ.పి.సి క్రింద కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినది.

8. పైన నమోదు చేసిన కేసుల ఆధారంగా 27-01-2012 నుంచి 08-02-2012 వరకు శ్రీకాకుళం, విశాఖపట్టణం, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, హైదరాబాద్ సిటీ, ఖమ్మం, కర్నూలు, ఆదిలాబాద్, వరంగల్, తూర్పు గోదావరి జిల్లాలలో వివిధ ప్రదేశాలలో సోదాలు నిర్వహించారు.

9. మద్యం సిండికేట్ల నుండి వరుసగా మామూళ్ళు, లంచాలు తీసుకోవడమే కాకుండా మద్యం వ్యాపారంలో పెట్టుబడులు పెట్టిన అధికారులు, తీవ్ర నేరాలు చేసిన ఇతరుల విషయంలో ఎక్కడెక్కడయితే స్వతంత్ర సాక్ష్యాలున్నయో, వారిపై ఏ.సి.బి తన దృష్టిని సారించింది. ఈ మద్యం వ్యాపారంలో అన్యాయంగా లాభాలు గడించే ఉమ్మడి ఉద్దేశంతో ఈ మద్యం సిండికేట్ల సభ్యులు అధికారులకు, వ్యక్తులకు తరచుగా మామూళ్ళు అందజేశారని ప్రాథమిక విచారణలో తేలింది.

10. వివిధ శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రయోజనాలతో నిమిత్తం లేకుండా తమ మరియు మద్యం సిండికేట్ మెంబర్ల అక్రమ సంపాదనే లక్ష్యంగా, తమ విధులను నిర్వర్తించకుండా, ఎక్సైజ్ చట్టాలను అమలు చేయకుండా, మద్యం వినియోగ దారులకు నష్టం కలిగించి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు.

11. రికార్డులలో నమోదు చేసిన ఎంట్రీలకు అదనంగా తగిన స్వతంత్ర సాక్ష్యాధారాలు లభ్యమైన కేసులలో అరెస్టులు చేయడం జరిగింది. నేరపూరితమైన కుట్ర, అభియోగము, సమిష్టి ఉద్దేశము, ప్రోత్సహించడము, నేర ప్రవర్తన మరియు నేర ప్రవృత్తి మొదలైన అభియోగాలను సెక్షన్ 7, 8, 12 మరియు 13 (1) (ఎ) (డి) ఆర్/డబ్ల్యూ 13 (2) పి.సి. యాక్ట్ 1988 మరియు సెక్షన్ 120బి, 34 మరియు 109 ఐ.పి.సి క్రింద ఇప్పటి వరకు 20 మంది సిండికేట్ సభ్యులను, 14 మంది అకౌంటెంట్లను మరియు గుమాస్తాలను, 8 మంది ఎక్సైజ్ ఉద్యోగులను అరెస్ట్ చేయడమైనది.

12. ఇప్పటి వరకు అరెస్టైన 24 మంది పెట్టుకున్న బెయిల్ పిటిషన్లు, నలుగురి (04) ముందస్తు బెయిల్ పిటిషన్లు, రెండు క్వాష్ (రద్దు) పిటిషన్లను ప్రత్యేక కోర్టులు తిరస్కరించడం జరిగింది. ఏ.సి.బి విశాఖపట్టణం కోర్టు వారు నలుగురు (04) ముద్దాయిలకు (అకౌంటెంట్లు) షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ, సిండికేట్ నాయకుల బెయిల్‌ను తిరస్కరించారు.

4

13. ఏ.సి.బి నిష్పక్షపాతంగా విచారణను జరుపుచున్నది. ఏ.సి.బి కృత నిశ్చయంతో ఎవరు దోషులో, ఎవరు నిర్దోషులో తేల్చడానికి స్వతంత్ర సాక్ష్యాధారాలు సేకరించడంలో తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తున్నది.

14. మా ప్రభుత్వము ఈ తనిఖీల ద్వారా సేకరించిన సమాచారంతో, అందరి సలహాలు పరిగణలోనికి తీసుకొని ఎక్సైజ్ విధానంలో మార్పులు తేవడం జరుగుతుంది.

15. ఏ.సి.బి. విచారణ పూర్తి అయిన తరువాత ప్రభుత్వము హోదా లేదా పార్టీతో సంబంధము లేకుండా తప్పు చేసిన ప్రతి ఒక్కరిపై కఠినమైన చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వము నిజాయితీగా, పారదర్శకతతో ప్రజల ప్రయోజనాల కోసమే కట్టుబడి ఉంది.

కన్నా లక్ష్మీ నారాయణ
మంత్రి వర్యులు
వ్యవసాయము మరియు అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్

1.0 p.m.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ( గుంటూరు వెస్ట్ ): అధ్యక్షా, మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసేదేమంటే – ఇదేదో ప్రతిపక్షాల ద్వారా బయటకు వచ్చింది కాదు, లేకపోతే మీడియా ద్వారా బయటకు

వచ్చింది కాదు. ఏసిబి తన బాధ్యతలను నిర్వర్తించడంలో భాగంగా దీన్ని కనుగొని, రాష్ట్రంలో ఉన్నటు వంటి ఎక్సైజ్ విధానంలో రాష్ట్రం మొత్తం మీద యంఆర్పిని నిక్కచ్చిగా అమలుపరచాలనే ప్రభుత్వ ఉద్దే శ్యంలో భాగంగా ఈరోజు ఇదంతా జరుగుతోంది. ఇది ప్రస్తుతం ప్రిలిమినరీ స్టేజీలో ఉంది. ఎంక్వైరీ జరు గుతోంది. అధ్యక్షా, సుప్రీంకోర్టు జడ్జిమెంటు ఒకటి వుంది.

I would read Supreme Court's Judgment in Jain Hawala case and in C.B.I V/s Shukla and others, wherein it is held thus –" Entries in the books of accounts, regularly kept in the course of Business are relevant. But, such statements will not alone be sufficient to charge any person with liability. That means, the Plaintiff cannot obtain a Decree by merely proving the existence of certain entries in his Books of Accounts, even-though, those books are shown to be kept in the course of Business. He will have to show, further by some independent evidence that those entries represent reasonable and honest transactions and that the monies were paid regarding those entries.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, స్టేటుమెంటు వరకు పరిమితం కావాలే గానీ మళ్లీ మంత్రిగారు ఎక్స్ట్రా చెబితే దాని మీద కూడా చర్చించాల్సి వుంటుంది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః ఎందుకు చెబుతున్నానంటే ..... యల్ఓపి గారిని రిక్వెస్ట్ చేసేదే మంటే, వన్ సైడెడ్ బుక్స్లో జరిగిన ఎంట్రీస్ను ఆధారంగా చేసుకుని.....

శ్రీ దాడి వీరభద్రరావుః స్టేటుమెంటును అధిగమించి మంత్రిగారు మాట్లాడితే మళ్లీ మాకందరికీ దాని మీద చర్చకు అవకాశం ఇవ్వాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః ఫస్ట్ యఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టుకు పెట్టిన విషయం, ఇంకా ఇది ప్రిలిమినరీ స్టేజీలోనే వుంది. ఏసిబి ఇంకా విచారణ చేయవలసి వుంది, ఏసిబి సోదాలు చేయవలసిన షాపులు జిల్లాల్లో thousands వున్నాయి. దీన్ని ఏసిబి కోర్టులో పెట్టడం జరిగింది. ఈ మధ్యన/రీసెంటుగా ఈ విషయం మీద ఒక పిల్ కూడా వేశారు. పదిహేను రోజుల లోపు స్టేటస్ రిపోర్టు సబ్మిట్ చేయాలని నిన్న ఏసిబి వారికి కోర్టు ఒక డైరెక్షన్ ఇచ్చింది. ఈ పరిస్థితుల్లో, వన్ సైడెడ్గా ఎవడో పుస్తకాల్లో రాసుకున్న దాన్ని ఆధారం చేసుకుని ఇంత పెద్ద హౌస్లో చర్చించడం సరైంది కాదు. అసెంబ్లీలో కూడా చూశారు, దీనిపై తొమ్మిది గంటల పాటు చర్చ జరిగింది, నాలుగు రోజుల పాటు అసెంబ్లీని స్టాల్ చేయడం జరిగింది. ఇంత పెద్ద హౌజ్లో ప్రస్తుతానికి దీని మీద ..... సమస్య తీవ్రంగా లేదనడం లేదు. కానీ this is not the stage అంటున్నాను. Let the inquiry be completed. `ఎంక్వైరీ పూర్తయిన తర్వాత, ఫైండింగ్స్ పూర్తిగా వచ్చిన తర్వాత, కోర్టు జడ్జిమెంటు వచ్చిన తర్వాత

దోషులు ఎవరైనా సరే పార్టీలకు, పదవులకు అతీతంగా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో హామీ ఇచ్చారు. దాని తర్వాత కూడా హైకోర్టులో పిల్ ఒకటి పడింది. ముందు ఏసిబి కోర్టు , ఆ తర్వాత ప్రస్తుతం హైకోర్టులో వుంది, అందుకే this is not the stage అంటున్నాను, వేరే అనడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో ఇంత పెద్ద హౌస్‌లో దాని గురించి చర్చించుకునే పరిస్థితి లేదు. ఎవరో తప్పులు చేసినటువంటి వ్యక్తులు కొన్ని ఎంట్రీస్ రాసుకుని , ఆ రాసుకున్న ఎంట్రీస్‌ను ఆధారంగా చేసుకుని, మనం ఈ హౌస్‌లో ఇంత సమయం వృధా చేసుకునే పరిస్థితి ఉండకూడదంటున్నాను. ఇది చర్చించే సమయం కాదు. Let the investigation be completed. Investigating agency వాళ్లు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. Cases are in the court, ఇది ప్రిలిమినరీ స్టేజీలో వుందని అంటున్నాను. సభ్యులను కోరేదేమంటే ఇన్వెస్టిగేషన్ ఫెయిర్‌గా నడవనీయండి. ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో interfere కాదని ముఖ్యమంత్రి గారు శాసనసభకు హామీ ఇచ్చారు. ఇన్వెస్టిగేషన్ ఫెయిర్‌గా నడవడానికి ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. ఇక్కడ కూడా ముఖ్యమంత్రిగారి మాటగా చెప్పమన్నారు. ఇన్వెస్టిగేషన్ ఫెయిర్‌గా కంప్లీట్ కానీయండి, ఆ తర్వాత వచ్చిన ఫైండింగ్స్‌ను బట్టి ఈ హౌస్‌లో చర్చ జరుపుకుందామని మీద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, అసెంబ్లీలో ఏదైతే స్టేటుమెంటు పెట్టారో దాన్నే మళ్లీ జిరాక్స్ కాపీలు తీసి ఇక్కడ పెట్టారు. ఇది పెట్టిన తర్వాత ఇప్పటికే కొన్ని డెవలప్‌మెంట్స్ జరిగాయి. ఆ డెవలప్ మెంటులో భాగంగానే హైకోర్టులో పిల్ వేయడం జరిగింది. ఆ విషయం మంత్రిగారు కూడా చెప్పారు. ఇవన్నీ కూడా స్టేటుమెంటులో incorporate చేయాలి కదా ! Incomplete statement ను హౌజ్‌లో ప్రజెంట్ చేస్తే ఎలా? కొన్ని ఓరల్‌గా, మరి కొన్ని రిటెన్‌గా చెప్పడం ఏమిటి? స్టేటుమెంటు ఇచ్చేటపుడు అది కన్సాలిడేటెడ్‌గా వుండాలి . కొన్ని ఓరల్‌గా, మరి కొన్ని రిటెన్‌గా చెప్పడం, ఇదంతా ఏమిటి? అక్కడ ఇచ్చిన స్టేటుమెంటును జిరాక్స్ కాపీలు తీసి మా ముఖాన కొట్టడం . అవన్నీ మాదగ్గర కూడా వున్నాయి, మళ్లీ ప్రత్యేకించి పెట్టడం ఎందుకు? ఆ రెండు, మూడు సెంటెన్స్‌లను కూడా స్టేటుమెంటులో యాడ్ చేస్తే as on date status వుందని తెలుస్తుంది.

మిస్టర్ ఛైర్మన్ః పిల్ నిన్ననే ఫైల్ చేశారు. Public Interest Litigation has beenwas filed yesterday only.

శ్రీ దాడి వీరభద్రరావుః అధికారులకు ఎంత సమయం పడుతుంది ఆ సమాచారాన్ని incorporate చేయడానికి?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః నేను మీ పర్మిషన్, సమయం తీసుకుని చెప్పడానికి కారణమదే, ప్రజెంట్ స్టేటస్ చెప్పింది కూడా దాని కోసమే.

మిస్టర్ ఛైర్మన్ః పిల్ లో గవర్నమెంటు రెస్పాండెంట్‌గా వుందా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః కోర్టు నుంచైతే ఇంకా ఏమీ డైరెక్షన్ రాలేదు. టివి లలో స్క్రోలింగ్ న్యూస్ చూడడం తప్ప ఇంకేదీ మాకు రాలేదు. ఎవరు వేశారో, ఎవరిని రెస్పాండెంటుగా పెట్టారో తెలియదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక జడ్జిమెంటును కోట్ చేశాను. దాని దృష్ట్యా గానీ, ఇప్పుడు హైకోర్టులో వున్న కేసు దృష్ట్యా గానీ, కేసు ఇన్వెస్టిగేషన్ దృష్టా గానీ, it is only in preliminary stage…. thousands వుంటే hundredsలో ఇంతవరకు వెరిఫికేషన్ చేయడం జరిగింది. Let the investigation complete in all the aspects. కంప్లీట్ అయిన తర్వాత, ఇన్వెస్టిగేటింగ్ ఏజన్సీ గవర్నమెంటుకు ఫైనల్ రిపోర్టు ఇచ్చిన తర్వాత, అప్పుడు మనం ఈ హౌస్‌లో చర్చ జరుపుకుంటే ఒక అర్థముంటుందని నా భావన, మీద్వారా గౌరవ సభ్యులను అదే కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, మొన్న సియం గారి సమక్షంలో జరిగిన బిఏసిలో కొన్ని సబ్జెక్ట్స్‌ను ఫైనలైజ్ చేయడం జరిగింది. ఈ సబ్జెక్టు కూడా అందులో ఇన్‌క్లూడై వున్నది. అందులో ఫస్ట్ సబ్జెక్టు క్రింద రావడం జరిగింది. బహుశా ఈరోజు దాన్ని సర్క్యులేట్ చేస్తారేమో! గవర్నర్ అడ్రస్ మీద చర్చ పూర్తయిన తర్వాత షార్ట్ డిస్కషన్స్ ప్రారంభిద్దామని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయం ప్రకారమే ఈరోజు నుంచే ఒక షార్ట్ డిస్‌కషన్ స్టార్ట్ కావాలి. కనీసం రేపైనా దీన్ని పోస్ట్ చేస్తే చర్చించవచ్చు. మినిస్టర్‌గారు వుంటారు కాబట్టి దీని మీద చర్చిండానికి అవకాశం ఉంటుంది.

మ.1.10

అధ్యక్షా, తరువాత సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఒక దానిని మంత్రి గారు ఇక్కడ రెఫర్ చేశారు. రెఫర్ చేస్తూ, ఆ ఎంట్రీస్ ఆధారంగా మనమెవరినీ కూడా బాద్యులను చేయలేమనేది చెప్పడం జరిగింది. ఇప్పుడేమో సిట్ వేశారు. మరల దర్యాప్తు జరుపుతున్నారు. ప్రీడిటర్‌మైండ్ జడ్జిమెంట్‌అని మంత్రి గారే చెపుతుంటే.. ఇక విచారణ ఎందుకు? ఇక సిట్ ఎందుకు? ఆ విచారణ దేని కోసం? We are directing the ACB Officials. ఈ విధంగా జడ్జిమెంట్ ఇవ్వు అని వాళ్లకు ప్రభుత్వం చెప్పే పరిస్థితిలో ఉంటే.. ఆ ఎన్‌క్వైరీ వేస్తే ఏమిటి? వేయకపోతే ఏమిటి? ప్రీ-డిటర్‌మైండ్‌గా జడ్జిమెంట్ చెప్పేసి, సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇలా ఉంది కాబట్టి ఈ విధంగా ఇవ్వండని అంటే ఏమనుకోవాలి? ప్రభుత్వాన్ని డైరక్షన్ ఇచ్చేయమనండి. ఈ ప్రకారంగా జడ్జిమెంట్ ఇవ్వమని వ్రాత పూర్వకంగా ప్రభుత్వం నుండి ఒక డైరక్షన్ ఇచ్చేయండి. లేదా, ఫెయిర్‌గా ఎన్‌క్వైరీ జరిపించే పరిస్థితి అక్కడ రావాలి. ఫెయిర్‌గా ఎన్‌క్వైరీ జరిపించడమనేది కుదరదు అన్నప్పుడు మనం డైరక్షన్ ఇచ్చే పరిస్థితి రాకూడదు కదా. ఇప్పుడే ఈ హౌస్‌లో మంత్రి గారు చెప్పాల్సిన అవసరం కూడా లేదు. దీనిపై డిస్కషన్ మొదలైనప్పుడు చెప్పవచ్చు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, వాయిదా తీర్మానాల ద్వారా మంత్రులు రాజీనామా చేయాలని కోరిన విషయం ఈ హౌస్‌లో రికార్డులో ఉంది. మంత్రిని రాజీనామా చేయాలని చెబుతూ కొన్ని రిమాండ్ రిపోర్టులు చదవడం వంటివి కూడా రికార్డుల్లో ఉన్నాయి. దాని దృష్ట్యా నేను కోట్ చేశాను తప్ప.. I am not directing. It is not a new Judgment, it is an old one. అది ఎప్పుడో ఇచ్చిన జడ్జిమెంట్. ఈ అంశంపై ఇప్పుడే ఒక కంక్లూజన్‌కు వచ్చి, నిర్ణయాలు తీసుకోండి లేకపోతే ఆర్డర్స్ వేయండని వారు అన్నటువంటివి రికార్డుల్లోకి వెళ్లింది. మంత్రి గారు రాజీనామా చేయాలని చెప్పి, ఎఫ్.ఐ.ఆర్ కాపీలు చదివారు. రిమాండ్ రిపోర్టులు చదివారు. ఇవ్వన్నీ చదివి మంత్రులు రాజీనామా చేయాలనే డిమాండ్ వచ్చింది కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకొని నేను ఈరోజు దీనిని కోట్ చేయాల్సి వచ్చింది, because it is a preliminary stage. ఎవరి మీదనో యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేసే స్టేజి కూడా కాదు ఇది. చర్చకు మీరు అనుమతిస్తే చర్చలో మాట్లాడవచ్చు. ఇంకా అనేకం బయటకు వస్తాయి. కాని, ఈ పద్ధతి మంచిది కాదనే ఉద్దేశంతో నేను చెప్పాను తప్ప ఏదో డైరక్ట్ చేస్తున్నానని కాని, దీనిపై వేసిన ఎన్‌క్వైరీని ప్రభావితం చేయబోతున్నామని కాని, ప్రభుత్వ ఉద్దేశం ఏసీబీకి చెబుతున్నామనేదైతే మాత్రం కాదు. ఇది క్రొత్తగా వచ్చిన జడ్జిమెంట్ కాదు. ఈ జడ్జిమెంట్ గురించి అందరకు తెలుసు. అందరికి తెలిసిన దృష్ట్యా.. ఎన్‌క్వైరీని ఫెయిర్‌గా నడవనివ్వండని అంటున్నాను. ఇక్కడ జరిగే చర్చ ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీ మీద ప్రభావితం చూపకూడదు. కోర్టుల మీద కూడా ప్రభావితం చూపకూడదు. ఎందుకంటే.. ఈ అంశం కోర్టులో ఉంది. ఇన్వెస్టిగేషన్ కూడా ప్రిలిమనరీ స్టేజీలో ఉంది. ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎంక్వైరీ పూర్తయిన తరువాత, రిపోర్ట్ పూర్తిగా బయటకు వచ్చిన తరువాత, ఆ ఫైండింగ్స్ మీద మనం మాట్లాడుకుంటే బాగుంటుందేమో కాని, ప్రిలిమనరీ స్టేజీలో ఉన్నప్పుడు ఇంత పెద్ద హౌజ్‌లో మాట్లాడుకోవడమనేది అంత భావ్యం కాదనే భావనను మీకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: What is more pertinent is the Excise. Excise policy, we have already decided in the B.A.C. and we can take it up on any day.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, అన్ని కలిపే ఎక్సైజ్ పాలసీ మీద మాట్లాడతాం.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, సమయమిస్తే మాట్లాడటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాని మా ఉద్దేశాన్ని మాత్రం మీ దృష్టికి తీసుకువచ్చాం. మీరు ఏ విధంగా డైరెక్ట్ చేసినా మాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, బాధ్యత కలిగిన పెద్దల సభగా దానిని మనం ఇక్కడ కూడా చర్చించాలి. చర్చించకుండా మనం బయటకు వెళ్లిపోతే వేరే విధంగా సిగ్నల్స్ వెళ్లిపోతాయి. అసెంబ్లీలో

చర్చించారు కాబట్టి మనం కూడా ఇక్కడ చర్చించాల్సిందే. చర్చ తాలూకు ప్రయోజనాలు కొంత ఉంటాయని నేను ఆశిస్తున్నాను. రేపు దీనిని పోస్ట్ చేయవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. CHAIRMAN : Let's see. రేపు ఎలాగు ఈ సబ్జెక్ట్ ఉంది కదా. As early as we can take that. Now Item No.II of the Agenda

## II. ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2012-2013:

### బడ్జెట్‌పై డిస్కషన్

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, రాష్ట్ర బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టే రోజున స్వయానా మన ఆర్థిక మంత్రి గారికే కళ్లు తిరిగి చెమటలు వచ్చేసాయి. అంటే.. ఇంత పెద్ద బడ్జెట్‌ను ఈ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నందుకా? లేక ఈ పద్దులన్నీ రేపు గ్రౌండ్ చేసే పరిస్థితి ఉంటుందా? ఉండదా? ఈ అప్పులన్నీ తీసుకువస్తానా? లేదా? అనేటటువంటి అనుమానాలు ఆయనకు మామూలుగానే వచ్చి ఉంటాయి. ఎందుకంటే.. మరల 20 వేల కోట్ల రూపాయల అప్పులను తీసుకువచ్చి ఈ సంవత్సరం నడపాలనే దృఢ సంకల్పంతో ఈ రాష్ట్ర బడ్జెటును ప్రవేశపెట్టారు. నాన్‌ప్లాన్ బడ్జెట్ దాదాపు రూ.90వేల కోట్ల రూపాయలు దాటిపోయింది. మంత్రిగారు పెట్టిన బడ్జెట్‌లో ఒకసారి చూస్తే ప్లాన్ బడ్జెట్ సుమారు రూ. 50వేలకోట్లరూపాయలు ఉన్నది. ఇది మళ్లీ రీఅప్రాప్రియేషన్‌కు రావచ్చు. నిన్న గవర్నరుగారికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మాట మాట్లాడారు. తెలుగుదేశంపార్టీ 2004 వరకూ రూ. 50వేల పైచిలుకు అప్పులు తీసుకువస్తే, ఈ ఎనిమిది సంవత్సరాలలో మేము రూ.85వేల కోట్లు అప్పులు చేసి బ్రహ్మాండంగా ఆస్తులు సృష్టించాము, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌పై పెట్టడం ద్వారా ఈ రాష్ట్ర ఆదాయానికి భారీగా జమ అయ్యేట్లు చేశామని అన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.20వేల కోట్లు అప్పులు తీసుకురావలసిన అవసరం ఉంది. ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌కు సంబంధించి రూ.50వేల కోట్లు – ఎంత చక్కగా మాటలు మాట్లాడి తప్పించుకుపోతున్నారు. ఎంత చాక చక్యంగా ఫిగర్స్ చెప్పేసి వెళ్లిపోతున్నారు. ఇరవై వేల కోట్లు అప్పు తెచ్చి, యాభై వేల కోట్లు ఖర్చు పెడుతున్నారంటే ఎలా? ఒక లక్షా నలభైఅయిదువేల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో 85 శాతం ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌కు ఖర్చుపెడుతున్నాం, ఎస్సెట్స్ క్రియేట్ చేస్తున్నామనే మాటలకు పొంతన ఉన్నదా అని ఆలోచించమని కోరుతున్నాను. ఎప్పటికప్పుడు పాలకపక్షంలో ఉన్న అందరూ వాళ్లు మాట్లాడే మాటలు ఎలా ఉన్నాయంటే చెడిపోతే తెలుగుదేశం హయాంలో చెడిపోయిందని, బాగుచేస్తే మేమే బాగుచేశామని అంటున్నారు.

శ్రీ వై. శివరామిరెడ్డి ః కరక్టే కదా!

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః అన్నీ చెబుతాను, ఎవ్వరూ తొందర పడకండి.. అందరికీ చెప్పేంత పెద్దవాడిని కాదు. కానీ, చంద్రబాబు నాయుడుమీద జరిగిన అన్నింటిపై సభలో చర్చించడానికి పెట్టండి. అవసరమైతే ఒకరోజు కానీ, రెండురోజులు కానీ చర్చించండి.

శ్రీ వై. శివరామిరెడ్డి ః నాలుగేళ్లైనా చాలదు.

శ్రీ పోట్ల నాగేశ్వరరావుః పోనీ, నలభై ఏళ్లు పెట్టండి. .... అన్నీ తెలుస్తాయి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః నాగేశ్వరరావుగారు కొత్తగా వచ్చినట్లున్నారు. మనం వాటి జోలికి పోకుండా ఉంటే మంచిది.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః మీరు కూడా ఆ జోలికి పోకుండా ఉంటే మేలవుతుంది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః ఒక్క నిముషం ఉండండి. ఇతర పార్టీలు మాట్లాడేటప్పుడు గత చరిత్ర చెప్పడం లేదు. 2004 దాకా ఈ రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాల పాలన జరిగింది.

మ.1.20

మనం చేస్తున్న పాలన ఒక సమస్యమీదో, ఒక ఇష్యూ మీదో మనము ఎట్లా రియాక్ట్ అయినాము అనేటటువంటిది చరిత్రలో మిగిలిపోతుంది. ఎందుకంటే గతంలో మీరు కూడా ఈ రాష్ట్రాన్ని పరిపాలించారు కాబట్టి. ఆ చరిత్ర ఇప్పుడు కాదు, ఇంకొక పది సంవత్సరాల తరువాత కూడా చెరగదు. దానిని దృష్టిలో పెట్టుకొని, మీరేదైనా సలహాలు ఇవ్వండి, చర్చించండి, మేము కూడా చర్చిస్తామంటున్నాము. కానీ, జరుగుతున్న దురదృష్టకరమైన సంఘటనలేమిటంటే, గతంలో తెలుగుదేశం హయాంలో వారు తీసుకున్నటువంటి నిర్ణయాలను ఈరోజు మమ్మల్ని క్వశ్చన్ చేస్తుంటే దానికి మేము సమాధానం చెప్పాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఉదాహరణకు రైతులమీదగాని మరే విషయంలోగానీ ఒక ఇన్సిడెంట్ జరిగితే, అదే సమస్య వచ్చినప్పుడు, అసలు మనము గతంలో ఎలా రియాక్ట్ అయ్యాము అని ఆలోచించుకోవాలి. ఇప్పుడున్నటువంటి పరిస్థితుల దృష్ట్యా రైతులగురించిగానీ ఇంక దేనిగురించి చెబుతారో చెప్పండి. మీరు, మేము మనందరం కూడా, we are the custodians of the public money. అందుచేత ఉన్నదాంట్లో, విథిన్ ద పర్వ్యూలో దానిని చేయడానికి మేము సిద్ధంగా

ఉన్నాము. కానీ దానిని చేసేటప్పుడు, మీరు క్రిటిసైజ్ చేయడం స్టార్ట్ చేసినప్పుడు, మన టైములో మనమెట్లా రియాక్ట్ అయ్యాము అనేది గుర్తుంచుకోవాలి. ఇప్పుడు కాదు, 2014లో కూడా ఖచ్చితంగా మేమే అధికారంలోకి వస్తాము. 1994 నుంచి 2004వరకు ఏం జరిగిందనేది అప్పుడు కూడా చెబుతాము. ప్రస్తుతమున్నటువంటి పరిస్థితులమీద ప్రభుత్వం ఏమి చేస్తుందనేది మీరు అడగండి. కానీ, మీరు తీసుకున్న నిర్ణయాలకు కూడా ఈ హౌస్‌లో మమ్మల్ని బాధ్యుల్ని చేయడానికి ప్రయత్నించినపుడు, మీరిట్లా చేశారనో, లేకపోతే ఇలా జరిగిందనో, లేకపోతే అన్నా హజారే తరువాత మేమే, ధర్మరాజు తరువాత మేమే, సత్య హరిశ్చంద్రుడి తరువాత మేమే ఆ పరిపాలన మేమిచ్చాము, అందుకని మీరు ఇట్లా చేస్తున్నారని విమర్శిస్తే దానికి ఒక అర్థము ఉంటుంది. అలాకాకుండా, అమ్మ పుట్టిల్లు మేనమామకు తెలియదా అన్నట్లు, మనకింద ఇంత పెట్టుకొని మనం ఇదంతా మాట్లాడటం మంచిది కాదు అనే తప్ప, నాలుగు రోజులు కాకపోతే అయిదు రోజులు అయినా ఫర్వాలేదు మనం చర్చించుకుందాం. ప్రస్తుత బడ్జెట్ గురించి మాత్రమే మీరు మాట్లాడండి. ఖచ్చితంగా మీరు మీ పార్టీ నుంచి ఏమి సలహా ఇస్తారో ఇవ్వండి. ఉన్నటువంటి బడ్జెట్ పర్వ్యూలో, మిగతా అన్ని కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని మీ సలహాలను చెప్పండి. ఖచ్చితంగా అవకాశం ఉన్నంతవరకు ప్రజలకేదో చేద్దామనే తప్ప మాకు వేరే ఉద్దేశ్యము లేదు.

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వర్‌రావు గారూ, కంటిన్యూ చేయండి.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు : అధ్యక్షా, నిషేధించబడినటువంటి అంశాలు మాట్లాడితే నేను విత్‌డ్రా చేసుకుంటాను. మంత్రిగారు చెప్పిన విషయాలనే నేను చెప్పాను. పదే పదే కాకుండా ఒకసారి మాకు సంబంధించినటువంటి అంశాలన్నింటినీ, మీ సమయం ప్రకారం, మీ ఇష్ట ప్రకారం ఎన్ని రోజులైనా చర్చించాలనే నేను చెప్పాను. నేనేమి వ్యతిరేకించలేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, రోజుకొక సబ్జెక్టు చర్చించమని చెప్పండి. (మైకు లేకుండా)

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు : అధ్యక్షా, మనం ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటే, ప్రభుత్వం వారు బడ్జెటు గురించి, అలకేషన్స్ గురించి చెప్పేటప్పుడు ప్రతిపక్షం వారు 1994 సంవత్సరంలో రూ. 100 కోట్లు యిచ్చారు. 2012 సంవత్సరంలో మేము రూ.1000 కోట్లు యిస్తున్నాము. ఎంత శాతం ఎవరి సంక్షేమం ఖర్చు చేస్తున్నామనేది క్లియర్‌గా ప్రభుత్వం చెప్పడం లేదు. ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తుంది. ఆ రోజు మేము బడ్జెటులో వంద కోట్లు మాత్రమే పెట్టాము. కానీ మనకున్నటువంటి బడ్జెటు పరిమితులలో ఎంత శాతం ఎవరి సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నామనే అంశాల జోలికి రాకుండా రూ. 100 కోట్లు, రూ. 1000 కోట్లు అని చెప్పడం సరి కాదని మా అభిప్రాయం. ఆ రోజు ఎస్.సి., ఎస్.టి., బి.సి. సంక్షేమం కోసం ఎంత శాతం ఖర్చు పెట్టారు ? ఈ రోజు

వారు ఆ శాఖల సంక్షేమానికై ఎంత శాతం ఖర్చు పెడుతున్నారో చెప్పడం లేదు. చాలా చాకచక్యంగా అమౌంట్ సైజు మాత్రమే వారు చెబుతున్నారు. బడ్జెటు కేటాయింపులు ఏ విధంగా ఎవరికి ఎంత శాతం అనేది ముఖ్యమంత్రితో సహా మంత్రులెవరూ కూడా సభ దృష్టికి తేవడం లేదు. ఈ రాష్ట్ర ప్రజల దృష్టికి కూడా తేవడం లేదు. పాలకపక్షం ఏదైతే బడ్జెటు ప్రవేశ పెట్టిందో, మన గౌరవ సభ్యులు శ్రీ చెంగల్‌రాయుడు గారు, శ్రీ భాను ప్రసాద్ గారు కరెంటు విషయంలో మాట్లాడారు. కరెంటు విషయంలో నేను గౌరవ సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఈ రోజు గ్రామాలకు వెళ్లి చూడమని చెప్పండి. అక్కడ ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకూ ఈ రాష్ట్ర ప్రభుత్వం కరెంటు కోతలు విధించడం జరుగుతుంది. ఆ విషయం మీకు తెలుసునా అని అడుగుతున్నాను. ఇన్ని గంటల పాటు కరెంటు లేకుండా ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని తెలుసుకోమని చెప్పి వారిని కోరుతున్నాను. ఇదే విషయాలు మాట్లాడినపుడు మీరు మొన్న ఎన్నికలలో రైతాంగానికి తొమ్మిది గంటల ఉచిత విద్యుత్తు యిస్తామని ఒక హామీ యిచ్చారు. మీరు యిచ్చిన ఆ హామీ గురించి మేము రెండు సంవత్సరాల క్రితం మిమ్మల్ని ప్రశ్నించినపుడు మళ్లీ ఎన్నికలు రావడానికి చాలా సమయం ఉంది. మేము యిచ్చిన హామీని ఎప్పుడైనా నిలబెట్టుకునే అవకాశం ఉందని మీరు జవాబు చెప్పారు. నిరాటంకంగా రైతులకోసం తొమ్మిది గంటల ఉచిత విద్యుత్తును పునరుద్ధరించమని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మీరు హామీని నిలబెట్టుకుంటామని చెప్పి నిండు సభలోయిచ్చిన హామీని, ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీని మీరు నిలబెట్టుకుంటే త్వరలోనే రైతాంగాన్ని గట్టెక్కించినవారవుతారని చెప్పి నేను మనవి చేస్తున్నాను. మీ బాధ్యతను గుర్తు నేను చేస్తున్నాను తప్ప నేను మిమ్మల్ని విమర్శించడం లేదు. మీరు ఏదైతే ఎన్నికలలో హామీ యిచ్చారో దాని గురించి మేము రెండు సంవత్సరాల క్రితం సభలో అడిగితే మేము ఆ హామీ నిలబెట్టుకోడానికి చాలా సమయం ఉంది. ఆ లోగా దానిని మేము అమలు చేస్తామని చెప్పారు. నా మాటలను విమర్శగా తీసుకోవద్దు. యింకా మీరు మాట్లాడిన అంశాలేమిటంటే, బడ్జెటులో కరెంటు మీద చాలా చిన్న చూపు చూస్తున్నారు. మీరు విద్యుత్తు రంగంలో జాతీయ స్థాయిలో సమిట్ ఏర్పాటు చేసి, పారిశ్రామికవేత్తలను పిలిచి, పెట్టుబడులను పెట్టమని చెప్పి ఈ రాష్ట్ర ప్రభుత్వం కోరడం జరిగింది. మీరు చెప్పేటటువంటి రూ. 6 లక్షల కోట్లు పెట్టుబడులు ఈ రాష్ట్రానికి రావడానికి సరిపోయేటటువంటి విద్యుత్తు మీ దగ్గర లేదని సభాముఖంగా మనవి చేస్తున్నాను.

మీరు ఏ విషయం గురించి మాట్లాడినా, ఆ విషయం గురించి హైలైట్ చేసుకోడానికి మాత్రమే మీకది ఉపయోగపడుతుంది. అలా చేస్తే, ఈ రాష్ట్రంలోకి పెట్టుబడులు రావని నేను చెప్పదలచుకున్నాను. ఈ రాష్ట్రానికి రూ. 6 లక్షల కోట్లు పెట్టుబడులు రావాలంటే నిరంతరాయమైనటువంటి విద్యుత్ సరఫరా ఈ రాష్ట్రంలో మీరు యివ్వగలిగినపుడు మాత్రమే వస్తుందని మీకు మనవి చేస్తున్నాను. రాబోయే కాలంలో వచ్చే సంవత్సర కాలంలో 500 మెగావాట్లు అదనంగా విద్యుత్‌ను తీసుకురాగలమని బడ్జెటు

ప్రసంగంలో చెప్పారు. ఇది సరిపోదు. మీరు రూ. 6 లక్షల కోట్లు పెట్టుబడులు తేవడానికి ఇది సరిపోకపోగా మీరు 15 రోజుల విద్యుత్ కోత చిన్న పరిశ్రమలకు ఏదైతే చేస్తున్నారో, దాని గురించి లే ఆఫ్ చేస్తామని వారు చెబుతుండడం పత్రికలలో ఈరోజు మీరు చూడవచ్చు. మీరు సాధిస్తున్నటువంటి ప్రగతికి నిదర్శనంగా, ఈ రోజు ఫ్యాక్టరీలు లే ఆఫ్ యిస్తామని చెప్పి వారు ప్రకటనలు పత్రికలలో చేస్తున్నారు, కమీషనర్ ఆఫ్ లేబర్‌కు కూడా వారు నోటీసు యిచ్చారని కూడా నేను మనవి చేస్తున్నాను.

1.30pm

అలాగే, ఫ్యాప్సీ కూడా ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని ఈ ప్రభుత్వం గమనంలోకి తీసుకోవాలని కోరుతున్నాను. అలా చేయకుండా, కేవలం మిమ్మల్ని పొగిడి పెట్టుబడులు వస్తాయన్నంతమాత్రాన పెట్టుబడులు రావు. పరిశ్రమలకే కాదు, గృహవినియోగానికి, వ్యవసాయానికి కూడా విద్యుత్తు సరిపడా ఉండడం లేదు. విద్యుత్తు సరఫరా విషయానికి వస్తే గౌరవ సభ్యులు శ్రీ టి. భానుప్రసాద్‌గారు నిన్న మాట్లాడినప్పుడు తెలుగుదేశం పార్టీ హయాంలో విద్యుత్తును ఒక్క యూనిట్‌కూడా ఉత్పత్తి చేయలేనందువల్ల ఈనాడు ఈ కష్టాలు వచ్చాయని అన్నారు. దాన్ని ఒకసారి గుర్తుచేసుకుంటూ ఒక్కసారి ఆ వివరాలు చెబుతాను. 1994-95లో ఆనాటి స్థాపిత సామర్థ్యం 6,119 మె.వా. తరువాత 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి 11,105మె.వా. లకు చేరింది......

శ్రీ టి. భానుప్రసాదరావుః అధ్యక్షా, నేను జెన్‌కో ద్వారా విద్యుత్తు ఉత్పత్తి లేదని చెప్పాను, ప్రైవేటు వాటి గురించి కాదు.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః మీకు వినే ఓపిక ఉంటే ఏపి జెన్‌కో ఎంత ఉత్పత్తి చేసిందో చెబుతాను, ప్రైవేటు వారు ఏం చేశారో చెబుతాను, కేంద్రంనుండి ఎంత వచ్చిందో చెబుతాను. అధ్యక్షా, 1994-95 లో రాయలసీమ థర్మల్‌పవర్ ప్లాంట్ రెండవ యూనిట్ 210మె.వా. ఉత్పత్తిలోకి వచ్చింది. హైడల్‌కు సంబంధించి ఎగువ సీలేరు....

శ్రీ టి. భానుప్రసాదరావుః అది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొదలు పెట్టినటువంటిది.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః అది కూడా చెబుతాను. 2004లో మీరు వచ్చినప్పుడు తీసుకువచ్చిన ప్రొడక్షన్ కూడా మేము తీసుకువచ్చినదే. 1994-95 క్రితంవి నేను మాట్లాడడంలేదు. వి.టి.పి.ఎస్ 6వ దశ 210మె.వా. థర్మల్ పవర్. విండ్ పవర్ 2 మె.వా. రాష్ట్ర ప్రభుత్వం జెన్‌కో సంస్థది. మొత్తం 1994-95

లో 484మె.వా.లు ఉత్పత్తి అయింది. ఆ సంవత్సరం ప్రైవేటు సంస్థల పాత్ర లేదు. 1995-96లో కాకతీయ కెనాల్ 1మె.వా. , విండ్ ప్రైవేటులో 39మె.వా ఉత్పత్తి కావడం జరిగింది. 1996-97లో విజ్జేశ్వరం 1 మరియు 2 వ దశలో 112మె.వా. గ్యాస్ ప్రైవేటులో 232మె.వా. కోజనరేషన్ ప్రైవేటులో 1 1/2 మె.వా. కెటిపిఎస్‌లో 5వ దశలో 250మె.వా. ఉత్పత్తి జరిగింది. అలాగే, 1997-98 లో ప్రైవేటు మరియు రాష్ట్రప్రభుత్వ సెక్టారులలో వచ్చిన మొత్తం 514 మెగావాట్లు. అలాగే, 1998-99లో 68 ½ మె.వా. 1999-2000లో 105మె.వా. అప్పుడు కేంద్రంనుండి 57 ½ మె.వా రావడం జరిగింది. 2000-01లో 413మె.వా. రాష్ట్రప్రభుత్వంనుండి, ప్రైవేటునుండి వస్తే కేంద్రం నుండి మరో 57 ½ రావడం జరిగింది. 2001-02లో 581 మె.వా వస్తే, కేంద్రంనుండి 500మె.వా. రావడం జరిగింది. మొత్తం 1081మె.వా. రావడం జరిగింది. ఈ రకంగా అప్పుడు ఉన్న జనాభా ప్రకారం 5100మె.వా.లను తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ స్థాపిత సామర్థ్యాన్ని తీసుకువస్తే, ఈ 8 సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చింది కేవలం 5000మె.వాలు మాత్రమేనని మనవి చేస్తున్నాను. మరి ఇది ప్రభుత్వానికి తక్కువ అని అనిపించడంలేదా? అధ్యక్షా, తక్కువ జనాభా ఉన్ననాడు తొమ్మిది సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వం 5100మె.వా లు తీసుకువస్తే, పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకుని కూడా ఈ ప్రభుత్వం 5000మె.వాలు ఉత్పత్తి చేయడం తక్కువని అనిపించడంలేదా అని తమద్వారా ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఈనాడు రైతాంగం నష్టపోవడానికి కారణం కేవలం 7 గంటల విద్యుత్తు సరఫరా లేకపోవడమే. ఈ రకంగా ఒకసారి విద్యుత్తు విషయంలో అన్ని విషయాలు అర్థం చేసుకోమని కోరుతున్నాను.

వ్యవసాయ రంగం విషయానికి వస్తే 20 లక్షల ఎకరాలను అదనంగా సేద్యంలోకి తీసుకువచ్చామని ప్రభుత్వం చెబుతోంది. మరి అన్ని లక్షల ఎకరాలను సేద్యానికి తీసుకువస్తే వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోతాయా? 2008-09 నుండి చూస్తే 204లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయితే, 2009-10 కి వచ్చే సరికి 156 లక్షల టన్నులకు పడిపోయింది. 2010-11కి వచ్చేసరికి మళ్లీ 203 లక్షల టన్నులు వచ్చింది. 2011-12కి వచ్చేసరికి 173లక్షల టన్నులు వచ్చింది. ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం అదనంగా ఉత్పత్తి జరగవలసింది బదులు దాదాపు 30 లక్షల టన్నులు ఎందుకు దిగజారిపోయిందో చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది.

ఆయిల్‌పామ్ ప్రొడక్షన్‌కు ఈ రాష్ట్ర ప్రభుత్వం సపోర్టింగ్ ప్రైస్ ఇవ్వవలసిన బాధ్యత ఉందని గుర్తుచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఆయిల్‌పామ్ రైతాంగానికి ఆవేదన కలిగించే పరిస్థితులలో సేద్యం జరుగుతున్నది. మలేషియానుండి ఆయిల్‌పామ్‌ను దిగుమతి చేసుకోకుండా ఉంటే ఇక్కడ రైతుకు గిట్టుబాటు ధర వచ్చే పరిస్థితి ఉంటుందని రైతు సంఘాలు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాయి. దానికిప్రభుత్వం 4.68కోట్లు కేటాయించారు, అంతకుముందు సంవత్సరం 17.34కోట్లు ఇచ్చారు. వ్యవసాయాన్ని నిజంగా

ప్రోత్సహించదల్చుకుంటే ఇంత వ్యత్యాసం ఎందుకని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆయిల్‌పామ్ రైతులను ఎంకరేజ్ చేయడం కోసం వారికిచ్చే సబ్సిడీని పెంచవలసిన అవసరం గుర్తించాలని కోరుతున్నాను.

మ 1.40

అధ్యక్షా, మీరు గుర్తించకపోగా, మలేషియా నుండి ఆయిల్‌పామ్ ఉత్పత్తి చేయడం వల్ల, ఆంధ్ర రాష్ట్రంలోని రైతులు ఆయిల్‌పామ్ సేద్యం చేయలేని పరిస్థితులు వచ్చాయని ఈ ప్రభుత్వానికి తమరి ద్వారా గుర్తు చేస్తున్నాను. అదే విధంగా ఈ సంవత్సరం బి.టి విత్తనాలు బ్లాక్ మార్కెట్ జరిగింది. మీరు సరఫరా చేసిన బోల్‌గార్డ్ టెక్నాలజీ విత్తనాలను లైన్‌లో నిలబడి కొనుకున్నాము. వృద్ధాప్యంలో ఉన్నటువంటి రైతులు రాత్రి లైన్‌లో చెప్పులు వదిలిపెట్టి పోయిన సంఘటనలు ఈ ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. రైతులు లైన్‌లో నిలబడి విత్తనాలు కొనుక్కునే అగత్యం రావాలా? అక్కడికి వెళ్ళి పాస్‌బుక్ చూపిస్తే రెండు ప్యాకెట్ల విత్తనాలు మాత్రమే ఇచ్చారు. ఆడా, మగా, పిల్లా, జెల్లా అందరూ కలిసి లైన్‌లో ఉండాల్సిన అగత్యం ఉందా ఈ రైతాంగానికి. విత్తనాలు కూడా అదనంగా ఉత్పత్తి చేయలేనటువంటి చేతగాని ప్రభుత్వం. అంతేగాదు పత్తిచేలు విత్తనాలు వేసిన దగ్గర నుంచి ఒక గంట కూడా కరెంటు నిలబడలేదు.

నేను మా ఊళ్ళో వరి పంట వేస్తే 'క్రాప్ హాలిడే' అని చెప్పి వేసిన నారును ఎండబెట్టి క్రాప్ హాలిడేకు వెళ్ళాము తప్ప వరిపంట పండించే స్థితిలో లేమని చెప్పదలచుకున్నాను. వరిపంటను పండిస్తే ఎకరాకు 6 నుంచి 9 వేల రూపాయలు దిగుబడిని బట్టి నష్టపోయే పరిస్థితిలో రైతాంగం ఉన్నారని ఈ ప్రభుత్వానికి గుర్తు చేయదలచాను. ప్రభుత్వానికి నిజంగా రైతాంగాన్ని ఆదుకోవాలనే ఆసక్తి ఉంటే కరెంటు ఇచ్చినా పత్తి చేలు పండేది. ఇవ్వాలనుకున్న నాలుగు గంటలు, మళ్ళీ మూడు గంటలు రెండు స్పెల్స్‌లో నిరంతరాయంగా కరెంటు ఇవ్వగలిగితే ఇవాళ పత్తి, మిర్చి ఉత్పత్తి పెరిగేవి. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరాయంగా ఒక రెండు గంటలు కూడా కరెంటు ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఇక్కడున్న గౌరవ సభ్యులు ఎవరైనా నాతో రాగలిగితే ఏ గ్రామమైనా వెళ్దాం. ఒక పదిమంది రైతులను కూర్చోబెట్టి కరెంటు గురించి అడుగుదాం. ప్రభుత్వం మూడు గంటలు, నాలుగు గంటలు రెండు స్పెల్స్‌లు నిరంతరాయంగా కరెంటు ఇస్తున్నారని రైతులు ఒప్పుకుంటే నేను నా పదవికి రాజీనామా చేసి వెళ్ళిపోతాను.

(అంతరాయం)

శ్రీ బి.చెంగల్‌రాయుడు ః నేను పోడూరు నియోజకవర్గాన్ని తీసుకుంటాను. ఆ రైతులు కరెంటు ఇవ్వడంలేదని చెబ్తే నేను రాజీనామా చేసి వెళ్ళిపోతాను.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : 7 గంటలు నిరంతరాయంగా కరెంటు ఇస్తున్నాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, 7 గంటలు మాత్రం ఇవ్వడంలేదు.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు : అధ్యక్షా, మిర్చికి మారు పేరైన జిల్లా నుండి వచ్చారు మీరు. గుంటూరు జిల్లాలో రూ.9500లకు తగ్గకుండా గత సంవత్సరం అమ్ముకున్నాము.

(అంతరాయం)

శ్రీ వై.శివరామిరెడ్డి : ఛాలెంజ్ ఏమైంది నాగేశ్వరరావుగారు.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు : నేను ఛాలెంజ్‌కే కట్టుబడి ఉన్నాను.

(అంతరాయం)

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు : అధ్యక్షా, గత సంవత్సరం రు.9500 నుండి రు.10100 వరకు మిర్చి అమ్ముకుంటే ఇవాళ రు.5000కు కూడా అమ్ముకోని పరిస్థితి ఉంది. మిర్చి ఏరినందుకు క్వింటాకు రూ.2200లు ఖర్చు అయ్యే పరిస్థితి వాస్తవం కాదా. రైతులను బ్రతుకిస్తామని చెప్పే మాట ఈ మిర్చి ధర విషయంలో నిలబెట్టుకోగల్గుతారా. ఇవాళ మిర్చి రైతులు మళ్ళీ ఆత్మహత్యలు చేసుకోబోయే పరిస్థితి రాబోతున్నాయి. ఇంకా పంట రెండవ సారి, మూడవ సారి ఏరి మార్కెటుకు తీసుకొచ్చే పరిస్థితిలో ఇవన్నీ అయిపోయిన తరువాత చాలా ప్రమాదంలోకి పోతోంది. వరికి గిట్టుబాటు కావడంలేదు. మిర్చికీ గిట్టుబాటు కావడంలేదు. పత్తి మూడు క్వింటాలుకంటే అవ్వలేదు. ఇవాళ చెరుకు ధర రు.1500 నుండి రు.1800 రైతులకు ఇస్తున్నారు. ప్రొడక్షన్ కాస్ట్ చూస్తే రు.2500 వరకు అవుతోందని అనేక కమిటీలు రిపోర్టులు ఇచ్చాయి. చెరుకు పండిస్తే వచ్చే పంట మీద రాష్ట్ర ప్రభుత్వానికి రు.2000ల వరకు పన్నుల రూపంలో వస్తోంది. మీకు పన్నుల రూపంలో రు.2000 రావాలి. కానీ పండించిన రైతాంగానికి టన్నుకు రు.2000 రానటువంటి పరిస్థితి ఉంది. చెరుకు పండించే రైతాంగానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమి మేలు చేస్తుందో గుర్తు చేసుకోమని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఇక పప్పు ధాన్యాల విషయానికి వస్తే కందిపప్పు మనకు లేకపోతే బర్మా నుంచి తెచ్చుకున్నాము. మనకు పండించడానికి భూమి లేదా? పండించే రైతులులేరా? పప్పు ధాన్యాలు పండిస్తే గిట్టుబాటు కాదని చెప్పి పండించడంలేదా? పప్పు ధాన్యాలు పండిస్తే ధర నిలబెట్టలేకపోతే క్వింటాలుకు రు.500 చొప్పున ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఎక్కడా కూడా ఇవ్వలేదు అధ్యక్షా.

శ్రీ వై.శివరామిరెడ్డి : తక్కువ రేటు ఉంటే ఇస్తామని చెప్పాము.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు : తక్కువ రేటు ఉంటేనే ఇవ్వలేదని చెపుతున్నాను. రేటు బాగానే ఉంటే పప్పు ధాన్యాలు రైతులు పండించడం లేదా? పండించే రైతులు లేరా? పండించే భూమి లేదా? ఏం కావాలి దానికి. దానికి విద్యుత్ కావాలి. మెట్ట ప్రాంతంలో పండించే కంది పంటకు మీరు కరెంట్ ఇవ్వడం లేదు కాబట్టి పండించే స్థితిలో రైతాంగం లేరని మీకు తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం చేసిన నిర్వాకం పంట ఎండిపోతే, కరువు వస్తే ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారు. పొలం లేని వాడికి, ఎద్దు లేని వాడికి, వ్యవసాయం లేని వాడికి, మీ ఆదర్శ రైతులు ఎవరి పేరు చెబ్తే వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు అకౌంట్ ఓపెన్ చేసి చెక్కులిచ్చారు. గౌరవ సభ్యులు చెప్పిన దానిమీద అటువంటి లిస్ట్ ఏదైనా ఇస్తే కచ్చితంగా ఎంక్వయిరీ చేసి ఎక్కడ జరిగినా యాక్షన్ తీసుకుంటాము. మీ దగ్గర లిస్ట్ ఏదైనా ఉంటే తెలియజేయాల్సిందిగా కోరుతున్నాము.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు : అధ్యక్షా, ఖమ్మం కలెక్టరుగారిని అడిగి తెప్పించుకోమనండి.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : లిస్ట్ ఉంటే ఇవ్వండి.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు : ప్రస్తుతం నా దగ్గర లేదు. నేను రెప్రజెంటేషన్స్ ఇచ్చాను ఖమ్మం కలెక్టరు గారి దగ్గర ఉన్నాయి. అవసరమైతే ఈ సభలు జరిగేటప్పుడు ఏదో ఒక రోజు తెప్పించి మీ ద్వారా ప్రభుత్వానికి అందజేయడానికి సిద్ధంగా ఉన్నాను. భూమిలేని వారిని, మీ పార్టీ కార్యకర్తలను ఆదర్శ రైతులుగా నియమిస్తున్నారని చెప్పి మనవి చేస్తున్నాను. ఏదైతే పరోక్షంగా పట్వారీ, పటేల్ వ్యవస్థని ఆనాడు శ్రీ ఎన్.టి.రామారావుగారు రద్దు చేశారో దానినే మరో రూపంలో పటేల్, పట్వారీ వ్యవస్థనే తిరిగి పునరుద్ధరించే పనిలో భాగంగా ఆదర్శ రైతులను తీసుకువచ్చారు. ఇది ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పెట్టడం వల్ల, వాళ్ళు చేసే రెకమండేషన్స్ వల్ల రైతాంగానికి అందాల్సిన లబ్ధి పథకాలు వాళ్ళ ద్వారానే జరగాలనే ప్రభుత్వ దురాలోచన వల్ల గ్రామంలో వారికి తొత్తులుగా మారాల్సిన పరిస్థితి రైతాంగానికి ఏర్పడింది.

మ. 1.50

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, ఈ రోజు మంత్రిగారు ఒక్కరే సభలో ఉన్నారు...

శ్రీ పితాని సత్యనారాయణ ః నేను అన్ని పాయింట్లను నోట్ చేసుకుంటున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః అధ్యక్షా, ప్రధానమైన రంగాలలో జలయజ్ఞం ఒకటి. ఈ ప్రభుత్వం సుమారు 86 ప్రాజెక్టులను నెత్తి మీద పెట్టుకుంది. 20 లక్షల ఎకరాలకు అదనంగా నీరు ఇచ్చామనేది సత్యదూరమైన మాట. మీరు ఎక్కడికైనా వెళ్ళండి, ఈ 8 సంవత్సరాలలో ఒక్క ఎకరానికైనా అదనంగా నీరు ఇచ్చారని అంటే, నేను ఈ ప్రభుత్వాన్ని అభినందిద్దామని అనుకున్నాను. ఈ ప్రభుత్వం మొదలు పెట్టిన 86 ప్రాజెక్టులలో అత్యంత దయనీయమైన సంఘటన దుమ్ముగూడెం టేల్ పాండ్. ఈ ప్రభుత్వం ఎంత దయనీయమైన పరిస్థితిలో ఉందో . కృష్ణా-గోదావరీ జలాలను అనుసంధానం చేసే ప్రాజెక్టు ఈ దుమ్ముగూడెం టేల్ పాండ్ ప్రాజెక్టు. ఐదు, ఆరు చోట్ల ఎత్తి పోతల పథకాల ద్వారా దుమ్ముగూడెం నుంచి నీళ్ళు తీసుకువచ్చి, కృష్ణా ఆయకట్టుకు కలపవలసిన ప్రాజెక్టు ఇది. ఖమ్మం జిల్లాలో ఆల్‌రెడీ స్థిరీకరించబడినటువంటి ఆయకట్టు సుమారు 78 వేల ఎకరాలలో కాలవ త్రవ్వకం ద్వారా వెళుతున్నది. నేను నల్గొండ జిల్లా కాకుండా చెబుతున్నాను. గోదావరి నది సముద్ర మట్టానికన్నా చాలా తక్కువగా, దక్కన్ పీఠభూమికన్నా చాలా తక్కువగా లో లెవెల్లో పారుతుంది కాబట్టి ఈ ప్రాజెక్టు ఫీజుబులిటీ అయ్యేది కాదని ఖమ్మం జిల్లా రెవ్యూలో ఆనాటి ముఖ్యమంత్రి రోశయ్య గారికి ఈ విషయం మొత్తాన్ని తెలియజేశాము. ఈ ప్రాజెక్టు సర్వే తాలూకు బిల్లులు, డిజైన్ల తాలూకు బిల్లులను చెల్లించవద్దని ఈ ప్రభుత్వాన్ని కోరాము. మేము కోరిన 20 రోజులలో ఈ సర్వే వారికి సంబంధించి సుమారు రూ.300 కోట్లు డబ్బులు ఇచ్చారు. అసలు ఆ ప్రాజెక్టే అవసరం లేదు. ఈ రోజుకు కూడా ఒక చిన్న తట్టెడు మట్టి తీసి ప్రక్కకు పోయలేదు. ఆ ప్రాజెక్టుకు రూ.320 కోట్లు ఖర్చు పెట్టారంటే ఈ ప్రభుత్వానిది తల దించుకోవలసిన పరిస్థితి కాదా అడుగుతున్నాను. నీళ్ళు రానటువంటి దానికి తుపాకి వెంకట రాముడు చెప్పినటువంటి కథలాగా ఈ ప్రాజెక్టు ఉందని తమ ద్వారా మనవి చేయదలచుకున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ ః ఆయనెవరు, ఆయన గురించి చెప్పండి...

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ( స్థానికసంస్థలు ) ః "తుపాకి వెంకట రాముడు అంటే, ఊళ్ళల్లోకి కట్టె తుపాకీ పట్టుకుని వస్తారు. అది తీసుకుని వచ్చి చెరువులో బియ్యం పోసి, తూములో మంట పెట్టాను.

మా ఇంట్లో పెళ్ళికి వచ్చిన వారందరికీ కర్ర కాల్చి కాటిక పెడతా, గడ్డ పార తీసి వడ్డాణం పెడతా అని చెప్పినటువంటి “ ఆ వెంకట్రావు లాగా ఈ ప్రభుత్వం అన్పిస్తున్నది.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం మాటలతో పారిపోతున్నది, మందబలంతో పారిపోతున్నది. ఈ ప్రభుత్వం చెప్పే దానికీ, చేసే దానికి పొంతన లేదు. బడ్జట్‌లో కేటాయించిన నిధుల కంటే ఎక్కువ ఖర్చు పెట్టిన ప్రాజెక్టు ఈ రాష్ట్రంలో ఒకే ఒక్కటి ఉంది. అది చిత్తూరు జిల్లాకు సంబంధించిన హంద్రీ నివా ప్రాజెక్టు. మిగిలిన ప్రాజెక్టుల విషయంలో ఇప్పటివరకూ తెలంగాణా ప్రాంతంలో వెనకబాటుతనంతో ఉండడమే కాకుండా, ప్రత్యేక తెలంగాణా అనే వాదనలు ఏవైతే వస్తున్నాయో, ఆ వాదనలను రూపుమాపడం కోసమైనా లేక ఈ ప్రాంత ప్రజలను సంతృప్తి పరచే విధంగా ప్రాణహిత, చేవెళ్ళ ప్రాజెక్టును అయినా దేవాదుల లాంటి వాటికైనా, ఇందిరా సాగర్ దుమ్ము గూడెం అయినా, రాజీవ్ సాగర్ రుద్రమ కోట అయినా ఈ తెలంగాణా ప్రాంతంలో ఉన్నటువంటి ప్రాజెక్టులకు ఖర్చు పెట్టడంలో ఈ ప్రభుత్వం సాహసం చేయలేదని, దయ చూపలేదని తమ ద్వారా ఈ ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాను.

అధ్యక్షా, ఇప్పటికి ఈ ప్రభుత్వం వచ్చి 8 సంవత్సరాలు అయింది. ఇంకొక పుష్కర కాలమైన ప్రజలు ఈ ప్రభుత్వానికి అధికారం ఇస్తే, ఈ 86 ప్రాజెక్టులలో కనీసం 50 శాతమైనా పూర్తి చేయలేరని తమ ద్వారా చెప్పదలచుకున్నాను. అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి ప్రయారిటీలు ఉండద్దా? ఏ ప్రాంతం వారు అడిగితే, ఆ ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులు మొదలు పెట్టి కట్టేస్తామని కాలువలు త్రవ్వేసిన తరువాత, ప్రాజెక్టు స్పిల్ వే వర్క్స్ కూడా కావడం లేదు. ఒక మామూలు రైతు కూడా తనకున్న ఐదు ఎకరాల పొలానికి సంబంధించి నీరు ఆపుకోవడానికి చిన్న కుంటకు, కట్ట పోశాక తూములు తీసుకుంటాడు. అతను ఏమీ తెలియని చదువురాని రైతే ఇలా చేస్తుంటే, మీరేం చేస్తున్నారు? పోలవరం స్పిల్ వే ఇంతవరకూ లేదు. కాలువలను పూర్తి చేశారు కానీ అందులో కంపచెట్లు పెరిగిపోయి ఆ కాలువ నిండి పోయింది. మళ్ళీ వాటి మీద డబ్బులను ఎప్పుడు ఖర్చు పెడతారు? ఆ కాలువలను ఎప్పుడు బాగు చేస్తారు? స్పిల్ వే ఎప్పుడు కడతారు? ఇది చాలా దురదృష్టకరమైన జలయజ్ఞం కార్యక్రమం. జలయజ్ఞం పని తప్పు కాదు అధ్యక్షా, ప్రభుత్వం అమలు చేసే విధానం తప్పు.

ఈ రోజు ఇందిరా సాగర్ ప్రాజెక్టు మా కళ్ళ ముందు ఉంది. దీనికి సంబంధించి ఒక చిన్న స్టోరీ చెబుతాను. పోలవరం ప్రాజెక్టు కడితే అక్కడ బాక్ వాటర్స్ వస్తే, ఆ నీళ్ళలోనుంచి లిఫ్ట్ చేసి, రుద్రమకోట రాజీవ్ సాగర్ పథకాన్ని నీళ్ళు లిఫ్ట్ చేయాలి. కానీ, వ్యవసాయ భూములన్నీ నాశనం చేసి, ఆ ప్రాజెక్టుకు పైపులన్లు మొత్తం వేశారు. ఇప్పుడు పైపు లైన్లు వేసిన తరువాత దానికి సంబంధించిన పంప్ హౌస్‌ను ఎక్కడ పెట్టాలనేది ఇంజనీర్లకు అర్థం కావడం లేదు. ఈ ప్రభుత్వ పరిస్థితి చాలా దయనీయంగా ఉందని మీ ద్వారా ప్రభుత్వాన్ని అర్థం చేసుకోమని చెబుతున్నాను.

ఈ ప్రభుత్వం జలయజ్ఞం గురించి మాట్లాడే మాటలు చూస్తుంటే, వారు చిలకపలుకులు పలుకుతుంటే మా కాళ్ళ క్రిందకు నీళ్ళు వచ్చి, కాళ్ళు పైకి లేపుకున్నాము. నీళ్ళు కౌన్సిల్‌లోకి వచ్చాయేమోనని అన్పించింది. ఎందుకంటే, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే ఉపన్యాసం విన్నా, ఆ చిలకపలుకులు వింటూ ఉంటే, నీళ్లు మా కాళ్ల క్రిందకు వచ్చాయేమోనని అన్పించింది. కానీ, అక్కడ మాత్రం రాజీవ్ సాగర్ ప్రాజెక్టుకు నీళ్ళు వచ్చేటట్లు లేవు. రాజీవ్ సాగర్ ప్రాజెక్టును ఎప్పటిలోగా పూర్తిచేస్తారో కూడా చెప్పలేనటువంటి పరిస్థితి ఈరోజు ఇంజనీర్లలో నెలకొని ఉంది.

అంతేకాదు అధ్యక్షా, ఈ రోజు ఈ ప్రభుత్వం ప్రయారిటీగా కొన్ని ప్రాజెక్టులను సెలెక్టు చేసుకుని, వాటిమీద పెట్టదలచుకున్న డబ్బును ఒకటి, రెండు ప్రాజెక్టుల మీద ఖర్చు పెట్టి, వాటిని పూర్తి చేస్తే, అవి ఉత్పాదనలోకి వచ్చే పరిస్థితి ఉంటుందని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఫీజు రీ-యింబర్స్‌మెంట్‌కు సంబంధించి ఈ ప్రభుత్వం ఎన్నికలలో గొప్పగా చెప్పింది. ఈ రోజు దీనిని తల మీదకు ఎత్తుకునేసరికి కుట్లు ఊడిపోతున్నాయి? మోయలేని భారాన్ని నెత్తికెత్తుకొని కుట్లు ఊడిపోయినా మోయవలసిన పరిస్థితి ఏర్పడింది. మీరు పెట్టిన పథకాల తీరుతెన్నులను గురించి చెబుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పితాని సత్యనారాయణ : ప్రాజెక్టుకు సంబంధించి తగిన సలహాలు, సూచనలు ఇవ్వండి...

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : అధ్యక్షా, నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, 26 శాతం రిజల్ట్స్ వస్తుంటే, మేము స్కాలర్‌షిప్‌లు ఎందుకు ఇవ్వాలన్నట్లుగా మాట్లాడారు?

శ్రీ వై. శివరామిరెడ్డి : ఆయన అలా మాట్లాడలేదు...

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : మీరు రికార్డుల్లోకి వెళ్ళమని కోరుతున్నాను. ఒకసారి సమీక్షించుకోవలసిన అవసరం ఉందని చెప్పి...

శ్రీ టి. భానుప్రసాద రావు : అభ్యర్థులకు బాధ్యత లేదా అని ...

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః అదే... అర్ధం కావలసిన సమస్య ఇక్కడ ఒకటి ఉంది. ఇంజనీరింగ్ కాలేజీలలో... సుమారుగా 54 శాతం యూత్ ఉన్నారు. వారి మీద ఏం ఖర్చు పెడుతున్నారో చెప్పాలి.

*మ.2.00*

ఫీజు రియంబర్సుమెంటు విషయంలో, కొన్ని రకాల కోర్సులలో ఫస్టు ఇయరే పాస్ కావల్సినటువంటి నిబంధన ఏమీ లేదు. ఇన్ని క్రెడిట్లు వస్తే ప్రమోట్ అవుతారనే నిబంధన మాత్రమే ఉంది. ప్రమోట్ అయితే చాలు. ఫస్టు ఇయర్ ఇంజనీరింగులో ఉన్న వారు ఒక్క సబ్జెక్టు పాస్ కాక పోయినా రెండవ సంవత్సరములోకి ప్రమోట్ అయ్యే విధంగా యూనివర్సిటీ నిబంధన పెట్టింది. అతనికి ఎప్పుడైతే రెండవ సంవత్సరంలోకి వెళ్ళే ఎలిజిబులిటీ వస్తుందో స్కాలర్ షిప్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని గుర్తు చేస్తున్నాను. రెండవ సంవత్సరంలో 30 క్రెడిట్లు వచ్చినట్లయితే మూడవ సంవత్సరంలోకి అడుగు పెడతారు. 30 క్రెడిట్లు వచ్చి మూడవ సంవత్సరంలోకి వెళ్ళవచ్చుననే నిబంధన ఉన్నప్పుడు పాసైనా కాకపోయినా స్కాలర్ షిప్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఇంజనీరింగులో ఫైనల్ ఇయర్‌లో అన్ని సబ్జెక్టులు పాసై బయటకు రావలసి ఉంటుంది. కాబట్టి మీరు ఎవ్వరినీ కట్టడి చేయలేరు. ఈ పథకాన్ని జల్లెడ పట్టాలని, కొన్ని కోర్సుల్లో అవి కుదరవు అని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఎకడమిక్ ఇయర్ మొదలయి 9 నెలలు గడిచిపోతే మీరు ఇస్తున్నటువంటి రియంబర్సుమెంటు ఏమిటి. గత 9 నెలలుగా ఒక్క రూపాయికూడా ఫీజు రియంబర్సు మెంటు ఇవ్వలేకపోయారు. నిన్న మొన్న మాత్రం కేవలం ఎస్.సి కేటగిరీకి సంబంధించిన వారికి పూర్తిగా ఫీజు రియంబర్సుమెంటు ఇచ్చారు. రెండవ, మూడవ సంవత్సరానికి సంబంధించి పార్షియల్‌గా ఫీజు రియంబర్సుమెంటు ఇచ్చారని తెలియచేస్తున్నాను. ఇలా చేయడం వల్ల, ఈ 9 నెలలు వడ్డీకి తెచ్చి నడిపే పరిస్థితి వచ్చింది. విద్యా సంస్థలు చాల కృంగిపోతున్నాయి. ఎలాగూ ఇస్తున్నారు కాబట్టి సకాలంలో ఫీజురియంబర్సుమెంటు ఇస్తే సద్వినియోగం అయ్యి ఎఫెక్టివ్‌గా పనిచేయడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

అదే విధంగా వైద్యానికి మీరు ఏమి ఖర్చు పెడుతున్నారు. 4.04 శాతము వైద్యానికి ఈ సంవత్సరం బడ్జెట్ లో పెట్టారు. ఉదాహరణకు కేరళ రాష్ట్రాన్ని తీసుకుంటే – పిల్లలకు, మహిళలకు, పురుషులకు వేరు వేరు అసుపత్రులు ఉన్నాయి. అన్ని జిల్లా కేంద్రాలలో డయాలసిస్ చేసే సౌకర్యాలు ఈ రోజు కేరళ లో ఉన్నాయి. ప్రయివేటు ఆసుపత్రులకు 900 నుంచి 1200 కోట్ల రూపాయలు ఆరోగ్య శ్రీ పథకానికి ఖర్చు పెడుతున్నారు. కుక్క కరిస్తే కుక్క చావు చచ్చే పరిస్థితి ఉంది. సూదులు, మందులు దొరకని పరిస్థితుల్లో ఈ రోజు ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయి. డాక్టరుగారి దయాదాక్షిణ్యాల మీద పేషంట్లు ఆధారపడవలసిన పరిస్థితి ఉంది. పేద వాళ్ళు ఆసుపత్రులకు వెళితే బెడ్డు ఇవ్వనటువంటి

పరిస్థితి ఉంది. డాక్టర్లు సకాలంలో స్పందించి వైద్యాన్ని అందించే పరిస్థితి లేదని తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం వారు 15 లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తామని చెపుతున్నారు. ప్రస్తుతము ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలలో 1,60,000 మంది నమోదు చేసుకుంటే, 2011-12లో సుమారు 4000 మందికి కాల్ లెటర్లు వచ్చి 800 మందికి ఉద్యోగాలు ఇప్పించినటువంటి ఘనత ఈ ప్రభుత్వానిది. యువ కిరణాల పేరుతో మీరు ఏమి ఉద్యోగాలు ఇప్పించబోతున్నారు. మా మీద రాజీవ్ యువకిరణాల వెలుగు ఎక్కువ అయిపోయింది. ఈ రాష్ట్రంలో వెలుగులు ఎక్కువైపోయాయి. యువ కిరణాల పేరుతో ప్రైవేటు కంపనీలలో భద్రత లేని ఉద్యోగం ప్రభుత్వం ఇప్పించేది ఏంటి. రోజు కూలీకి పోయే పరిస్థితిలో చాలా మంది ఉన్నారు. పరిశ్రమలు సరిగా నడవని పరిస్థితిలో మీరు ఉద్యోగాలు ఇప్పిస్తామంటే నమ్మే పరిస్థితి లేదు. ఎనిమిది సంవత్సరాలు ఏమి జరిగిందో ఎవరూ చెప్పట్లేదు గతం గతః అంటున్నారు. ఏమిటయ్యా ఎక్సైజ్ ముడుపులేమిటని అడిగితే దసరా పండగకు ఇస్తార్లే అదేమన్నా కొత్తా అంటున్నారు. విగ్రహాల విషయాన్ని అడిగితే ఎవరికి ఉన్న అభిమానం ప్రకారం వారు పెట్టుకుంటారు అంటున్నారు. అసలు ఈ రకంగా ఉంటే వ్యవస్థ కుప్పకూలిపోదా. చట్టం అమలు కావద్దా. చట్టం అమలు కానటువంటి పరిస్థితిలో వ్యవస్థ కూలిపోయే పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో ఈ వ్యవస్థను బాగు చేసే దార్శనికులు ఎవరు అని అడుగుతున్నాను. గనులు దోచుకుంటున్నారు అంటే ఇది కొత్తా అనే పరిస్థితి. మద్యం లో ముడుపులు ముట్టాయి అంటే మీకు తెలీదా ఇదేమయినా కొత్తా అనే పరిస్థితుల్లోకి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ వ్యవస్థ ఎలా నిలబడుతుంది. ఇది వరకు రోజుల్లో లంచాలు అంటే పని అయిపోయిన తరువాత మీ సంతోషం కొద్దీ ఎంతైనా ఇవ్వండి అనేవారు. కానీ ఈ రోజు ఎకరానికి ఇంత, రిజిస్ట్రేషన్‌కి ఇంత శాతం, రసీదు ఇంత, మసీదు ఇంత అని చెప్పి హక్కు ప్రకారం వసూలు చేసే లంచగొండి వ్యవస్థ ఈ రాష్ట్రంలో నెలకొల్పిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. మీరు ఈ వ్యవస్థను బాగుచేసుకోక పోతే మునుముందు సిగ్గుపడాల్సిన రోజులు వస్తాయని, ఈ ప్రభుత్వం నడిచే తీరులో మార్పు రాకపోతే 2014 ఎన్నికలలో మీరు బాధ్యత వహించాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఈ ప్రభుత్వానికి మనవి చేయదలచుకున్నాను. భవిష్యత్తులో బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ 54 శాతము పైగా ఉన్న వారికి వెల్ఫేర్‌కోసం పెట్టే ఖర్చు కేవలం 14 నుండి 16 శాతము మాత్రమే. 16 శాతము కేటాయించి, ఫిగర్లు చెప్పి భుజాలు ఎగరేసుకుంటా ఉంటే వినాల్సినటువంటి దుస్థితి మాకున్నప్పుడు, మేము చెపుతుంటే వినాల్సిన బాధ్యత వారికి లేదా అధ్యక్షా! భవిష్యత్తులో అవసరాలు తీర్చవలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు కేవలం 3000 కోట్ల రూపాయలు కేటాయించారు. రోడ్లకు రెండు శాతము ఇచ్చారు. రెండు శాతము ఇచ్చి రోడ్లను బాగుచేసుకోండని చెపుతున్నారు. 2500 కోట్ల రూపాయలు కేవలం రోడ్లకే కేటాయిస్తే భవిష్యత్తులో రోడ్లు బాగుపడతాయని తెలియచేస్తున్నాను. రోడ్లు వేయలేక అన్నీ కాంట్రాక్టర్లకు కట్టబెట్టి వారి తోలు వలుచుకొని రోడ్లు వేయండి అనే పరిస్థితి ఈ ప్రభుత్వానికి వచ్చిందని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

ఈ ప్రభుత్వానికి బాధ్యత లేదు. చాలా అక్రమాలు జరుగుతున్నాయి. మేము లంచాలు తీసుకోవడం లేదని అసెంబ్లీలో పెడబొబ్బలు పెట్టడం తప్పు అని నేను తెలియచేస్తున్నాను. భవిష్యత్తులో సక్రమమైన పద్ధతిలో నడిపించేదానికి ఈ ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. PANEL CHAIRMAN: Now, the House is adjourned to meet again at 10.00 a.m. on Wednesday, the 29th day of February, 2012.

(The House then adjourned at 2.10 p.m. to meet again at 10.00 a.m. on Wednesday, the 29th day of February, 2012).